ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ 2లో
పదవీ స్వీకారం నేడే
కేపిటల్ హిల్స్‌కు చేరిన దేశ, విదేశ ప్రముఖులు





తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

20-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 352 పేజీలు: 10+4 వెల: 6.50


## 6 నెలల్లో రాష్ట్రానికి రూ. 3 లక్షల కోట్లు



ఆదివారం గన్నవరంలో ఎన్ఐడిఎం భవనం ప్రారంభిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ తదితరులు

### ఏపి అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం

### ప్రకృతి విపత్తులకు ఎన్‌డిఆర్ఎఫ్, మానవ విపత్తులకు ఎన్‌డిఎ

### గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని అనేక రెట్ల అభివృద్ధితో భర్తీ చేస్తాం

### 2028కి పోలవరం పూర్తి: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### ప్రధాని సూర్యఘర్ ద్వారా మరింత సౌరశక్తి: సిఎం చంద్రబాబు

**గన్నవరం(కృష్ణా), జనవరి 19, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హామీఇచ్చారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరునెలల కాలంలో రూ.3లక్షల కోట్ల కేటాయింపులు చేసినట్లు వివరించారు. విజన్ గల ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలోని అభివృద్ధి, దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి మోడీ పూర్తిస్థాయిలో సహకరిస్తారని భరోసా ఇచ్చారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరు గ్రామంలో ప్రకృతి విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్) 20వ వార్షికోత్స వేడుకల్లో పాల్గొన్న అమిత్‌షా ఇక్కడ నిర్మించిన జాతీయ విపత్తు నిర్వహణ శిక్షణసంస్థ (ఎన్ఐడియం) భవనాన్ని, ఎన్‌డిఆర్ఎఫ్ 10వ >>2

# జగన్ ఆస్తులపై అమిత్‌షా ఆరా!

**విజయవాడ,జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆస్తులు, ప్యాలెస్‌లపై ఏపీ మానవవనరుల శాఖా మంత్రిని అమిత్‌షా అడిగినట్లు టిడిపి వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతుంది. జగన్‌కు ఎక్కడెక్కడ ఎన్నెన్ని ప్యాలెస్‌లు ఉన్నాయి, వాటి విస్తీర్ణం ఎంత అని ఆరా తీసినట్లు తెలిసింది. విశాఖ రుషికొండపై కట్టిన ప్యాలెస్‌కు ఎన్జీటీ నిబంధనల ప్రకారం రూ.200 కోట్ల జరిమానా కట్టేల్సి ఒదేనని అమిత్‌షా అభిప్రాయపడినట్లు తెలిసింది.
సిఎం చంద్రబాబు నివాసంలో జరిగిన గత రాత్రి విందు సందర్భంగా జరిగిన భేటీలో అమిత్‌షా జగన్ ప్యాలెస్‌ల గురించి అడిగి మరీ తెలుసుకున్నట్లు సమాచారం. ఇడుపులపాయ, బెంగళూరు ఎలహంక, హైదరాబాద్ లోటస్‌పాండ్, తాడేపల్లిలో ప్యాలెస్‌లు ఉన్నాయని లోకేశ్ అమిత్‌షాకు వివరించారు. ఒక్కొక్కటి ఎన్ని ఎకరాలు

### విశాఖ ప్యాలెస్‌కు రూ. 200 కోట్ల జరిమానా?

ఉండొచ్చని అడగ్గా హైదరాబాద్, తాడేపల్లి ప్యాలెస్‌లో పది ఎకరాల్లోపు ఉంటాయని లోకేశ్ బదులిచ్చారు. బెంగళూరు ప్యాలెస్ విస్తీర్ణం గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. సుమారు 30 ఎకరాలకు పైనే ఉందని లోకేశ్ అందుకు బదులిచ్చారు. దానికి అన్నిఎకరాల్లోనా? అంటూ అమిత్ షా ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు సమాచారం.
**ఎన్జీటీ 200 కోట్ల జరిమానా వేసిందన్న లోకేశ్ :**
విశాఖలోనూ రూ.500 కోట్లు వెచ్చించి ప్యాలెస్ కట్టించారని లోకేశ్ చెప్పగా అది ప్రభుత్వ డబ్బుతో కట్టిందే కదా? అని అమిత్ షా అన్నారు. నిక్షేపంగా ఉన్న పాత పర్యాటకశాఖ కాటేజీలను కూల్చేసి, పర్యావరణాన్ని విధ్వంసం చేసి ఆ >>2

# సిఎం చంద్రబాబు దావోస్ పయనం

### రాష్ట్రానికి పెట్టుబడులపై పారిశ్రామిక ప్రముఖులతో భేటీలు

**విజయవాడ జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబ ఆదివారం దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. సాయంత్రం అమరావతి నుంచి ఢిల్లీ చేరుకుని అర్ధరాత్రి దాటాక 1.30 గంటల సమయంలో బృందంతో కలిసి జ్యూరిచ్ బయల్దేరతారు. అక్కడి భారత రాయబారితో భేటీ అవుతారు. మొదటిరోజు జ్యూరిచ్‌లో 10 మంది పారిశ్రామివేత్తలతో సిఎం సమావేశమవు >>2












ఆదివారం ఎన్ఐడియం ప్రాంగణం నమూనాను పరిశీలిస్తున్న అమిత్‌షా, సిఎం చంద్రబాబు

# రూ. 3 లక్షల కోట్లు

>> బెటాలియన్ ప్రాంగణంను ఆదివారం మధ్యాహ్నం రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రారంబించారు. ఈసందర్భంగా హోంమ ంత్రి ఎన్ఐడియం క్యాంపస్ నమూనాను పరిశీలించి మొక్కలు నాటారు. ఎన్‌డిఆర్ఎఫ్ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జరిగిన సభలో అమిత్‌షా ప్రసంగిస్తూ ప్రకృతి విపత్తుల పట్ల ఎన్‌డిఆర్ఎఫ్ స్పందిస్తుందని, మానవులు సృష్టించే విపత్తులను ఎన్‌డిఎ ప్రభుత్వం స్పందిస్తుందని చెమత్కరించారు. మానవ విపత్తు కారణంగా గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం వాటిల్లిందని దానిని సరిచేసేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం అయిన విశాఖ స్టీలు ప్లాంటుకు రూ.11440కోట్లు కేటాయించామని, మోడీ భూమిపూజ చేసిన రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.27వేలకోట్లు ప్రపంచబ్యాంకు, టిడ్కో నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న రైల్వేజోన్ ఇచ్చామని, రాష్ట్రప్రజల జీవనాడి అయిన పోలవరం 2028నాటికి నిర్మాణం పూర్తిచేసి గోదావరి నీటిని రాష్ట్రమంతా అందిస్తామని భరోసా ఇచ్చారు. మంగళగిరిలో రూ.1600కోట్లతో ఎయిమ్స్ నిర్మాణం పూర్తిచేసామని, విశాఖపట్నంలో రూ.2లక్షల కోట్లతో గ్రీన్‌హైడ్రోజన్ ఎనర్జీప్లాంటుకు ప్రధాని భూమిపూజ చేసిన సంగతిని గుర్తు చేసారు. లక్షలకోట్ల ఖర్చుతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో నరేంద్రమోడీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల నేతృత్వంలో కూటమికి రాష్ట్రప్రజలు తిరుగులేని మెజార్టీని ఇవ్వటం పట్ల ఈసందర్భంగా అమిత్‌షా రాష్ట్రప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రఅభివృద్ధికి మోడీనేతృత్వంలోని కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసారు. ఎన్‌డిఆర్ఎఫ్ మన దేశంలోనే కాకుండా టర్కి, వియాత్నం, నేపాల్, ఇండోనేషియా, మయాన్మార్ తదితర దేశాల్లోని ఆపదలోఉన్న ప్రజలకు సేవల అందిస్తూ ఆయా దేశాధినేతల మన్ననలు పొందటం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. డిజాస్టర్ మేనేజ్‌మెంటులో మన దేశం గ్లోబల్ లీడర్‌గా మారనుందని ధీమా వ్యక్తం చేసారు. ఎన్‌డిఆర్ఎఫ్ తమ అత్యుత్తమ సేవలతో ప్రపంచదేశాల్లోని ప్రజల నమ్మకాన్ని పొందటం పట్ల సిబ్బందిని హోంమంత్రి అభినందించారు. గతంలో ఒరిస్సాలో పెను తుఫాను సంభవించినపుడు 10వేల మంది మృత్యువాత పడగా ఈమద్య వచ్చిన రెండు తుఫానుల్లోనూ ఒక్కరు కూడా మృత్యువాత పడకుండా ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది కాపాడటం అభినందనీయమన్నారు. గతంలో ఎన్‌డిఆర్ఎఫ్‌కి రూ.1200కోట్ల నిధులు కేటాయించగా, ఎన్‌డిఆర్ఎఫ్ ప్రాధాన్యతను గుర్తించిన కేంద్రం ఈసారి 14వ ఆర్థికసంఘం ద్వారా రూ.61వేలకోట్ల నిధులు కేటాయించినట్లు వివరించారు. గతంలో ప్రకృతి వైపరిత్యాలు సంబవించినప్పుడు కేవలం ఉపశమన చర్యలు చేపట్టేవారని, ప్రస్తుతం ముందస్తు రక్షణ చర్యలు చేపట్టడంతోపాటు, ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించటం ద్వారా ప్రాణనష్టాన్ని నివారిస్తున్నామన్నారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినపుడు అన్ని ప్రభుత్వశాఖలు సమన వ్యయంతో పనిచేయాల్సి ఉంటుందని హోంమంత్రి అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో ఎన్‌సిసి, స్కౌట్స్, పంచాయతీలు అందరూ సమన్వయంతో పనిచేస్తే ఆస్థి, ప్రాణనష్టాలను నివారించవచ్చన్నారు. ఇక్కడ ఎన్ఐడియం శంకుస్థాపన కార్య క్రమంలో సిఎంగా చంద్రబాబు పాల్గొన్నారని, మళ్లీ ఆయన సిఎంగా ఉండగానే ఈభవనం ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. 2024లో మహారాష్ట్ర, హర్యానాలో ఘనవిజయం సాధించామని, 2025లో ఢిల్లీలో జెండా ఎగురవేయబోతున్నట్లు హోంమంత్రి ధీమా వ్యక్తం చేసారు.

**గ్లోబల్ లీడర్‌గా మన దేశం : చంద్రబాబు**

ప్రధాని మోడీ, అమిత్‌షాల నేతృత్వంలో చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికల వల్ల 2047నాటికి మనదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి గ్లోబల్ లీడర్‌గా ఎదిగి, ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశాభావ ం వ్యక్తం చేసారు. 2014లో రాష్ట్రవిభజన, 2019నుండి 24వరకు ఆర్థిక విధ్వసంతో నష్టపోయిన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఇస్తున్న సహకారం మరువలేదన్నారు. దాదాపు రూ.10లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, వీటిని అధిగమించి అభివృద్ధి, సంక్షేమ పధకాలను చేపట్టేందుకు కేంద్రం మరింత సాయం అందించాలని విజ్ఞప్తి చేసారు. ఎన్నికల సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రఆర్థిక పరిస్థితి కేంద్రం సహకారంతో ప్రస్తుతం వెంటిలేటర్ నుండి బయటకు వచ్చినా ప్రస్తుతం పేషెంట్‌గానే ఉందని తెలిపారు. కేంద్రప్రభుత్వ సహకారంతో 2027 ఏప్రియల్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. గోదావరి -కృష్ణా అనుసందానం పూర్తి అవుతుందని, గోదావరి-పెన్న, గోదావరి-బనకచర్ల అనుసంధానికి కేంద్రం సహకరించాలని అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. ప్రధాని మోడీ చేపట్టిన సూర్యఘర్ పథకం ద్వారా రాష్ట్రంలో కారు షెడ్‌లతో సహా చిన్న ఇళ్ళకు సైతం సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏవిపత్తు సంభవించినా ముందుగా గుర్తుకు వచ్చేది ఎన్‌డిఆర్ఎఫ్ అలాంటి సంస్థని మన రాష్ట్రంలో ఏర్పాటు చేయటం సంతోషకరమని సియం పేర్కొన్నారు.

**ఎన్‌డిఆర్ఎఫ్ సేవలు నిరుపమానం : ఉపముఖ్యమంత్రి పవన్**

ఆపదలో ఉన్న ప్రజల్ని, మూడజీవాలను కాపాడటంలో ఎన్‌డిఆర్ఎఫ్ చేస్తున్న సేవలు నిరుపమానమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎన్‌డిఆర్ఎఫ్ సేవల్ని కొనియాడారు. ఎన్‌డిఆర్ఎఫ్ ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు 12,320 రెస్క్యూ ఆపరేషన్స్ నిర్వహించి, 1.58లక్షల మందిని ప్రాణాపాయం నుండి కాపాడారని, 8.92లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారని తెలిపారు. అంతేకాకుండా విపత్తుల్లో ప్రాణాలు కోల్పోయిన 7,465 మంది మృతదేహాలను వెలికితీసి కుటుంబసభ్యులకు అప్పగించి వారి మనో వేదనను తొలగించారని ప్రశంసించారు. అంతేకాకుండా 19,368 మూగజీవాల ప్రాణాలను కాపాడారని వివరించారు. రాష్ట్రంలో ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదంలోనూ, అచ్చుతాపురం సెజ్‌లో జరిగిన ప్రమాదంలోనూ ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది ప్రాణాలకు తెగించి సేవలు అందించారని గుర్తుచేసారు. విజయవాడ వరదల్లో వీరి సేవలు ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రాష్ట్రానికి ప్రధాని మోడీ, అమిత్‌షాలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్న ఆయన వీరిద్దరికీ ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కేంద్రమంత్రులు బండి సంజయ్, రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ప్రభుత్వవిప్, గన్నవరం ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్, బిజెపి రాష్ట్రఅధ్యక్షులు పురంధేశ్వరి, కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవిందమోహన్, అదనపు కార్యదర్శి సంజీవ్‌కుమార్ జిందాల్, ఎన్‌డిఆర్ఎఫ్ డైరెక్టర్ జనరల్ పియూష్ ఆనంద్, ఏలూరు రేంజ్ డిఐజి అశోక్‌కుమార్, జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, జిల్లాఎస్పీ గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో అమిత్‌షాకు వీడ్కోలు పలుకుతున్న సిఎం చంద్రబాబు

# అమిత్‌షాకు ఘనంగా వీడ్కోలు

**గన్నవరం, జనవరి 19, ప్రభాతవార్త :** రెండురోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వచ్చిన కేంద్రహోం మంత్రి అమిత్‌షా తన పర్యటన ముగించుకుని ఆదివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్రమంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, రాష్ట్రబిజెపి అధ్యక్షులు పురంధేశ్వరి, యంపి లావు కృష్ణదేవరాయలు, కనకమేడల రవీంద్రకుమార్, గన్నవరం ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, ఏలూరురేంజ్ ఐజి హరిష్‌కుమార్, ఎస్ప ి గంగాధరరావు తదితరులు విమానాశ్రయంలో పుష్పగుచ్చాలు అందించి కేంద్రహోంమ ంత్రికి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ తరలివెళ్లారు. అమిత్‌షా రాక సందర్భంగా ఆయన పర్యటన ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసారు.

# సిఎం చంద్రబాబు దావోస్ పయనం

>> తారు. అనంతరం హోటల్ హయత్‌లో మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు డయాస్పొరా పేరుతో జరిగే తెలుగు పారిశ్రామికవేత్తల సమావేశంలో పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. అనంతరం దావోస్ వెళ్లి పారిశ్రామివేత్తలతో సమావేశంలో పాల్గొంటారు. ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిత్తల్‌తో ప్రత్యేకంగా భేటీ అవుతారు. రెండోరోజు సీఐఐ సెషన్‌లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చ, సోలార్ ఇంపల్స్, కోకకోలా, వెల్‌స్పన్ ఎల్‌జి, కార్ల్స్‌బర్గ్, సిస్కో వాల్‌మార్ట్ ఇంటర్నేషనల్ , కాగ్నిజెంట్ తదితర సంస్థల ఛైర్మన్లు, సిఇఒలతో జరిగే సమావేశానికి యుఎఇ ఏకానమీ మంత్రి అబ్దుల్లా బిన్‌తో కలిసి చంద్రబాబు హాజరవుతారు. అనంతరం ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ చర్చల్లో పాల్గొంటారు. అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చాగోష్టులు బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చే ఇంటర్వ్యూలో ఆంధ్రప్రదేశ్ విధానాలను వివరిస్తారు. మూడోరోజు అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికి పైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొని, రాష్ట్రంలో మానవనరులు, మౌలిక సౌకర్యాలు ప్రభుత్వ రాయితీలు సమర్ధ నాయకత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై వివరిస్తారు. నాలుగోరోజు ఉదయం స్వదేశానికి బయల్దేరతారు.

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పదవీ స్వీకారం నేడే

## 47వ అధ్యక్షుడుగా మళ్లీ అధికారంలోకి

## కేపిటల్ హిల్స్‌కు చేరిన దేశ, విదేశ ప్రముఖులు

## భారత్ తరపున హాజరవుతున్న విదేశాంగ మంత్రి జైశంకర్

**వాషింగ్టన్, జనవరి 19:** అగ్రరాజ్యం అధ్యక్షపదవీస్వీకారంపై ప్రపంచదేశాలు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి. ఆహ్వానాలు అందుకున్న అధినేతలు అందరూ ఇప్పటికే అమెరికాకు చేరుకున్నారు. గడ్డకట్టే చలిలో అమెరికా 47వ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారంచేసేందుకు ఇప్పటికే డొనాల్డ్‌ట్రంప్ వాషింగ్టన్ చేరుకున్నారు. సోమవారం వాషింగ్టన్ డిసిలో మైనస్ 11 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందన్న అంచనాలతో ట్రంప్ పార్లమెంటు భవనంలోనే రోటుండా కాంప్లెక్స్‌లో ప్రమాణ స్వీకారంచేస్తారు. తూర్పు ప్రామాణిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది. అదే భారత కాలమానంప్రకారం రాత్రి 10.30 గంటలకు ప్రమాణస్వీకారం జరుగుతుంది. ముందుగా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ ప్రమాణంచేసి బాధ్యతలు స్వీకరిస్తారు. తర్వాత అధ్యక్షుడి ప్రమాణస్వీకారం ఉంటుంది. తన తల్లి ఇచ్చిన బైబిల్‌తోపాటు మరొక ప్రత్యేక బైబిల్‌ను చేతబూని ట్రంప్‌చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయిస్తారు. క్యాపిటల్ హిల్స్‌లో జరిగే ప్రమాణ స్వీకారానికి శరవేగంగా ఏర్పాట్లుపూర్తిచేసారు. డొనాల్డ్‌ట్రంప్ కుటుంబ సమేతంగా ఇప్పటికే వర్జీనియాలోని తన గోల్ఫ్‌క్లబ్‌కు చేరుకున్నారు. తన కేబినెట్ నామినిలు పీటే హెగ్‌సేత్, లీజెల్డిన్‌లు కూడా ఆయన వెంట ఉన్నారు. పూర్వ అధ్యక్షులతోపాటు పలుదేశాల ప్రతినిధులు, అధినేతలు మాజీలు కూడా ఈ ప్రమాణస్వీకారానికి హాజరవుతున్నారు. ఇప్పటికే టికెట్లు పొందిన అతిథులు అందరూ క్యాపిటల్‌హిల్స్ వైపు రాసాగారు. టెక్, పారిశ్రామిక దిగ్గజాలతోపాటు మాజీ అధ్యక్షులు వారి కుటుంబాలతో సహా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పూర్వ అధ్యక్షులు బిల్‌క్లింటన్,జార్జి డబ్ల్యు బుష్, బరాక్ ఒబామా, ప్రస్తుతం దిగిపోనున్న అధ్యక్షుడు జోబైడెన్ సతీసమేతంగా హాజరవుతారు. అయితే బరాక్ ఒబామా సతీమణి మిషెల్ ఒబామా తాను రాలేనని ప్రకటించడంతో ఒబామా మాత్రమే హాజరవుతున్నారు. హిల్లరీ క్లింటన్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, ఇటాలియన్ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ, అర్జంటీనా అధ్యక్షుడు గ్జేవియర్‌మిలీ, హంగరీ ప్రధాని విక్టర్ ఓర్బన్, భారత్ తరపున విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్, జపాన్ విదేశాంగమంత్రి తకేసి ఇవాయాలు హాజరవుతున్నారు. ఇంగ్లండ్ మాజీ అధ్యక్షుడు నిగెల్‌పాల్ ఫారెజ్, ఎరిక్ జెమ్మూర్, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్‌బోల్సోనారోలు కూడా ఆహ్వానితుల్లో ఉన్నారు. ఎనిమిదేళ్లక్రితం ట్రంప్ తొలిసారి 2017లో అమెరికా అధ్యక్షుడుగా వచ్చారు. 2017నుంచి 2021వరకూ సేవలందించారు. 2020 ఎన్నికల్లో జోబైడెన్ చేతిలో ఓటమి చవిచూసారు. అయితే అనూహ్యంగా గత ఏడాదిజరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ట్రంప్ విజయం సాధించారు. దీనితో సోమవారం 47వ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారంచేస్తారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ఆహ్వానం వెళ్లలేదు. అయితే తర్వాత పుతిన్‌తో ట్రంప్ ప్రత్యేక భేటీ కానున్నట్లు సమాచారం. ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీలు ఈ కార్యక్రమానికి హాజరుకావడంలేదు. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ వున్‌కు ఆహ్వానం ఉందా లేదా అన్నది స్పష్టత రాలేదు. కాగా 2020లో క్యాపిటల్‌హిల్స్ భవనంపై దాడిలో ఉన్న నిందితులకు కూడా ఆహ్వానం అందింది. వారంతా కోర్టు అనుమతులు తీసుకుని ఈకార్యక్రమంలో పాల్గొంటున్నట్లు సమాచారం.

# టిటిడి ఘటనలపై కేంద్రహోంశాఖ పర్యటనలో ఆసక్తికర పరిణామం

## రాత్రికి రాత్రే రెండు ఉత్తర్వులు, ఆఖరునిమిషంలో హోంశాఖ అదనపు కార్యదర్శి పర్యటన రద్దు

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ముగింపుకు చేరుకునే తరుణంలో టోకెన్లుజారీకి 8వతేదీ మొదటిరోజే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన,13వతేదీ లడ్డూవితరణశాలలో అగ్నిప్రమాదంపై ఆరా తీయడానికి కేంద్రహోంశాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్‌జిందాల్ పర్యటన ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న జిందాల్ ఆదివారం రాత్రికి తిరుమలకు వస్తున్నట్లు శనివారం రాత్రి కేంద్రహోంశాఖ వర్గాలు ఢిల్లీనుండి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు ఆదేశాలందాయి. రెండురోజులు తిరుమలలో ఉండి టిటిడిలో విషాద ఘటనలపై విచారణ చేస్తారని సమాచారం ఇచ్చారు. దీనిపై టిటిడి అధికారులు కూడా అవసరమైన చర్యలు తీసుకునేలా సిద్ధమయ్యారు. ఈ విషయం విజయవాడ పర్యటనలోనేఉన్న కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షా, సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు చేరింది. అయితే టిటిడిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే చర్యలు తీసుకున్న విషయాన్ని సిఎం టిటిడి అధికారులతో, ఇటు అమిత్‌షాతో కూడా చర్చించారు. ఈ నేపథ్యంలో జిందాల్ పర్యటన ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునేలోపు రాత్రికిరాత్రే శనివారంరోజే జిందాల్ తిరుమలపర్యటన రద్దయినట్లు రాత్రి 11గంటలకు టిటిడికి ఢిల్లీ హోంశాఖ కార్యాలయం నుండి మరోసారి ఉత్తర్వులు అందాయి. దీంతో టిటిడిలో తొలి సారిగా కేంద్రహోంశాఖ విచారణ చేపట్టనుండటం అన్ని వర్గాలను విస్మయం కలిగించి.



ఆదివారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్‌కి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# దుర్గమ్మను దర్శించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**ఇంద్రకీలాద్రి, జనవరి 19, ప్రభాతవార్త :** దుర్గమ్మవారిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఆలయాధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# జగన్ ఆస్తులపై అమిత్‌షా ఆరా!

>> ప్యాలెస్ కట్టారని లోకేశ్ వివరించారు. దానికి ఎన్జీటీ రాష్ట్రప్రభుత్వానికి 200 కోట్ల జరిమానా వేసిందని లోకేశ్ గుర్తు చేశారు. ఆ భారం ఇప్పుడు తమ ప్రభుత్వంపై పడిందని వివరించారు. ఆ జరిమానా కట్టేశారా? అని షా ప్రశ్నించగా ఇంకా లేదని లోకేశ్ బదులిచ్చారు.

**ఎన్జీటీ జరిమానాను కట్టాల్సిందేనన్న అమిత్ షా :**

ఎన్జీటీ నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయని అమిత్ షా తెలిపారు. ఎన్జీటీకి ఆ డబ్బు ఎప్పటికైనా కట్టాల్సిందేనని అమిత్‌షా అన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ ప్రజల్లో తిరుగుతున్నారా? అని షా ప్రశ్నించారు. అందుకు బదులుగా ఎక్కువగా బెంగళూరులోనే ఉంటూ, అప్పుడప్పుడూ వచ్చి ప్రకటనలు మాత్రం ఇస్తున్నారని లోకేశ్ వివరించారంటున్నారు. ఆదివారం అమిత్‌షా జగన్ ఆస్తులపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను ఆరా తీసారంటున్నారు.

# ట్రంప్ త్వరలోనే భారత్ పర్యటన?

**వాషింగ్టన్, జనవరి 19:** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. బాధ్యతల స్వీకరణ తర్వాత ఆయన భారత్‌లో పర్యటించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు చైనాలోనూ పర్యటించే అవకాశాలున్నాయని సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. తాను అధికారం చేపట్టాక చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజింగ్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా బాధ్యతల స్వీకరణ తర్వాత చైనాలో పర్యటించనున్నట్లు సమాచారం.

మరోవైపు.. భారత్‌లో పర్యటించే అంశంపైనా సలహాదారులతో చర్చలు జరిపినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. మరికొద్ది నెలల్లో వైట్‌హౌస్‌లో జరిగే దేశాధినేతల సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోడీని ట్రంప్ ఆహ్వానించే అవకాశముంది.

ఈ సమావేశాల అనంతరం ఆయన భారత్‌లో పర్యటిస్తారనేది మీడియా కథనాల సారాంశం. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మిమ్స్ మెడికల్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య

## మృతుని స్వస్థలం నిడదవోలు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా),జనవరి 19 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల లోని మిమ్స్ మెడికల్ కళాశాల ఎంబిబిఎస్ చివరి సంవత్సరం విద్యార్థి ఆత్కూరు సాయి మణిదీప్ (24) కళాశాల హాస్టల్‌లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం రాత్రి వరకు స్నేహితులతో మాట్లాడిన మణిదీప్ ఆదివారం ఉదయం పది గంటల వరకు బయటకు రాకపోవడంతో పక్క రూమ్‌లో విద్యార్థులు తలుపులు పగలకొట్టి పరిశీలించారు. తన రూమ్‌లోని బాత్ రూమ్‌లో విగత జీవిగా పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే విషయం తెలుసుకున్న కళాశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హాస్టల్‌కు చేరుకున్నారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాల మేరకు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.



ఎ.సాయి మణిదీప్ (ఫైల్)

మృత దేహంవద్ద సూసైడ్ నోట్‌కూడా పోలీసులకు లభించింది. 'అమ్మా, నాన్న, తమ్ముడూ క్షమించండి' అంటూ వేడుకుంటూ సూసైడ్ లేఖ రాశాడని పోలీసులు తెలిపారు. ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో తప్పడంతో ఆ పరీక్షలు రాసేందుకు సంక్రాంతి పండుగకు ఇంటికి వెళ్లకుండా రూమ్‌లోనే ఉండిపోయాడు. తన రూమ్‌లో ఉన్న మిగిలిన స్నేహితులు పండుగకు ఇంటికి వెళ్లిపోవడంతో రూమ్‌లో గత ఐదురోజుల నుంచి ఒంటరిగా ఉన్నాడు. చదువులో వెనుకబడడంతో పాటు మానసికంగా కుంగుబాటుకు గురికావడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. మృతుని స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు. తండ్రి రామారావు నిడదవోలు మండలం అట్లపాడులోని వికాస్ కళాశాల డైరెక్టర్. తల్లిదండ్రులకు ఉన్న ఇద్దరు కుమారుల్లో మృతుడు మణిదీప్ పెద్దకుమారుడు. మిమ్స్ వైద్య కళాశాల విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడంతో కళాశాలలో విషాదం నెలకొంది. విద్యార్థి మృతి పట్ల కళాశాల యాజమాన్యం తీవ్ర విచారం, సంతాపం వ్యక్తంచేసింది. తల్లిదండ్రులు, సహ విద్యార్థులు భోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు. నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నదుల అనుసంధానానికి కేంద్రం సానుకూలం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం మద్దతుతో సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొని రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెడతామన్న నమ్మకం తమలో ఉందని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. రాష్ట్రంలో నదుల అనుసంధానికి కేంద్రప్రభుత్వ పూర్తి సానుకూలరీతిలో ఉందన్నారు. ఎన్‌ఆర్‌డిఎఫ్ వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గౌరవార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు గత రాత్రి తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనతో సిఎం చంద్రబాబు ఏకాంతంగా మాట్లాడారు.ఈ అంశాలను సిఎం చంద్రబాబు ఎక్స్‌వేదికగా ఆదివారం వెల్లడించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్రం భారీ ప్యాకేజీ ప్రకటించినందుకు అమిత్‌షాకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో మనమంతా చేసిన ప్రచారంతో 93 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రజలు మనకు విజయాన్ని కట్టబెట్టారు. కానీ గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. వాటికి వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. రాష్ట్రానికి కేంద్రం ఆక్సీజన్ ఇవ్వడంతో వెంటిలేటర్‌పై నుంచి బయటపడ్డాం. ఇంకా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్లు గ్రాంటు ఇచ్చింది. పోలవరం డయాఫ్రం వాల్ పనులు కూడా శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. మీ నాయకత్వంలో ఏప్రిల్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఏపీ ప్రజలకు చాలా సెంటిమెంట్ అంశం. విశాఖ ఉక్కు ఆంధ్రులు హక్కు నినాదంతో ప్లాంట్ ఏర్పాటైంది. గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే కేంద్రం ప్రాణం పోసింది. రూ.11,400 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఉత్తరాంధ్ర వాసులు కాంక్ష అయిన విశాఖ రైల్వేజోన్, బిపిసిఎల్‌కు ప్రధాని మోడీ ఇటీవల శంకుస్థాపనచేశారు. రాష్ట్రాన్నికరువు రహితంగామార్చేందుకు నదుల అనుసంధాన్ని చేపడుతున్నాం. గోదావరి- బనకచర్ల అనుసంధానాన్ని చేపడుతున్నాం. గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు విధివిధానాలు సిద్ధం చేశాం. ప్రాజెక్టును పిపిపివిధానంలో చేపట్టేందుకు కూడా ఆలోచిస్తున్నాం. ఈ బృహత్తర కార్యక్రమానికి సాయం చేయాలని అమిత్‌షాకు విజ్ఞప్తిచేసినట్లు చంద్రబాబు తెలిపారు,భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది హోంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థవంతమైన మంత్రిని మొదటిసారి చూస్తున్నా. అవసరమైన సాంకేతికత వినియోగించుకోవడం, నియామకాలు చేపట్టడమొక్కటే కాకుండా విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో సూచిస్తున్నారు. దేశంలో ఏ మూలాన ఆపదలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలన్న సంకల్పంతో అమితాషా ఉన్నారు. దేశంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సమర్థవంతంగా పని చేసి చక్కదిద్దుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. సమర్థతతో పని చేస్తున్న అమిత్ షా పనితీరును చూస్తే కొన్నికొన్ని సార్లు నాకు అసూయ కలుగుతుంది. మనిషిలా కాకుండా మిషన్‌లా పని చేస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసుకున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు.

**గోదావరిని బనకచర్లదాకా తీసుకువెళ్తా : సిఎం చంద్రబాబు**

## వారం - వర్జ్యం

తేది : 20-01-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి ఉ.9.59
హస్త రా.8.29
వర్జ్యం : తె.5.31-7.20
దు.ము.12.48-1.33, 2) మ.3.03-3.48
శుభసమయం: ఉ.6.00-7.00
సా.3.50-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** తనఖాలను విడిపించ గలుగుతారు. చాలా సందర్భాలలో మీ అంచనాలు తారుమారు అవుతాయి.

**వృషభం:** కుటుంబ ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**మిథునం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు చేయడం మంచిది. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**కర్కాటకం:**సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఉపకరిస్తాయి. ధనలాభం.

**సింహం:** మానసిక, శారీరక శ్రమ అధికంగా ఉండటం వలన కొన్ని సందర్భాలలో ఏకాగ్రత లోపిస్తుంది.

**కన్య :** ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఒక వర్గానికి కావాలని చెరువ అవుతారు.

**తుల :** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. అయితే ఇది తాత్కాలికంగా అయివుంటాయి.

**వృశ్చికం:**ఊహాజనితమైన మాటలతో మిమ్మల్ని నమ్మించడం కష్టతరమని ఇతరులు తెలుసుకోగలుగుతారు.

**ధనుస్సు:** ఉన్నతాధికారులు మీ శ్రమను గుర్తిస్తారు. తనఖా వస్తువులను విడిపించుకోగలుగుతారు.

**మకరం:** తోటలు కొనాలనుకునే మీ ఆలోచనలకు రూపం కల్పించడంలో కృతకృత్యులవుతారు.

**కుంభం:** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

**మీనం :** క్రమశిక్షణకు ప్రాధాన్యత నిచ్చి లాభపడుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వికసిత్ పంచాయత్ లక్ష్యంగా ప్రణాళిక

## ఎంపీ కేశినేని చిన్ని ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశతో ప్రత్యేక సమావేశం


ఎన్ఐఆర్డిలతో సమావేశంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పార్లమెంట్ పరిధిలోని 295 గ్రామాలను అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండే విధంగా కృషి చేస్తున్నట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ఆదివారం గురునానక్ కాలనీ ఓ ప్రైవేట్ హోటల్‌లో ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాలను వికసిత్ పంచాయత్ దిశగా అభివృద్ధి చేయటానికి అమలు చేయాల్సిన ప్రణాళికను ఎంపి కేశినేని శివనాథ్ ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశకు వివరించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వున్న 295 గ్రామాలను రెండున్న సంవత్సరాల్లోపు సమగ్ర అభివృద్ధి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ లక్ష్మీశ గ్రామాభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలకు తన సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లో ముందుగా పైలట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి ఆరు గ్రామాలు ఎంపిక చేసి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి నాలుగునియోజకవర్గాలకు కలిపి 32 మందికి హైదరాబాద్ లోని ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ అందిస్తామన్నారు పదిహేను రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 3 వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఎన్.ఐ.ఆర్.డి మద్దతుగా నిలబడుతుందన్నారు. వికసిత్ పంచాయత్ లక్ష్యంలో భాగంగా గ్రామాలను ఎనర్జీ సఫిషియేంట్ విలేజ్, హెల్తీ విలేజ్, చైల్డ్ వెల్ఫేర్ విలేజ్, వుమన్ ఎన్ పవర్మెంట్ విలేజ్, వుమెన్ ఫ్రెండ్లీ విలేజ్, పావర్టీ ఫ్రీ విలేజ్(పేదరికంలేని గ్రామం) గా ఏ విధంగా తీర్చి దిద్దుకోవచ్చు అనే అంశం పై అవగాహన కల్పించటంతో పాటు స్వయం ఉపాధి రంగానికి సంబంధించి కూడా శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ అందుకున్న వారు వారి గ్రామాల్లో తయారు చేసే ప్రొడక్ట్స్ కి సంబంధించి ఎంపి కేశినేని శివనాథ్ పేరున్న పెద్ద సంస్థల తో మాట్లాడి మార్కెటింగ్, బ్రాండింగ్ విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజా, ఎన్.ఐ.ఆర్.డి అధికారులు దీలిప్ కుమార్ పాల్, మురళీకృష్ణ, ఓ.ఎస్.డి. వెంకటరత్నంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్షాల నిరసనలు

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవ మానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం,సీపీఐ.ఇతర వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు,కార్మిక సంఘాలు నిరసనలు నిర్వహించారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఇంచుమించు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిరసనలు జరిగాయి.సామ్రాజ్యవాద అనుకూల,లౌకిక రాజ్యాంగ వ్యతిరేకిగా ఉన్న అమిత్‌షా రాష్ట్రానికి రావడం సిగ్గుచేటని ఈ సందర్భంగా ఆందోళన కారులు వ్యాఖ్యానించారు. గోబ్యాక్ అమిత్‌షా అని నినాదాలు చేసారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన అమిత్ షాగో బ్యాక్ అంటూ వామపక్షాల ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమం చేసారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం, నందిగామ. జగ్గయ్యపేట, తిరువూరు.


ఆదివారం విజయవాడ ధర్నా చౌక్‌లో అమిత్‌షా రాకకు నిరసనగా వామపక్షాల ధర్నా

ఇబ్రహింపట్టణంలో ధర్నాలు చేసారు. కృష్ణాజిల్లా మచిలీపట్టణం, గన్నవరం, ఉయ్యూరులో వామ పక్షాల ధర్నాలు జరిగాయి.శ్రీకాళహస్తిలో ధర్నా వామపక్షాలు ధర్నాల నిర్వహించారు.అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కు స్వంత ఘనులు కేటాయించి, సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్రమంత్రి పర్యటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రాష్ట్రం లో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్‌లో విలీనం చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ,శ్రీకాకుళం,అనకాపల్లి, రాజ మండ్రి, కాకినాడ, గుంటూరు, ఒంగోలుల్లో సీపీఎం, సీపీఐల ఆధ్వర్యంలో ధర్నాలు జరిగాయి.

# జీఓ 53ను రద్దు చేసిన హైకోర్టు

**విజయవాడ జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మాదాసి కురువ/మాదారి సామాజికవర్గానికి చెందినవారి విషయంలో కుల ధ్రువీకరణ పత్రాన్ని మండల స్థాయిలో తహసీల్దార్ డిప్యూటీ తహసిల్దార్ ఇచ్చేందుకు వీలుగా 2022 నవంబర్ 2న అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 53ను హైకోర్టు రద్దు చేసింది. హైకోర్టు న్యాయవాదుల సంఘ ప్రతినిధులు ఈ రోజు సంబంధిత సమాచారం వెల్లడించారుజమాదాసి కురువ/మాదారి కురవ సామాజిక వర్గానికి చెందినవారికి రెవెన్యూ సబ్ డివిజనల్ అధికారి/ డిప్యూటీ కలెక్టర్/డిప్యూటీ కమిషనర్ మాత్రమే ధ్రువ పత్రాలు జారీచేయాలని, మండలస్థాయిలో ఇవ్వడానికి వీల్లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా జీఓ 53 ఉందని స్పష్టంచేసింది. ఆ జీఓను రద్దుచేస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్. రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. జీ6 53ను సవాలు చేస్తూ మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు మాలమహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు చలువాది రంగయ్య తదితరులు హైకోర్టులో వ్యాజ్యంవేశారు. మాదాసి కురువ/మాదారి కురువ పేర్లనుపోలిన, బీసీ సామాజిక వర్గానికి చెంది నవారు ఎస్సీ ధ్రువపత్రాలను పొందుతున్నారని, దీంతో అసలైన ఎస్సీలు ఫలాలను కోల్పోతున్నారన్నారు. పిటిషనర్ల తరపున న్యాయవాది శ్రీమాన్ వాదనలు వినిపించారు. కొన్ని కులాల విషయంలో ఆర్డీవో మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలన్నారు. సుప్రీం తీర్పును హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం జీవో 53 ను రద్దు చేసింది.

# ఆరోగ్యసహాయకుల పునర్నియామకం త్వరితగతిన జరగాలి

## ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ ప్రసాద్

**విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తమను ఉద్యోగాల నుంచి తొలగించి రెండో నెల కావస్తోంది. ఇప్పటి వరకూ ప్రభుత్వం మీద, తమ శాఖ ఉన్నతాధికారుల మీద అపారమైన నమ్మకం, విశ్వాసంతో ఇన్ని రోజులూ వేడుకుంటూ వచ్చాం. కోర్టు తీర్పుతో తొలగించిన మమ్మల్ని, మెరిట్ ద్వారా తిరిగి పునర్నిమాయకం చేయాలన్న హైకోర్టు తీర్పును అమలు చేసి న్యాయం చేయాలని ఇప్పటికి కోరుతున్నాం! ఈ విషయంలో ఎవ్వరికీ ఎలాంటి న్యాయం జరగకుండా వైద్య ఆరోగ్య శాఖకే ఆదర్శవంతంగా జరగాలి.. ఇదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైద్యఆరోగ్యశాఖలో తొలగింపుకు గురైన దాదాపు వెయ్యి మంది ఆరోగ్యసహా యకుల ఆకాంక్ష. ఇదే విషయమై ఆంధ్రప్రదేశ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ ప్రసాద్ ఆదివారం పత్రికల వారితో మాట్లాడుతూ పలు విషయాలను వివరించారు. రాష్ట్రంలోని 920మంది కాంట్రాక్టు ఆరోగ్యసహాయకులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం డిసెంబర్ 5న తొలగించిందన్నారు. నియామక విధాన ప్రక్రియలోలోపాలున్నాయని వాటిని సరిచేసి ఆర్డర్ ఆఫ్ మెరిట్‌తో జాబితా తయారు చేసి అర్హులైనా వారందరికీ పునర్నిమాయకం చేయాలని తెలంగాణా ఉమ్మడి హైకోర్టు ఇచ్చిన తరీఉ్ప తక్షణమే అమలు చేయాలని ఆరోగ్యసహాయకులు కోరుతున్నారన్నారు.అత్యవసర సర్వీస్‌ల్లో భాగమైన వైద్య ఆరోగ్యశాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరింత బలోపేతం అయ్యేలా క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్యసహాయకుల పునర్నియామక ప్రక్రియ జరగాలని ప్రసాద్ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం ఆర్థికశాఖ ఆమోదం పొంది ఇప్పటికీ ట్రజరీ ద్వారా జీతాలు పొందుతూ పనిచేస్తున్న ఆరోగ్య సహాయ కులందరినీ మెరిట్ ప్రతిపాదికన తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. ముఖ్యంగా 2006లో సుప్రీంకోర్టు అనుమతితో అప్పటి ప్రభుత్వం మంజూరు చేయించుకునన అదనపు శాంక్షన్డ్ ఆరోగ్య సహాయకుల 1780 పోస్టులుని కూడా ఈ పునర్నియామక ప్రక్రియలో పరిగణలోకి తీసుకుని రూల్ ఆఫ్ రిజర్వేషన్ మెరిట్ ఆర్డర్ చేసి వీలైనంత ఎక్కువ మందికి అవకాశం కల్పించడం ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్యసహాయకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. తద్వారా కేంద్రప్రభుత్వం ఆశిస్తున్నా గ్రామీణ స్థాయిలో ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్రంలో చర్యలు తీసుకోవడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమరింత బలోపేతమయ్యే అవకాశం వుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండాఏళ్ల తరబడి ఉద్యోగం చేసి, యాభైఏళ్ల పైబడి వయస్సులో ఉద్యోగాలు కోల్పోయిన బాధితులందరికీ న్యాయబద్ధంగానే పునర్నియామకం పొందే అవకాశం, అది కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన భిక్షగా ఆ ఆరోగ్యసహాయకులందరూ భావిస్తారని కాంట్రాక్టు ఉద్యోగుల సంఘనేత ప్రసాద్ వివరించారు.


ఆదివారం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపి ఆర్ కృష్ణయ్య

# ఒబిసి డిమాండ్ల సాధనకు 28న సమావేశం

**విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త :** ఓబిసి డిమాండ్ల సాధనకోసం ఈనెల 28న బిసికుల సంఘాల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ఏపి స్టేట్ బిసి కమీషన్ మెంబర్ రాష్ట్ర అధ్యక్షులు డా ఎన్ మారేష్ తెలిపారు. 80పైగా బిసి కుల సంఘాలతో జరిగే ఈ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య ఆదివారం విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో కేంద్రప్రభుత్వం ద్వారా ఓబిసిలకు జాతీయస్థాయి న్యాయం సాధించుకుందామని, చట్టసభల్లో బిసిలకు 50శాతం సీట్లు, ఉద్యోగాల్లో ప్రమోషన్లు కలి ్పంచాలని, 56శాతంకు బిసిల రిజర్వేషన్లు పెంచాలని, ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు బిసిలకు అట్రాసిటి యాక్ట్ పెట్టాలని, ప్రవైటు రంగంలో ఉద్యో గాలకు, హైకోర్టు జడ్జిల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లుండాలన్నారు. బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్ల సాధనకు జరిగే ఈ సమావేశంలో ప్రతి బిసి కుల సంఘం నుండి ప్రతినిధులు పాల్గొనాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో సంఘం నేషనల్ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నేషనల్ యూత్‌ప్రెసిడెంట్ భరత్‌కుమార్, సి రాజేందర్, వేముల రామకృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్‌ని కలిసిన ఎపి అమెరికన్ అసోసియేషన్ ప్రతినిధులు

**విజయవాడ జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో అసోసియేషన్ వ్యవస్థాపకుడు హరి మోటుపల్లి, జాతీయ అధ్యక్షుడు బాలాజీ వీర్నాల పవన్ కల్యాణ్ కలిసి అమెరికాలోని పెన్సిల్వేనియా ఓక్స్ ఫిలడెల్ఫియాలో జరిగే ఏఏప తొలి జాతీయ కన్వెన్షన్ ఆహ్వానపత్రిక అందజేశారు. మార్చి 28,29 వ తేదీల్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.



# అర్ధరాత్రి మూతబడిన వైకుంఠద్వారం

## పదిరోజుల్లో 6.82 లక్షల మందికి పైగా దర్శనం

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజుల వైకుంఠద్వార దర్శనాలు ఆదివారం అర్ధరాత్రితో మూతబడ్డాయి. పవిత్రమైన ధనుర్మాసం పురస్కరించుకుని ఈనెల 10వతదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకున్న తిరుమల ఆలయంలోని వైకుంఠ ద్వారం నిరవధికంగా పదిరోజులపాటు తెరచిఉంచి భక్తులకు ప్రశాంత దర్శనం చేయించారు. 10వతేదీ వైకుంఠఏకాదశి,11నద్వాదశి ఘడియల తో బాటు అదనంగా ఎనిమిదిరోజులు 19వతేదీ ఆదివారం అర్ధరాత్రి 12గంటల వరకు భక్తులు ఆన్‌లైన్ టిక్కెట్లు, ఆఫ్‌లైన్ టోకెన్లుకలిగి వైకుంఠద్వారంలో శ్రీనివాసుడిని దర్శించుకోవడం సంతోషం చెందారు. పదిరోజుల్లో రోజుకు సరాసరి 65వేలమంది భక్తులకు ప్రశాంతంగా మూలవిరాట్టు శ్రీవారి దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్నారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలలో 6,82,478మంది భక్తులు ఆదివారం రాత్రి వరకు మహాలఘులో దర్శనం చేసుకోగలిగారు. హుండీ ఆదాయం 34.75కోట్ల రూపాయలు పైగానే చేకూరింది. తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో 4.35లక్షల టోకెన్లు,ఆన్‌లైన్‌లో ఎస్ఇడి టిక్కెట్లు 1.40లక్షలు, శ్రీవాణి బ్రేక్ 19,500, దాతలు 8వేలవరకు ,ఇకప్రోటోకాల్ ప్రముఖులు ఇలా వరుసగా 65వేలమంది వరకు దర్శనాలు చేసుకోగలుగుతున్నారు. మోక్షమార్గం వైకుంఠ ద్వారంలో వెంకన్నను దర్శనం చేసుకుని భక్తులు ఆధ్యాత్మిక భావంతో అనుభూతి చెందారు. కాగా గత ఏడాది పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో 6.50లక్షలమంది భక్తులు దర్శనం చేసుకున్నారు.



# భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## సాధారణ సర్వదర్శనం సమయం విస్తృతంగా ప్రచారం చేయాలి: టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ఆర్ధరాత్రితో ముగియడంతో సోమవారం(నేడు) తెల్లవారుజాము నుండి అనుమతించనున్న సాధారణ సర్వదర్శనం వైకుంఠమ్2 భక్తులకుఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులకు ఆదేశించారు. భక్తులకు దర్శన సమయం, టోకెన్లుటిక్కెట్లు లేకపోవడంతో అనుమతించే విధానం తెలియజేయాలన్నారు. ఆదివారం ఉదయం తిరుపతిలోని విష్ణునివాసంలో ఆయన జెఇఒ వీరబ్రహ్మంతో కలసి తనిఖీ చేశారు. విష్ణునివాసంలో భక్తులు వేచివుండటం, గదులు లేక లోపల లాకర్లు పొందడం, తిరుమలకు వెళ్ళే విధానం భక్తులతో మాట్లాడి తెలిపారు. తిరుమలకు చేరుకునే విధానంపై నిరంతరాయంగా ప్రచారం చేయాలని సూచించారు.



# కొండపై పొగమంచు

## ఆహ్లాద వాతావరణంలో భక్తులు పరవశం

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై మారిన వాతావరణం, చిరుజల్లులు కురుస్తుండటంతో ఆదివారం వేకువజామున పూర్తిగా తిరుమల ఆలయం పరిసరాలు పొగమంచుతో కమ్మేసింది. ఆలయం పూర్తిగా పొగమంచులో అద్భుతంగా కనువిందుచేసింది. ఆలయ నాలుగు మాఢవీదులు, జిఎంసి, ఘాట్‌రోడ్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు కూడా పొంగమంచులో కమ్ముకోవడంతో భక్తులు వైకుంఠంలో విహరించినట్లు అనుభూతి చెందారు. ఆలయం ముందున్న పుష్పాలంకరణఎలతో తమతమ సెల్‌ఫోన్‌లో సెల్ఫీలు తీసుకున్నారు. పొగమంచుతో ఘాట్‌రోడ్లపై వాహనాలు ప్రయాణానికి కొంత ఇబ్బందిగా మారింది.

# శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనంతో మనసు సంతోషంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం తెలంగాణ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, రాష్ట్రమంత్రి సవిత కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. వైకుంఠద్వార



దర్శనం చేసుకున్నారు.

# తిరుమల సమాచారం

# ఫిబ్రవరి 4న 'రథసప్తమి'

## ఏడువాహనాలపై ఊరేగనున్న ఏడుకొండలస్వామి

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమలలో ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘమాసంలో సప్తమితిధి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభ వాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమివ్వడం ప్రత్యేకత. ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులతో కలసి పలువాహనాలపై విహరిస్తారు. ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం ఉదయం 5.30 గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేషవాహనం, చిన్నశేష



వాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాలవాహనం, అశ్వవాహనం, చంద్రప్రభవాహనంతో ముగుస్తాయి. ఈ వేడుకలకు తిరుమలను సర్వాంగసుందరంగా ముస్తాబు చేస్తారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు మొదలుకానున్నాయి. రథసప్తమి వేడుకలను అంగరంగవైభవంగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది.

# అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'

## విజయవంతంతో శ్రీవారి సేవలో సినీబృందం



**తిరుమల.జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని సక్రాంతి పండుగకు విడుదలైన "సంక్రాంతికి వస్తున్నాం"చిత్రం విజయవంతమైందని చిత్రనిర్మాత, దర్శకుడు అనిల్‌రావిపూడి, దిల్‌రాజు తెలిపారు. ఈ చిత్రం నిజంగా సంక్రాంతిపండుగరోజు ప్రతి పల్లెల్లో, పట్టణాల్లోని ఇళ్ళలో ప్రజలు జరుపుకునేలా నిర్మితమైందన్నారు. పండుగకు ఒక మంచి చిత్రం తీసుకురావాలనే అభిప్రా యంతో ఈ చిత్రం విడుదల చేయడం, ప్రేక్షకుల నుండి ఆదరణ రావడం సంతోషమన్నారు. ఆదివారం ఉదయం ఈ చిత్రం బృందం మీనాక్షి చౌదరి, ఐశ్వర్యరాజేష్, అనిల్‌రావిపూడి, దిల్‌రాజు, బులిరాజురేవంత్, శ్రీనివాసులురెడ్డి, చిత్ర నిర్మాత దానయ్య తదితరులు తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని ఆనందనిలయుడ్ని వైకుంఠద్వారంలో దర్శించుకున్నారు.ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన చిత్రబృందాన్ని చూసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు, భక్తులు ఆసక్తిచూపారు.

# ఊటకాలువపైనే అక్రమ నిర్మాణాలు

## ఆక్రమణలతో నిబంధనలకు విరుద్ధంగా భవనం

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలపై కూడా కొందరు ఏకంగా ఊట కాలువలను ఆక్రమించుకుని భవనాలు నిర్మించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొండపై బహుళ అంతస్థుల నిర్మాణాలు గానీ, కొత్తగా ఎటువంటి కట్టడాలు చేపట్టరాదని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణతోబాటు కాలుష్యనియంత్రణలో భాగంగా కొండపై తవ్వకాలు చేపట్టి కొత్తగా కట్టడాలు నిర్మించరాదని పాలకమండలి కూడా నిర్ణయం. అలాంటిది అందుకు విరుద్ధంగా తిరుమలకొండపై ఓ మఠం ప్రతినిధులు శ్రీవారి ఆలయానికి ఎత్తులో ఐదంతస్థుల భవనం నిర్మాణం చేయడం, దాని పక్కనే ఊటకాలువను ఆక్రమించుకుని కాలువను పూడ్చివేసి రేకులతో షెడ్‌లు వేసుకుని అవసరమైన కార్యక్రమాలు చేసుకొంటున్నారు, ఇదీ టిటిడి నిబంధనలకు, హైకోర్టు ఆదేశాలకు పూర్తి విరుద్ధంగా ఉన్నా టిటిడి అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.



ఈ అక్రమ కట్టడాలను, ఊటకాలువ ఆక్రమణలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివారం సాధుసంఘ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతిస్వామి, తిరుక్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు తుమ్మ ఓంకార్ డిమాండ్ చేశారు. ప్రతివాద భయంకర మఠం భవనాలను,ఆక్రమణలను ఆదివారం వాళ్ళు పరిశీలించారు. టిటిడి అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే తిరుమలలోని మఠాల నిర్వహణ, భక్తుల దోపిడీపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడం, టిటిడి అధికారులు,పాలక మండలి విచారణ చేపట్టడం జరిగింది.

# మొదటిఘాట్‌లో లోయలోపడిన కారు



## ఆర్టీసిబస్సుకు ప్రమాదం

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమైన కడప జిల్లా భక్తులు తిరుపతికి మొదటిఘాట్‌లో దిగుతుండగా 7వమైలు వద్ద ప్రమాదవశాత్తు ఇంజన్ ఆయిల్‌కారణంగా అదుపుతప్పి చిన్న పాటి లోయలో పడింది. కారు బోల్తాపడటంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు స్వల్పగాయాలకు గురయ్యారు. వెంటనే వెనుకనే వచ్చిన ఆర్టీసి బస్సు కూడా డీజిల్‌కారణంగా బ్రేక్‌లు పడక డివైడర్‌ను ఢీకొని పక్కకు వరిగింది. డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పింది. కారులో ఉన్న క్షతగాత్రు లను టిటిడి విజిలెన్స్ సిబ్బంది తిరుమల అశ్వనీకి తరలించారు. కాగా ఘాట్‌రోడ్లపై తరచూ వాహనాల ఇంజిన్ ఆయిల్ కారి ఈ ప్రమాదాలు జరు గుతున్నాయి. తరచూ ద్విచక్ర వాహనదారులు మొదటిఘాట్‌లో ప్రమాదాల బారిన పడతున్నారు.

# టిటిడి ట్రస్ట్‌లకు దాత భారీ విరాళం

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో దాత భారీమొత్తంలో విరాళాలను అందించాడు. తమిళనాడు చెన్నైకి చెందిన వర్ధమాన్‌జైన్ ఆదివారం ఉదయం 6కోట్ల రూపాయలు డిడిలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఇందులో ఎస్వీబిసి ట్రస్ట్‌కు 5కోట్లు రూపాయలు, ఎస్వీ గోసంరక్షణ పథకానికి కోటిరూపాయలు వినియోగించాలని దాత కోరారు. ఈ సందర్భంగా దాత కుటుంబసభ్యులకు శ్రీవారి దర్శనం కల్పించి తీర్థప్ర



సాదాలు అందజేశారు. గతంలోనూ పలుమార్లు పెద్దమొత్తంలో పలు పథకాలకు దాత విరాళాలందించారు.

# అయోధ్యరాముడికి తొలిసారిగా టిటిడి పట్టువస్త్రాలు



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** అయోధ్యలో అత్యంత అధునాతనంగా ఏడాదిక్రిందట ప్రారంభమైన రాముడికి టిటిడి తొలిసారిగా పట్టువస్త్రాలు సమర్పించింది. అయోధ్యరాముడికి ఆదివారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు దంపతులు, బోర్డు సభ్యుడు జి.భాను ప్రకాష్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, గోపీనాథ్ దీక్షితులు, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజస్వామి అధికారులతో కలసి ఛైర్మన్ నాయుడు తలపై పట్టువస్త్రాలను, పండ్లు తీసుకెళ్ళారు. రామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ బృందం వీరికి స్వాగతం పలికారు. పట్టువస్త్రాలను ఆలయంలోనికి ఊరేగింపుగా తీసుకెళ్ళి శ్రీరాముడికి సమర్పించారు. ఆలయ అర్చకులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అయోధ్యరాముడికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనందంగా ఉందని ఛైర్మన్ తెలిపారు.

వార్త

ఆకలి రుచి ఎరుగనట్లే మనకు అత్యవసరమైన దాంట్లో తప్పులు కనిపించవు.

న-ఆస్కార్‌వైల్డ్

# మారణకాండకు ముగింపు

మరుభూమిగా మారుతున్న దేశానికి ఊరట లభించింది. ఏడాది కాలంగా జరుగుతున్న మారణకాండకు తెరపడింది. ఎట్టకేలకు కాల్పుల విరమణకు ముందుకురావడం, ఆపై ఇరుదేశాల్లోని జైళ్లలో ఉన్న ఖైదీలను విడుదల చేసుకోవడం అన్నరెండే రెండు అంశాలపై ఈకాల్పుల విరమణ ఒప్పందం ముగిసింది. ఒక చిన్న గల్ఫ్‌దేశం ఖతార్ ఇందుకు నెరపిన మధ్యవర్తిత్వం మంచిఫలితాలే ఇచ్చిందని చెప్పాలి. సుమారు 40వేలమందికిపైగా మరణించడం లక్షలాదిమంది నిరాశ్రయులు కావడం లేదా ఇతరదేశాలకు శరణార్థులుగా వెళ్లపోవడం వంటి సంఘటనలతో పాలస్తీనా దేశంమొత్తం ప్రపంచ చిత్రపటంలో కనుమరుగయ్యే ప్రమాదం నెలకొంది. ఈతరుణంలో కాల్పుల విరమణ ఒప్పందం తెరపైకి రావడం పాలస్తీనా ప్రజలకు కొండంత ఊపిరిపోసినట్లయిందని చెప్పాలి. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఉక్రెయిన్‌పై యుద్ధం, పాలస్తీనాపై దాడులు వంటివి నిలిపివేస్తానని ఒక్కరోజు ఆలస్యం జరిగినా ఉపేక్షించనని ప్రకటించిన ట్రంప్ అనుకున్నట్లుగానే ఈ విరమణ ఒప్పందానికి మిత్రదేశం ఇజ్రాయెల్ ముందుకు వచ్చింది. ఆ దేశ కేబినెట్ కూడా ఇందుకు ఆమోదం తెలపడమేకాదు వెనువెంటనే అమలుకు తెచ్చింది. ఈజిప్టు, అమెరికా, ఖతార్‌దేశాల మధ్యవర్తిత్వంతో ఎట్టకేలకు పాలస్తీనాలో మారణహోమం ముగిసిందనే విశ్వసించాలి. ప్రపంచ దేశాలు ఎంత అరిచి గీ పెట్టినా పట్టించుకోని ఇజ్రాయెల్ హఠాత్తుగా కాల్పుల విరమణ ఒప్పందానికి దిగివచ్చిందంటే అగ్రరాజ్యం వత్తిళ్లేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. మూడు దశల ఒప్పందంలో కాల్పుల విరమణతోపాటు బందీల విడుదల కూడా జరగాలి. కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని తెలియడంతోనే దేశదేశాల్లో తలదాచుకుంటున్న పాలస్తీనా వాసులు తిరిగి స్వదేశానికి చేరుకుంటున్నారు. ఇజ్రాయెల్‌పై దాడిచేసి గత ఏడాది అక్టోబరు నెలలో హమాస్ వందలాది మందిని చంపి వేయడంతోపాటు కొన్ని వందల మందిని కిడ్నాప్ చేసి పట్టుకుని పోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ప్రారంభమైన ఈ మారణహోమం చివరకు హమాస్ అగ్రనేతల అంతం కూడాచవిచూసింది. మొత్తం హమాస్ ను తుడిచిపెట్టే లక్ష్యంతో పనిచేసిన ఇజ్రాయెల్ గాజా నగరంలో రక్తపుటేరులు పారించింది. ఒకవైపు కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వస్తున్నదని చెపుతున్నా మరోపక్క గాజాలో 50కిపైగా లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఏడాది కాలంగా ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య జరిగిన యుద్ధంలో ఎక్కువ నష్టపోయింది కూడా పాలస్తీనాయే. నగరాలకు నగరాలే ధ్వంసం అయ్యాయి. ఇజ్రాయెల్ ప్రయోగించిన క్షిపణుల తీవ్రతకు బహుళ అంతస్తుల భవనాలు నేలమట్టం అయ్యాయి. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 46 వేలమందికిపైగా చనిపోయారని చెపుతున్నా లెక్కకు రాని మరణాలు ఎన్నెన్నో ఉన్నాయి. ఓ పక్క డీల్ కుదిరిందని ప్రకటించినా కూడా ఇజ్రాయెల్ తన దాడుల పరంపరను కొనసాగించింది. స్పష్టమైన లక్ష్యాలపై జరిపిన దాడుల వల్ల సుమారు 100మందికిపైగా చనిపోగా కొన్ని వందల మంది తీవ్రగాయాలపాలయ్యారు. అటు ఐక్యరాజ్యసమితి చెప్పినా, ఇటు అంతర్జాతీయ నేర న్యాయస్థానం అరెస్టు వారంట్లు జారీచేసినా కూడా ఇజ్రాయెల్ వెనక్కి తగ్గలేదు. హమాస్ అంతమే లక్ష్యంగా ముందుకు సాగింది. కానీ ఈలోపు అమెరికాలో అధికార మార్పిడి జరుగుతుండటం, రిపబ్లికన్లు మళ్లీ అధికారంలోకి వస్తుండటంతో పరిణామాలు కూడా శరవేగంగా మారిపోయాయి. కాల్పులవిరమణ విజయం తమదంటే తమదని అటు డెమొక్రాట్లు, ఇటు రిపబ్లికన్లు ఎవరికివారు చెప్పుకుంటున్నా బాధిత దేశంలో మాత్రం ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. మరుభూమిగా మారిన దేశంలో ఇక నుంచి అయినా ప్రశాంత జీవనం సాగించేందుకు వీలుకల్పించిన మధ్యవర్తులను వారు వేనోళ్ల కొనియాడుతున్నారు. అందుకు దారితీసిన పరిస్థితులే అప్పట్లో అలా అలుముకున్నాయి. తొలిదశలో 42 రోజులపాటు కాల్పుల విరమణ అమలుకు వస్తుంది. 33మంది బందీలను కూడా విడుదలచేయాలన్న షరతులున్నాయి. మొదటిదశ అమలు బాధ్యత మాపై ఉందని మధ్యవర్తిత్వం వహించిన ఖతార్ కూడా ప్రకటించింది. జనసాంద్రత ఎక్కువఉన్న ప్రాంతాల నుంచి ముందు ఇజ్రాయెల్ తన బలగాలను ఉపసంహరించుకోవాలి. అంతేకాకుండా నిరాశ్రయులైన పాలస్తీనియన్లను వారివారి నివాసాలకు వెళ్లేందుకు స్వేచ్ఛనివ్వాలని ఖతార్ ఈ ఒప్పందం మౌలిక సూత్రాలను వివరించింది. మూడు దశల ఒప్పందం అమలైతే గాజాలో యుద్ధకాండ శాశ్వతంగా ముగిసినట్లవుతుందని అమెరికా కూడా ప్రకటించింది. గాజా అధికారుల లెక్కల ప్రకారం చూస్తుంటే సుమారు 24లక్షలమంది నిరాశ్రయులయ్యారు. యుద్ధ తంత్రంలోభాగంగా వారికి ఆహారం మంచినీరు, విద్యుత్ వంటి సరఫరాలను కూడా ఇజ్రాయల్ కట్టడి చేయడంతో ఆకలి దప్పులతో గాజావాసులు అలమటించిపోయారు. ప్రపంచదేశాలు, ఐక్యరాజ్యసమితి వంటివి తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేస్తేతప్ప ఇజ్రాయెల్ శాశ్వత శతృత్వం కొని తెచ్చుకోకుండా కొన్ని సడలింపులు ఇచ్చింది. ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రలా కాకుండా ఏడాది కాలంలోనే పాలస్తీనా ఇజ్రాయెల్ సమస్యను కొలిక్కితీసుకురావడం మంచిపరిణామం. యుద్ధాల శకం ముగిసిందని, చర్చలు సంప్రదింపులతోనే శాంతియుత పరిష్కారాలు అనివార్యమన్నది రుజువైంది.

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీ రమణ మహర్షి

# ప్రజావాక్కు



## కేసుల పురోగతి ఎక్కడ?

తిరుమల స్వామి వారి దర్శనంటికెట్లలో పలు అక్రమాలపై నిత్యం పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసినా తదుపరి చర్యలు శూన్యం! అలాగే పింక్ డైమండ్ అదృశ్యం కేసు నుంచి కల్తీ నెయ్యి దర్యాప్తు వరకు ఎటువంటి పురోగతి కానరావడం లేదు. ఇందుకుబాధ్యులు ఎవరు? స్వామివారి దర్శనానికి ప్రక్కరాష్ట్రాల నుంచి వచ్చిన వారు రాజకీయ విమర్శలు చేస్తున్నా పట్టించుకోరు. ఇంకా దర్యాప్తులు, కేసులు నమోదులు ఎవరిని మభ్యపెట్టడానికి? దేవస్థానం పాలకమండలి, అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలి! పదవులుఅలంకారప్రాయానికి, శాలువాలుకట్టడానికికాదు. ప్రతి ఒక్కరిలో జవాబుదారీ తనం ఉండాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ఆరోగ్య కార్డులను విడుదల చేయాలి

గత కొన్నేళ్లుగా సీనియర్‌సిటిజన్లు తమన్యాయమైన కోర్కెలు తీర్చమని ప్రధానమంత్రి గారికి ఎన్ని విన్నపాలు చేసినా ఇవేమీ ఆయన చెవికెక్కకపోవడంతో సామాన్య జీవి తాలు అనేక ఆర్థికసమస్యలతో సతమతమవుతున్న వారు పండుగలు, పబ్బాలు కుటుంబ సభ్యులతో సంతోషాలు, ఆనందాలతో గడపలేకపోతున్నారు. వీరికి కావలసిన ముఖ్యమైన కోర్కెలు ఏమంటే రైళ్లలో రాయితీలు, ఎంప్లాయిస్ పెన్షను స్కీము 1995 వారి పెన్షన్లు, వెయ్యి రూపాయల నుండి రూ.9000 రేపు సమర్పించబోయే వార్షిక బడ్జెట్లో పెంచడం, ఆయుష్మాన్ భారత్ ఐదు లక్షల ఆరోగ్య కార్డులను విడుదల చేయడం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## కల్లోల పరిస్థితి

ప్రపంచంలో కల్లోల పరిస్థితిని ఎదుర్కొంటుంది. అది వాతావరణ మార్పులపరంగా కావొచ్చు. వరదలాగా ప్రవహించే సాంకేతిక ప్రవాహం వల్ల కావొచ్చు. అయితే ఈ పరిస్థితిలో మనిషికి కావాల్సింది ఉపాధి మాత్రమే అయితే గ్రామ స్వరాజ్యాన్ని రూపకల్పన చేయడంలో ఉపాధి హామీ పని మరింత విస్తారం అయింది. దానిని ఇంకా పూర్తిస్థాయిలో పండ్ల పెంపకానికి, కూరగాయల సాగుకు, నీటి నిల్వకు మరింత ఎక్కువ స్థాయి ప్రాధాన్యత ఇవ్వాలి ఉపాధి హామీ మరింత విస్తరించాలి.

- భారత అవినాష్, జనగామ

## తీరని అన్యాయం

ధాన్యం సేకరణలో రైతుకు తరతరాలుగా తీరని అన్యాయం జరుగుతోంది. రైతుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం కల్లాల్లో ధాన్యం పెట్టుకొని విక్రయించడానికి ఎదురుచూస్తున్న రైతు బలహీనతను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తుంటే ప్రభుత్వ పరంగా చర్యలు బలహీనంగా వున్నాయని రైతాంగం ఆవేదన వ్యక్తంచేస్తోంది. మన వ్యవస్థలో దళారులవలన ధాన్యం రైతులకుదక్కాల్సినసొమ్ములో నేరుగా30దక్కకుండా పోతోంది. మిల్లర్లు-దళారుల దోపిడీని నిలువరించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత వుంది. ఇప్పటివరకు సేకరించిన ధాన్యంలో 90 శాతానికి పైగా రైతుల పేరిట దళారులే సేకరించారని మీడియా వార్తలు తెలియజేస్తున్నాయి. ఇప్పటివరకు తాము సేకరించామని చెబుతున్న ధాన్యానికి కనీస మద్దతు ధర ప్రకారం రైతులకు రూ.5,397 కోట్లు చెల్లించినట్టుగా తెలుస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## సమాచార కమిషనర్లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధం లాంటిది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమాచార హక్కు అమలుతీరుకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, కమీషనర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్ర సమాచార కమిషన్‌లో లక్షలాది రెండవ అప్పీలు పెండింగ్‌లో వుండటం వల్ల ప్రజలకు కాలవసిన సమాచారం సకాలంలో రాకపోవడంవల్ల సమాచార హక్కు చట్టం అమలు సక్రమంగా లేదు. అనేకప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డులు కూడాలేవు. మూలకు పడవేసి వుంచారు. అధికారులకు అవగాహన లేదు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమాచార హక్కుచట్టం అమలుతీరు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

## పెన్షన్ చెల్లింపు చేయాలి

ఏపి సచివాలయంలో సిబ్బందిలో ప్రస్తుతం వాలంటీర్లు లేరు. గతంలో పెన్షన్ చెల్లింపుల్లో ఉన్న సహాయం లేదు. అయినా పింఛను అతివేగంగా ఇవ్వాలని, నిబంధనలతో పనిభారం సహజంగా పెరుగుతుంది. కొన్నిచోట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జాబ్‌కార్డు ఇవ్వడం సరైనదే దానితోపాటు వాస్తవ పనిభారం, సిబ్బంది సంఖ్య ప్రాతిపదికన ఇస్తేప్రజలకు, సిబ్బందికి టార్గెట్ టైంలో అన్ని విధులు చక్కగా నిర్వహించగలరు.

-బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

మనవి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# మానవ అక్రమ రవాణా దోపిడీకి పరాకాష్ట

**మానవ అక్రమరవాణాను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ చట్టాలు, జాతీయ విధానాలు ప్రభుత్వేతర సంస్థలతోపాటు అనేక మార్గాలున్నాయి. సామాజిక వర్గాల్లో అవగాహన కల్పించడం, స్నేహితులు, కుటుంబసభ్యులకు అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించడం, ఆధునిక బానిసలను కను గొని, విడిపించడానికి, ప్రాణాలతో బయటపడిన వారికి సంరక్షణను అందించడానికి స్థానికపోలీసులతో కలిసిపని చేయడం మొదలైనవి. ఈసమాచార సాంకేతికయుగంలో కూడా మానవ అక్రమరవాణా ఉనికి మానవాళికి అవమానకరం. ప్రపంచదేశాలు సమగ్ర అవగాహనతో దీనినితొలగించాలి.**

డాక్టర్. పిఎస్. చారి

మానవ అక్రమ రవాణా అనేది దోపిడీ ప్రయోజనం కోసం బలవంతం, మోసం ద్వారా వ్యక్తులను ఎంపిక చేయడం, రవాణా చేయడం, బదిలీచేయడం, ఆశ్రయం కల్పించడం లేదా స్వీకరించడం. ఈదోపిడీలో బలవంతపు శ్రమ, లైంగిక బానిసత్వం లేదా ఇతర రకాల వాణిజ్య లైంగిక దోపిడీలు ఉండవచ్చు. ఇది తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన ఆధునిక బానిసత్వ రూపం. ప్రతి సంవత్సరం, యునైటెడ్‌స్టేట్స్‌తో సహా మిలియన్ల కొద్దీ పురుషులు, మహిళలు, పిల్లలు ప్రపంచవ్యాప్తంగా అక్రమ రవాణా చేయబడుతున్నారు. ఇది ఏ సంఘంలోనైనా జరగవచ్చు. బాధితులు ఏ వయస్సు, జాతి, లింగం లేదా జాతీయత అయినా కావచ్చు. హింస, తారుమారు చేయడం, మంచి జీతంతో కూడిన ఉద్యోగాల గురించి తప్పుడు వాగ్దానాలు, శృంగార సంబంధాలు మొదలైన వాటికి బాధితులను ఆకర్షించడానికి అక్రమ రవాణాదారులు (ట్రాఫికర్లు) ఈ వివిధ పద్ధతులను ఉపయోగించవచ్చు. మానసిక లేదా భావోద్వేగ దుర్బలత్వం, పేదరికం, నిరుద్యోగం, జ్ఞానంలేకపోవడం, విచ్ఛిన్నమైన కుటుంబాలు, సాంస్కృతికపద్ధతులు, సామాజిక భద్రతావలయం లేకపోవడం, సహజ విపత్తులు, రాజకీయ అస్థిరతతోసహా వివిధకారణాల వల్ల సులభంగా లక్ష్యంగా చేసుకునే వ్యక్తుల కోసం ట్రాఫికర్లు వెతుకుతారు. భాషాఅవరోధాలు, వారిట్రాఫికర్ల భయం, చట్టాన్ని అమలు చేసేవారి భయం తరచుగా బాధితులను సహాయం కోరకుండా చేస్తుంది. దీనితో మానవ అక్రమరవాణా బాధితులు వారి అక్రమ రవాణా అనుభవం సమయంలో, తర్వాత వినాశకరమైన మానసిక ప్రభావాలను అనుభవించవచ్చు. చాలామంది ప్రాణాలతో బయటపడిన వారు నిరాశ, జ్ఞాపకశక్తి కోల్పోవడం, సంబంధాలలో ఇబ్బందులు, ఆందోళన, భయం, అపరాధం, అవమానం, ఇతర తీవ్రమైన మానసిక గాయాలను అనుభవించవచ్చు. మానవ అక్రమరవాణా తరచుగా 'ఆధునిక బానిసత్వం'తో పోల్చబడిన మానవ హక్కుల నేరం ఏసమయంలోనైనా ప్రపంచవ్యాప్తంగా 27 మిలియన్ల మంది బాధితులను ప్రభావితం చేస్తుందని అంచనా వేయబడింది. ఒక నివేదిక ప్రకారం, మానవ అక్రమరవాణాలో (79శాతం) లైంగికదోపిడీ. లైంగికదోపిడీకి గురవుతున్న వారిలో ప్రధానంగా మహిళలు, బాలికలు ఉన్నారు. ఆశ్చర్యకరంగా 30శాతం దేశాల్లో, అక్రమ రవాణాదారులలో మహిళలే అత్యధికంగా ఉన్నారు. లైంగిక దోపిడీకి సంబంధించిన అక్రమ రవాణాకంటే బలవంతపు శ్రమతక్కువ తరచుగా కనుగొనబడింది. ప్రపంచవ్యాప్తంగా, అక్రమ రవాణా బాధితుల్లో దాదాపు 20శాతంమంది పిల్లలున్నారు. ఒక నివేదిక ప్రకారం, గుర్తించబడిన ఆఫ్రికన్ బాధితులు అత్యధిక సంఖ్యలో గమ్యస్థానాలకు చేరుకున్నారు. మొత్తంగా, 2022లో కనీసం 162 వేర్వేరు జాతీయులు 128 వేర్వేరు దేశాలకు రవాణా చేయబడ్డారు. డ్రగ్స్ అండ్ క్రైమ్‌పై ఐక్యరాజ్యసమితి కార్యాలయం ప్రచురించిన వ్యక్తుల అక్రమ రవాణాపై నివేదిక 2024 గ్లోబల్ రిపోర్ట్ 156 దేశాలను కవర్చేస్తుంది. 2019,2023 మధ్య కనుగొనబడిన ట్రాఫికింగ్ కేసులను విశ్లేషించడం ద్వారా వ్యక్తుల అక్రమ రవాణాకు ప్రతిస్పందన అందిస్తుంది. 2019తో పోలిస్తే 2022లోప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిన ట్రాఫికింగ్ బాధితుల సంఖ్యలో 25 శాతం పెరుగుదలను నివేదిక నమోదు చేసింది. 2019, 2022 మధ్య, బలవంతపు కార్మికుల కోసం అక్రమ రవాణాకోసం గుర్తించబడిన ప్రపంచవ్యాప్తంగా బాధితుల సంఖ్య 47 శాతంపెరిగింది. 2024 ట్రాఫికింగ్ ఇన్పర్సన్స్ (టిఐపి) నివేదిక బాధితుల గుర్తింపు, నేర ఆరోపణలు మార్పులలో ప్రాంతీయ వ్యత్యాసాలను హైలైట్ చేస్తూ వ్యక్తుల అక్రమరవాణాపై వివరణాత్మక గణాంకాలను అందిస్తుంది. ప్రపంచస్థాయిలో 133,943 మంది బాధితు



లను గుర్తించారు. 7,115 మంది దోషులుగా నిర్ధారించబడ్డారు. ఆఫ్రికాలో 21,877 మంది బాధితులను గుర్తించారు. 758 దోషులు తూర్పుఆసియా, పసిఫిక్‌లో 6,543 మంది బాధితులు గుర్తించబడ్డారు. 1,802మంది దోషులు, ఐరోపాలో 32,996 మంది బాధితులు గుర్తించబడ్డారు. 1,667 దోషులు, దక్షిణమధ్య ఆసియాలో 50,815 మంది బాధితులు, 1,245మందిదోషులు, పశ్చిమ అర్ధగోళంలో18,292 మంది బాధితులు గుర్తించారు. 873 మందిదోషులుగా గుర్తించబడ్డారు. 2024 శ్రేణి ర్యాంకింగ్‌లు ట్రాఫికింగ్ బాధితుల రక్షణచట్టం కనీస ప్రమాణాలకు అనుగుణంగా దేశాలు చేసే ప్రయత్నాల ఆధారంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్‌ఎస్టేట్ దేశాలను నాలుగు అంచెలుగా వర్గీకరిస్తుంది. ఒకటవ అంచెలో దేశాలు పూర్తిగాచట్టం ప్రమాణాలకు అనుగుణంగాఉన్నాయి. ఉదా. అర్జెంటీనా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, రిపబ్లిక్ ఆఫ్కొరియా. రెండవ అంచెలో దేశాలు పూర్తిగా చట్టం ప్రమాణాలకు అనుగుణంగా లేవు. కానీ గణనీయమైన ప్రయత్నాలు చేస్తున్నాయి. ఉదా. భారతదేశం, ఇజ్రాయెల్, దక్షిణాఫ్రికా. మూడవ అంచెలో చట్టం ప్రమాణాలను అందుకోని దేశాలు. ఉదా. ఆఫ్ఘనిస్తాన్, చైనా, రష్యా. నాల్గవ అంచెలో చట్టం ప్రమాణాలకు ప్రయత్నాలు చేయనివి. భారతదేశంలో మానవ అక్రమరవాణా, భారతచట్టం ప్రకారం చట్టవిరుద్ధమైనప్పటికీ, ఒక ముఖ్యమైన సమస్యగా మిగిలిపోయింది. వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ బలవంతపు, బంధిత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రజలుతరచుగా భారతదేశం ద్వారా అక్రమంగా రవాణా చేయబడుతున్నారు. బలవంతపు, బంధిత కార్మికులపై విశ్వసనీయమైన అధ్యయనం పూర్తికానప్పటికీ, ప్రభుత్వేతర సంస్థలు20 నుండి 65 మిలియన్ల మంది భారతీయులను ఈసమస్య ప్రభావితం చేసినట్లు అంచనావేసింది. భారతదేశంలో వివిధకారణాల వల్ల పురుషులు, మహిళలు పిల్లలు అక్రమ రవాణాకు గురయ్యారు. వాణిజ్యపరమైన లైంగికదోపిడీ బలవంతపు వివాహాల ప్రయోజనాల కోసం దేశంలో మహిళలు బాలికలు అక్రమ రవాణా చేయబడుతున్నారు. ముఖ్యంగా పురుషులకు అనుకూలంగా లింగనిష్పత్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పిల్లలలో గణనీయమైన భాగం ఫ్యాక్టరీ కార్మికులుగా, గృహ సేవకులుగా, యాచకులుగా, వ్యవసాయ కార్మికులుగా బలవంతపు పనికిలోనవుతున్నారు. కొన్ని తీవ్రవాద తిరుగుబాటు గ్రూపులచే సాయుధ పోరాటయోధులుగా ఉపయోగించబడ్డారు. వాణిజ్యపరమైన లైంగిక దోపిడీకోసం నేపాల్ బంగ్లాదేశ్ నుండి అక్రమరవాణా చేయబడిన మహిళలు బాలికలకు భారతదేశం కూడాగమ్యస్థానంగా ఉంది. సర్కస్లలో బలవంతపుపనికోసం నేపాలీపిల్లలను కూడా భారతదేశానికి రవాణా చేశారు. వాణిజ్యపరమైన లైంగిక దోపిడీకోసం భారతీయమహిళలను మధ్యప్రాచ్య దేశాలకు రవాణా చేశారు. భారతదేశం 2011లో 2000 యునైటెడ్ నేషన్ ట్రాఫికింగ్ ఇన్పర్సన్స్ ప్రోటోకాల్‌ను ఆమోదించింది. భారత ప్రభుత్వం ఫిబ్రవరి2014లో మానవ అక్రమరవాణాకు వ్యతిరేక వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. ప్రభుత్వం వాణిజ్యపరమైన లైంగికదోపిడీకి అక్రమ రవాణాకు జరిమానా విధించింది. అనైతికట్రాఫికింగ్ నిరోధక చట్టంద్వారా ఏడేళ్ల నుంచి యావజ్జీవకారాగార శిక్ష విధించబడుతుంది. భారత ప్రభుత్వం ట్రాఫికింగ్ నిర్మూలనకు కనీసప్రమాణాలను పూర్తిగాఅందుకోలేదు కానీ అలాచేయడానికి గణనీయమైన ప్రయత్నాలు చేస్తోంది. భారతదేశంలోని రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాలు అక్రమరవాణా నిరోధక ప్రయత్నాలకు ప్రాథమిక బాధ్యతను కలిగిఉంటాయి. కేంద్రప్రభుత్వం నుండి విధాన పర్యవేక్షణ ఉంటుంది. అన్నిరకాల అక్రమ రవాణాను నేరంగా పరిగణించేందుకు ప్రభుత్వం శిక్షాస్మృతిని సవరించలేదు. మానవ అక్రమరవాణాను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ చట్టాలు, జాతీయ విధానాలు ప్రభుత్వేతర సంస్థలతోపాటు అనేకమార్గాలున్నాయి. సామాజిక వర్గాల్లో అవగాహన కల్పించడం, స్నేహితులు, కుటుంబసభ్యులకు అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించడం, ఆధునిక బానిసలను కనుగొని, విడిపించడానికి, ప్రాణాలతో బయటపడిన వారికి సంరక్షణను అందించడానికి స్థానికపోలీసులతో కలిసిపని చేయడం మొదలైనవి. ఈసమాచార సాంకేతికయుగంలో కూడా మానవ అక్రమరవాణా ఉనికి మానవాళికి అవమానకరం. ప్రపంచదేశాలు సమగ్ర అవగాహనతో దీనినితొలగించాలి. ●

# ఆర్థిక వ్యవస్థలో మందగమనాన్ని అధిగమించలేమా?


శ్రీనివాస్ గౌడ్ ముద్దం

భారత ఆర్థిక వ్యవస్థ 202425 ఆర్థిక సంవత్సరంలో 6.4శాతం వృద్ధి రేటును సాధించనుందని అంచనాగా ఉన్నట్టు ఇటీవల కేంద్ర సంస్థలు వెల్లడించాయి. అయితే ఇది గత నాలుగేళ్ల కనిష్ట స్థాయి కావడం ఆర్థిక విధాన నిర్వాహకుల, పెట్టుబడిదారుల మధ్య ఆందోళన రేకెత్తిస్తోంది. ఏదేమైనా ఈ మందగమనం కారణాలు, దుష్ప్రభావాలు, అలాగే దీన్ని అధిగమించేందుకు అవసరమైన అవకాశాలను పరిశీలించడం అత్యంత కీలకం. ప్రైవేటు రంగ పెట్టుబడులు ఆర్థికవృద్ధికి కీలకమైన పాత్ర పోషిస్తాయి. కానీ అనేక రంగాల్లో పెట్టుబడులు మందగించడం, పన్ను విధానాల్లో స్పష్టత లోపం, వడ్డీ రేట్లపెంపు వంటి అంశాలు ప్రైవేట్ పెట్టుబడులపై ప్రభావం చూపించాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం, వాణిజ్య యుద్ధాలు, రష్యా ఉక్రెయిన్ సంక్షోభం వంటి అంశాలు భారత ఎగుమతులను ప్రభావితం చేశాయి. ముఖ్యంగా చైనావంటి ప్రధాన మార్కెట్లలో వృద్ధి మందగమనం మన దేశ ఎగుమతులపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. గ్రామీణ వినియోగం కొంత మెరుగుపడినా, పట్టణ వినియోగం, సాధారణవినియోగంలో ఆశించిన స్థాయివృద్ధి కనిపించడం లేదు. దీన్ని ద్రవ్యోల్బ ఉపాధి లోపం వంటి అంశాలు మరింతకుంచించాయి. ప్రభుత్వ వ్యయం 4.1శాతం పెరగడం పాజిటివ్ అనిపించినప్పటికీ, ఇది అంచనాలకు తక్కువ. మౌలిక వసతుల ప్రాజెక్టుల మీద మరింత వ్యయం అవసరమన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. వృద్ధి మందగమనం ఉద్యోగ కల్పనను నెమ్మదింప జేస్తుంది. ముఖ్యంగా నిర్మాణ, పరిశ్రమల రంగాల్లో కొత్త ఉద్యోగ అవకాశాలు తగ్గే అవకాశంఉంది. ఆర్బీఐ వృద్ధి అంచనాలను 7.2శాతం నుండి 6.6శాతానికి తగ్గించడం ఆర్థిక స్థిరత్వంపై ప్రశ్నలను తెరమీదకు తెచ్చింది. వడ్డీ రేట్ల పెంపు, ద్రవ్యోల్బణ నియంత్రణమధ్య సరైన సమతుల్యత అవసరం. ఆరోగ్యకరమైన ఖరీఫ్, రబీ పంటలతో గ్రామీణ ఆదా యం మెరుగుపడే అవకాశం ఉంది. ఇది వినియోగాన్ని పెంచడంలో సహాయపడగలదు. దీనికోసం వ్యవసాయ రంగానికి మరింత సబ్సిడీలు, పంటల సరసమైన ధరలు అందించడం అవసరం. సేవల ఎగుమతులు భారత ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. ఐటీ, టెలికాం, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో నిరంతరం బలపడే అవకాశాలు ఉన్నాయి. టెక్నాలజీ పై మరిన్ని పెట్టుబడులు పెడితే ఫలితాలు ఉంటాయి. మౌలిక సదుపాయాలు, రవాణా, నిర్మాణరంగాలకు పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయవచ్చు. భారతదేశం ఇప్పటికే స్టార్టప్‌హబ్‌గా ఎదుగుతోంది. యువతకి ఉపాధి కల్పించడంలో ఇది కీలకం. అలాగే పన్నురాయితీలు వాణిజ్య పెట్టుబడులకు ప్రోత్సాహం అం దించాలి. ప్రైవేటు పెట్టుబడులను పెంచాలి. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ వాతావరణం కల్పించాలి. మౌలిక వసతుల నిర్మాణం చేపట్టాలి. రోడ్లు, రైళ్లు, నదుల అనుసంధానం వంటి ప్రాజెక్టు లను వేగవంతం చేయడం ద్వారా ఆదాయంసృష్టించవచ్చు. ఉద్యోగ కల్పన కూడా ముఖ్యమైనది. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేదిశగా పరిశ్రమల ఏర్పాటుకుప్రోత్సాహం అందించాలి. ఇకపోతే భారత ఆర్థికవ్యవస్థ 6.4 శాతంవృద్ధి రేటుతో ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో నిలుస్తున్నా, ఈవృద్ధి స్థిరంగా ఉండేందుకు ప్రైవేటు పెట్టుబడులను పెంచడం, వినియోగాన్ని మెరుగుపరచడం, వ్యవసాయ రంగంలో మరింత బలమైన మద్దతు కల్పించడం ద్వారా దీర్ఘకాలిక వృద్ధిని సాధించవచ్చు. ●

# విద్యాసంస్థల్లో ఎన్నికలు ఒక చారిత్రక అవసరం

నాదెండ్ల శ్రీనివాస్


విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల రాజకీయాలు చారిత్రక అవసరమని జనవరి12న సిఎం రేవంత్ రెడ్డి ఓ సభలో మాట్లాడారు. ప్రస్తుత రాజకీయాల్లో సైద్దాంతిక భావజాలం ఉన్నవారు లేకపోవడం వల్లే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని, విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంత పరంగా రాణించిన వారుంటే ప్రజాప్రతినిధులుగా అధికారంలో ఉన్నా, లేకపోయినా నమ్మిన సిద్ధాంతంకోసం దశాబ్దాలపాటు జీవితాలను త్యాగం చేస్తారని, ప్రజా సమస్యలపై విద్యార్థి సంఘాలు పోరాటాలు చేయడం వల్లనే చైతన్యం వస్తుందని, దాని ద్వారానే ఆయా సమస్యలు, పరిష్కారమవుతాయంటూ మాట్లాడారు. ఇదొక ఆహ్వానించదగ్గ పరిణామమే. అయితే ఇవి కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా ఆచరణలో అమలయ్యే విధంగా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మనం ఆశిద్దాం. సుప్రీంకోర్టు 2005 డిసెంబర్ 2న ఇచ్చిన ఆదేశాల ప్రకారం కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ కేంద్ర మాజీ ముఖ్య ఎన్నికల అధికారి జేఎం లింగ్డో అధ్యక్షతన ఒక కమిటీ వేసింది. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో, విద్యార్థుల యూనియన్ ఎలక్షన్లను సమీక్షి ంచి తగిన సూచనలు చేయాలని కమిటీని నియమించింది. కమిటీ 2006 మే 26న రిపోర్ట్ ను సమర్పించింది. అదే ఏడాది సెప్టెంబర్ 22నసుప్రీంకోర్టు కమిటీ ప్రతిపాదించిన రిపోర్టును అమలు చేయాలని యూని వర్సిటీలకు, కాలేజీలకు సూచించింది. విద్యార్థి ఎన్నికల నిర్వహణకు సంబంధించి కమిటీ చాలా సూచనలు చేసింది. విద్యాసంవత్సరం మొదలైన 6నుంచి 8వారాల మధ్యలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. ఈ ప్రక్రియ మొత్తం 10రోజుల వ్యవధి మించకుండా పూర్తిచేయాలి. దేశంలో ఉన్న యూనివర్సిటీల్లో విద్యార్థి ఎన్నికలు నిర్వహించడానికి శాంతి, స్వేచ్ఛాయుతమైన వాతావరణం ఏర్పాటు చేయాలి. పరిస్థితులు ప్రతికూలంగా ఉంటే ఆయా వర్సిటీల్లో నామినేషన్ పద్ధతిలో విద్యార్థి ప్రతినిధులను ఎన్నుకోవాలి. ఐదు సంవత్సరాల తర్వాత నామినేషన్ పద్ధతి నుంచి నిర్మాణాత్మకమైన ఎన్నికల విధానానికి రావాలి. అంటే పార్లమెంటరీ తరహాలో పరోక్షంగా లేదా అధ్యక్ష తరహాలో ప్రత్యక్షంగా లేదా రెండు కలిపిన ఎన్నికల విధానం అనుసరించాలి. విద్యార్థి సంఘాల్లో ప్రతినిధులుగా రెగ్యులర్ విద్యార్థులు మాత్రమే ఉండాలి. విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండాపని చేయాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2006లో జేఎంలింగ్డో కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం ఐదేండ్లు నామినేషన్ పద్ధతిలో విద్యార్థి నాయకులను ఎన్నుకుని, ఆ తర్వాత విద్యార్థి యూనియన్ ఎలక్షన్స్ నిర్వ హించాలి. కానీ కోర్టు ఆదేశించి 17ఏండ్లు గడచినా మన తెలంగాణతో సహాచాలా రాష్ట్రాల్లో అది ఆచరణలోకి రాలేదు. కేంద్ర విశ్వవిద్యాలయాలైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, రాష్ట్రస్థాయిలో కేరళ, పశ్చిమ బెంగాల్,



అస్సాం, రాజస్థాన్, పంజాబ్ తదితర వర్సిటీల్లో కొన్నిచోట్ల మాత్రమే విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మిగిలిన రాష్ట్రాల్లో ఇప్పటివరకు విద్యార్థి సంఘాల ఎన్నికలకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనివల్ల విద్యార్థుల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం లేకుండాపోతుంది. విద్యలో కాషాయికరణ, ప్రైవేటీకరణ, ఫీజుల దోపిడీ, ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, నిరుద్యోగం, కులం, మతం, ప్రాంతాల పేరుతో విద్వేషాలు సృష్టించడం ఇలా విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసే అనేక వైపరీత్యాలు జరుగుతున్నా విద్యార్థులు కనీసం వారి హక్కుల కోసం గళంఎత్తలేని అచేతన స్థితిలో ఉంటున్నారు. దీనివల్ల ప్రశ్నించే తత్వం తగ్గిపోతోంది. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకొని సంఘ విద్రోహశక్తులపై చదువుతూ పోరాటం, చదువుకై పోరాటం చేసేవాడే విద్యార్థి. అలాంటి విద్యా ర్థుల నిస్వార్థపు ఆలోచనలు, చర్యలు దేశ నిర్మాణానికి, ప్రగతికి దోహదంచేస్తాయి. ఇలా యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాల నేతలుగా ఎదిగిన అనేకమంది నేడు దేశంకోసం, ప్రజలకోసం నిర్విరామంగా అలుపెరుగని పోరాటాలు నిర్వ హిస్తున్నారు. ఇలా నిస్వార్థంగా పనిచేసేందుకు ఒక్క వామ పక్షాలు తప్ప మిగతా రాజకీయాల్లోకి వచ్చే నాయకులు తగ్గిపోతున్నారు. విద్యార్థి సంఘాల ఎన్నికలు జరిగిన కాలంలో విద్యావ్యవస్థను పరిశీలిస్తే నాయకులు, విద్యార్థులంద రూ సామాజిక స్పృహతో చైతన్యంగా ఉండేవారు. అందు వల్లనే ప్రాథమిక పాఠశాల నుండి యూనివర్సిటీల దాకా విద్యార్థి, టీచర్ నిష్పత్తి ప్రకారం నిరంతరం అధ్యాపకుల నియామకాలు జరిగాయి. నాణ్యమైన విద్యాబోధనడిమాండ్ చేయడంతోపాటు కాలేజీ, హాస్టల్ ఫీజులు సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వంతో పోరాటాలు చేసేవారు. అంతేకాకుండా ప్రశ్నించేతత్వం ప్రతి విద్యార్థిలో ఉండడంతో విద్యాసంస్థలు కూడా బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేసేవి. ఒక్క విద్యాసంస్థలకే పరిమితం కాకుండా సామాజిక ఉద్యమాల్లో కూడా విద్యార్థులు కీలకపాత్ర పోషించారు. ఉదాహరణకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంకోసం రాజకీయ పార్టీల పోరాటం కంటే విద్యార్థులు ముందుండి వీరోచితంగా ఉద్యమించడంవల్లనే రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంది. ఈ పోరాటాలు సమాజం పట్ల విద్యార్థి నాయకులకు, విద్యార్థులకు ఉన్న నిబద్ధతను తెలియజేస్తాయి. దేశంలో ప్రస్తుతం విద్య, ఉపాధి రంగాల్లో రాజకీయ ప్రభావం లేని వ్యవస్థ అంటూలేదు. ప్రస్తుతం చాలామంది రాజకీయ నాయకులు వారు పదవుల్లో ఉండగానే మరో పక్క వారి వారసులను రాజకీయ రంగప్రవేశం చేయించి, భవిష్యత్ తరాలపై రాజకీయ నాయకులుగా బలవంతంగా రుద్దుతున్నారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఇదే తరహా రాజకీయం నేడు నడుస్తున్నది. ఈ పోకడలను మనం ప్రోత్సాహించినా, కొనసాగించినా ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారి, ఫాసిజం వైపు దారితీసే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి ప్రజాస్వామ వాదులు, రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల్లో ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. ●

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభమేళా

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల వర్గాలప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ప్రపంచ దేశాలప్రజలు ప్రయాగరాజ్‌కు వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. కుంభ మేళాకు పెద్దసంఖ్యలో వస్తున్న యువతను అభినందించారు. దేశంలోని యువత తమ ఆచార సాంప్రదా యాలను తెలుసుకున్నపుడే మన మూలాలు బలపడతాయన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచదేశాలనుంచి వస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని చెప్పారు. మహాకుంభ్‌మేళా అన్ని ప్రాంతాలు, అన్నివర్గాలప్రజలను ఒకేవేదికపైకి తీసుకువచ్చిందని తెలిపారు. మనసులో మాట పేరుతో ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడారు. అయితే ఈనెలలో చివరి ఆదివారం అయిన జనవరి 26న గణతంత్రదినోత్సవం కావడంతో మూడో ఆదివారం మన్‌కీబాత్ 118వ ఎపిసోడ్‌ను ప్రసారం చేసారు. ఈ గణతంత్ర దినోత్సవం చాలా ప్రత్యేకమైనదని, ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలుపూర్తవుతుందని మన పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగపరిషత్‌లోని గొప్ప వ్యక్తులందరికీ తలవంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి పటిష్టంచేస్తోందని ప్రధాని కొనియాడారు. ప్రజాశక్తిని బలోపేతంచేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ నిష్పక్షపాతంగా పోలింగ్‌ప్రక్రియ నిర్వహిస్తుందన్నారు. యువత స్టార్టప్ సంస్థల వైపు ఎక్కువ ఆకర్షితులవుతున్నారని ప్రధాని మోడీ అన్నారు. దీనితో స్టార్టప్ ఇండియా రూపు దిద్దుకుంటున్నదని సమాజంలో పరిస్థితులు మారిపోతున్నాయని అన్నారు. దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని దేశాభి వృద్ధిలో మహిళలు కీలకపాత్రపోషిస్తున్నారని వెల్లడించారు. నేటి ఆధునిక భారత్‌యువత తమ అభి వృద్ధిగురించి మాత్రమే కాకుండా సమాజ అభి వృద్ధికి కూడా కృషిచేస్తుందని వెల్లడించారు. దీపక్ నబం అనే వ్యక్తి తాను స్థాపించిన స్టార్టప్ సంస్థ ద్వారా నిరాశ్రయులకు సాయంచేస్తున్నాడని ప్రశంసించారు. ఈనెల 25వ తేదీ జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఎన్నికల సంఘం ఎన్నికలప్రక్రి యను ఎప్పటికప్పుడు ఆధునీకరించి పటిష్టం చేస్తున్నదన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ నిష్పక్షపాతంగా పోలింగ్‌ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అయోధ్య రామ మందిరం వార్షికోత్సవంపై మాట్లాడిన మోడీ ఇది ఎంతో పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు.



# అమలులోకి 'గాజా' శాంతి ఒప్పందం..

## చివరి వరకు ఇజ్రాయెల్ దాడులు!

**జెరూసలేం, జనవరి 19:** గాజాలో ఎట్టకేలకు కాల్పులు విరమణ ఒప్పందం అమలులోకి వచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకే ఇది అమలులోకి రావాల్సి ఉండగా దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. హమాస్ నుంచి ఇజ్రాయెలీ బందీల జాబితా విడుదలలో జాప్యం కావడంతో తొలుత శాంతి ఒప్పందం అమలుపై సందిగ్ధత నెలకొంది. చివరకు ముగ్గురు బందీల వివరాలను హమాస్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం అమలుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ ముగ్గురు బందీలు నేడు విడుదల కానున్నట్లు తెలుస్తోంది. 15 నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇజ్రాయెల్-హమాస్‌లు ఇటీవల ఓ అంగీకారానికి వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. హమాస్ చెర నుంచి విడుదల కావాల్సిన బందీల జాబితా అందేవరకు ఒప్పందం అమలుకు ముందుకొచ్చే ప్రసక్తే లేదని నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సేనలు గాజాపై దాడులు చేసినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందగా 25 మంది గాయపడినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో బందీల వివరాలు అందజేయడంలో ఆలస్యమైందని హమాస్ చెప్పింది. ఎట్టకేలకు వివరాలు వెల్లడించడంతో కాల్పుల విరమణ అమలుకు మార్గం సుగమమైంది.



## సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా జ్ఞానేంద్ర ప్రతాప్‌సింగ్

**గువాహతి, జనవరి 19:** అస్సాం పోలీస్ చీఫ్ జ్ఞానేంద్రప్రతాప్‌సింగ్‌ను కేంద్ర రిజర్వుపోలీస్ దళం సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా కేంద్రం నియమించింది. కేంద్ర వ్యక్తిత్వ మానవవనరులశాఖ ఈమేరకు నోటిఫికేషన్ జారీచేసింది. 1991 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన సింగ్ అస్సాం మేఘాలయ కేడర్‌కు చెందినవారు. కేబినెట్ నియామకాల కమిటీ సింగ్ సిఆర్‌పిఎఫ్‌డిజి నియామకాన్ని ఆమోదించింది. ఆయన 2027 నవంబరు 30వరకూ ఈ పోస్టులో కొనసాగుతారు. సీనియర్ ఐపిఎస్ అధికారి విటుల్ కుమార్ ఇప్పటివరకూ ఇన్ ఛార్జిగా కొనసాగుతున్నారు. అప్పటిసిఆర్‌పిఎఫ్ డిజి అనిశ్ దయాల్‌సింగ్ డిసెంబరు 31వ తేదీ పదవీ విరమణ చేయడంతో అప్పటినుంచి వితుల్‌కుమార్ ఇన్‌ఛార్జిగానే కొనసాగుతున్నారు.

# రైతునేతలతో చర్చలకు ప్రభుత్వప్రతినిధుల ఆహ్వానం

### ఫిబ్రవరి 14న చండీఘర్‌లో చర్చలు

### వైద్యచికిత్సలకు అంగీకరించిన రైతునేత దల్లేవాల్

### నిరవధిక దీక్షలు ఉపసంహరించుకున్న 121 మంది రైతులు



**న్యూఢిల్లీ, జనవరి 19:** పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరివద్ద రైతు నాయకుడు జగ్‌జీత్ సింగ్ దల్లేవాల్ వైద్యచికిత్సకు అంగీకరించిన నేపథ్యంలో వైద్యులు ఆయనకు ముందుగా నిస్సత్తువను తొలగించేందుకు సెలైన్ ఎక్కిస్తున్నారు. అయితే దల్లేవాల్‌కు మద్దతుగా ఆదివారంనుంచి 121 మంది రైతులు ఖనౌరి నిరసన కేంద్రం వద్దనే దల్లేవాల్‌కు సంఘీభావంగా ఆమరణదీక్షను చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే దల్లేవాల్ వైద్య చికిత్స తీసుకునేందుకు అంగీకరించడంతో వారు తమ నిరవధిక దీక్షను ఆదివారంనుంచే ఉపసంహరించుకున్నారు. 70 ఏళ్ల దల్లేవాల్ గడచిన రెండు నెలలుగా ఆమరణదీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి నేటివరకూ ఆయన చికిత్సలకు అంగీకరించలేదు. ముందుగా ప్రభుత్వం ఇచ్చిన డిమాండ్లను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఆతర్వాతనే తాను వైద్యసాయం పొందుతానని తెగేసి చెప్పడంతో అటు కేంద్రం, ఇటు పంజాబ్ రాష్ట్రాలమధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. వచ్చేనెల 14వ తేదీ రైతుల డిమాండ్లపై చర్చించేందుకు కేంద్రం ఆహ్వానించడంతో దల్లేవాల్ తన దీక్షను కొంతమేర సడలించుకున్నారు. రోజురోజుకూ దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుండటం, ప్రభుత్వం కూడా రైతుల డిమాండ్లను పట్టించుకోకపోవడంతో 121 మంది రైతులు ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఇపుడు దల్లేవాల్ చికిత్సకు అంగీకరించడంతో 121 మంది రైతులు పండ్లరసం సేవించి తమ దీక్షను విరమించారు. డిఐజి మన్‌దీప్‌సింగ్ సిద్ధు, పాటియాలా సీనియర్ సూపరింటెండెంట్ నానక్‌సింగ్‌ల సమక్షంలో వారు దీక్షలు విరమించారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి ప్రతినిధిబృందం వ్యవసాయ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రియారంజన్ ఆధ్వర్యంలోరైతు నాయకుడు దల్లేవాల్ ఇతర రైతు ప్రతినిదులను కలిసి చర్చలుజరిపారు. సంయుక్త కిసాన్‌మోర్చా కిసాన్‌మజ్దూర్‌మోర్చానేతలతో ముందురోజు వారిని సంప్రదించి ప్రభుత్వంతో చర్చలకు ఆహ్వానించారు. చండీఘర్‌లో వచ్చేనెల 14వ తేదీ చర్చలు పునఃప్రారంభం అవుతాయని రైతు నేతలు ఈసందర్భంగా ప్రకటించారు. ప్రభుత్వం నుంచి ఈ ప్రకటన రావడంతో దల్లేవాల్ వైద్య చికిత్సలకు అంగీకరించారు. ఇంట్రావీనస్‌డ్రిప్‌తో ఆయనకు వైద్యులు చికిత్సలు ప్రారంభించారు. అయితే రైతు పంటలకు కనీసమద్దతుధర చట్టబద్ధం చేసేంతవరకూ దల్లేవాల్ తన దీక్షను విరమించరని రైతునేతలు స్పష్టం చేసారు.

# తప్పుచేస్తే కొడుకునైనా శిక్షించాల్సిందే..!

## నా కుమారుడు సంజయ్ శిక్షార్హుడే

## ఆర్జీకర్ ఆసుపత్రి కేసులో నిందితుడి తల్లి మీడియాకు వెల్లడి



**కోల్‌కత్తా, జనవరి 19:** ఆర్జీకర్ ఆసుపత్రి పిజి వైద్యవిద్యార్థినిపై హత్యాచారంకేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌ను కోల్‌కత్తా కోర్టు దోషిగా నిర్ధారించిన క్రమంలో ఆమె తల్లి స్పందించింది. తన కొడుకు తప్పుచేస్తే కచ్చితంగా తగిన శిక్ష విధించాలని పేర్కొన్నారు. తన కుమారుడు చేసిన తప్పును ఓ మహిళగా ఎప్పటికీ క్షమించనని ఆగ్రహం వ్యక్తం చేసారు. తనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని వైద్యురాలు పడిన బాధను నరకాన్ని అర్థం చేసుకోగలనని ఆవేదన వ్యక్తం చేసారు. నాకొడుకు చనిపోతే నేను ఏడుస్తానేమో కానీ ఓ యువతి పట్ల ప్రవర్తించిన తీరుకు సంజయ్‌కు జీవించే హక్కులేదని, ఆతడికి మరణశిక్ష విధించినా మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. వైద్యురాలు నాకు కూతురితో సమానం. కుమార్తెకు ఇటువంటి పరిస్థితి వస్తే ఏతల్లీ ఊరుకోదని ఆమె అన్నారు. ఈకేసుపై సుప్రీంకోర్టుకు వెళతారా అన్న ప్రశ్నపై సంజయ్‌సోదరి మాట్లాడుతూ ఆ ఉద్దేశ్యం తమకు లేదని తెలిపారు. అతడు ఇలాంటి దారుణానికి ఒడిగడతాడని తమెప్పుడూ అనుకోలేదన్నారు. అయితే నేరం జరిగిన ప్రాంతంలో సంజయ్‌తోపాటు మరికొంతమంది ఉన్నట్లు వివరాలు వస్తున్నాయని ఈ విషయమై సిబిఐ పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి తగిన శిక్ష విధించాలని కోరారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈకేసులో ముద్దాయికి ఎంతకాలం శిక్ష విదించబోయేది సోమవారం ప్రకటిస్తామని కోల్‌కత్తాలోని సీల్దా అదనపు జిల్లా సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్ ప్రకటించారు. 31 యేళ్ల వైద్యురాలి మృతదేహాన్ని గత ఏడాది ఆగస్టు 10న ఆసుపత్రి సమావేశ గదిలో గుర్తించిన సంగతి తెలిసిందే. ఘటన జరిగిన 162 రోజుల తర్వాత ఈకేసులో తీర్పువచ్చింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు స్థలాలిస్తే ఇళ్లు కట్టిస్తాం

## ప్రధాని మోడీకి కేజ్రీవాల్ మరోలేఖ



**న్యూఢిల్లీ, జనవరి 19:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు మరింత సమీపిస్తున్న కొద్దీ ఆప్ జాతీయ కన్వీనర్ మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ప్రధాని మోడీకి లేఖాస్త్రాలను మరిన్ని సంధిస్తున్నారు. ఇప్పటికే రెండుమూడు లేఖలు సంధించిన కేజ్రీవాల్ తాజాగా మరో లేఖను రాసారు. ఢిల్లీలోప్రభుత్వ ఉద్యోగులందరికీ నివాసాలు ఏర్పాటుచేయాలన్న డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. ఇందుకోసం ఒక స్కీమ్ తీసుకొచ్చి ఆ స్కీంద్వారా వారికి ఇఎంఐల రూపంలో నగదు చెల్లించే అవకాశం ఇవ్వాలన్నారు. ఆదివారం ఆయన మీడియాతోమాట్లాడుతూ ఢిల్లీప్రభుత్వానికి భూములు ఇవ్వండి. ప్రభుత్వ ఉద్యోగులు ఇళ్లునిర్మించుకోడానికి ఈభూమిని పంపిణీ చేద్దాం. రాజ్యాంగంప్రకారం దేశ జాతీయ రాజధాని ఢిల్లీలో భూపంపిణీ చేసే అధికారం అక్కడి రాష్ట్రప్రభుత్వానికి లేదు. ఈ అంశం కేంద్రపరిధిలో ఉంది. అందుకే ప్రధానిమోడీకి లేఖ రాసానని అన్నారు. ఢిల్లీలోని పారిశుధ్య కార్మికులు గురించి కూడా లేఖలో మోడీకి వివరించామని కేజ్రీవాల్ తెలిపారు. ఎన్డీఎంసి, ఎంసిడిల్లోపనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నివాసం ఏర్పాటు ఎంతో అవసరమని వారికి రాయితీలు కల్పించి తక్కువ రేట్లకు భూమిని ఇస్తే వారు గృహాలు ఏర్పాటుచేసుకుంటారని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వీరిది కీలకపాత్రఅని వారు నగరానికి బ్యాక్‌బోన్ వంటి వారన్నారు. భూమికోసం వీరుతీసుకున్న రుణాన్ని నెలవారీ పద్దతుల్లో తిరిగి చెల్లించే విధంగా స్కీం తీసుకురావాలని కేంద్రాన్ని కోరారు. వారు ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన వాటిల్లో నివసిస్తున్నారని అవి తాత్కాలికమేనని రిటైర్మెంట్ అయిన తర్వాత వారు ఆ గృహాలను వదిలేయాల్సిన పరిస్థితి ఉందని, శానిటేషన్ కార్మికులు వేరే ఇళ్లు కొనుక్కోవాలన్నా ఢిల్లీ వంటి మహానగరంలో అద్దెకు ఉండాలన్నా అదిభరించలేనంతగా ఉంది. అలా కాకుండా వారికి భూమిని ప్రభుత్వమే ఇచ్చి ప్రోత్సాహం ఇస్తే వారికి ఎ ంతోమేలుచేసిన వారిగా మిగిలిపోతామని లేఖలో అన్నారు. ఇటీవలే ఢిల్లీలో నివసిస్తున్న జాట్స్ కులస్తులను ఓబిసిలో చేర్చాలనే డిమాండ్‌తోప్రధానిమోడీకి లేఖరాసారు. ఓబిసిలో చేర్చడంవల్ల రాజస్థాన్ నుంచి వచ్చే జాట్స్ ఢిల్లీయూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందడంతోపాటు ఎయిమ్స్‌లోకూడా ఉద్యోగాలు పొందవచ్చన్నారు. అన్ని కేంద్ర ప్రభుత్వసంస్థల్లో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఢిల్లీలో వచ్చేనెల ఐదో తేదీ జరిగే ఎన్నికలకు సంబంధించి బిజెపి, కాంగ్రెస్, ఆప్ పార్టీలు పోటాపోటీప్రచారాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే ముందురోజు తమ అధినేత కాన్వాయ్‌పై రాళ్లదాడిజరిగిందంటూ ఆప్ కేడర్ పెద్దఎత్తున నిరసనలకు దిగింది. రెండు పర్యాయాలు గెలిచిన ఆప్ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్‌సాధించేదిశగా వెళుతోంది. ఇదిలా ఉంటే బిజెపి, కాంగ్రెస్‌లు ఢిల్లీలో తమ పూర్వ వైభవాన్ని మళ్లీ తిరిగి తీసుకురావాలన్న పట్టుదలతో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నాయి.



## నైజీరియాలో పేలిన పెట్రోల్ ట్యాంకర్

# 77 మంది ప్రాణాలు బుగ్గిపాలు

**అబుజా, జనవరి 19:** పశ్చిమ ఆఫ్రికా దేశం నైజీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ పేలడంతో 77 మంది మరణించారు. సెంట్రల్ నైజీరియాలోని నైజర్‌లో ఉన్న సులేజా ప్రాంతంలో కొంతమంది ఓ ట్యాంకర్ నుంచి మరో ట్యాంకర్‌లోకి జనరేటర్ ఉపయోగించి పెట్రోల్ పంపు చేస్తుండగా పేలుడు సంభవించింది. దీంతో పెట్రోల్‌ను పంప్ చేస్తున్న వారితోపాటు చుట్టుపక్కల పదుల మీటర్ల దూరంలో ఉన్న వారు కూడా మరణించినట్లు నైజీరియా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ తెలిపింది. ఈ ప్రమాదంలో మరో 25 మంది గాయపడ్డారని పేర్కొంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. మృతుల్లో చాలామంది గుర్తించలేనంతగా కాలిపోయారని తెలిపింది. సరకు రవాణాకు సరైన రైల్వే వ్యవస్థ లేకపోవడంతో నైజీరియాలో ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. రెండువారాల క్రితం డెల్టా స్టేట్‌లో ఫ్యూయల్ ట్యాంకర్ కోసం జరిగిన అల్లర్లలో ఐదుగురు మరణించారు. అదేవిధంగా గత యేడాది అక్టోబరులో పైప్‌లైన్ల నుంచి లీకవుతున్న పెట్రోల్‌ను పట్టుకోవడానికి జనాలు ఎగబడటంతో జరిగిన పేలుళ్లలో సుమారు 153మంది మృతిచెందారు. నైజీరియాలో ఆర్థిక పరిస్థితులు అంతకంతకూ దిగజారడంతో గత 18 నెలల్లో చమురు ధరలు 400 శాతం పెరిగాయి.



# రాహుల్‌పై గువాహతిలో కేసు నమోదు

**పాట్నా, జనవరి 19:** రాజ్యాంగపరిరక్షణకు కాంగ్రెస్‌పార్టీ దేశంతోనూ పోరాడుతోందని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయనపై అస్సాంలోని గువాహతి పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. మోన్‌జిత్ చాటియా అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేసారు. రాహుల్ వాక్‌స్వాతంత్ర్య పరిమితులను దాటారని అవిజాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పుకలిగిస్తాయని చాటియా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు అశాంతి తోపాటు వేర్పాటువాద భావాలుకలిగిన వారిని రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత రాహుల్‌కు ఉందని కానీ ఆయన అందుకు బలుదుగా అబద్దాలు వ్యాప్తిచేసి దేశ ఐక్యతను సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నారని చాటియా ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయాన్ని ఇటీవలేప్రారంభించారు. ఈ కార్యక్రమంలోనే రాహుల్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి భారత్ దేశంపైనా కూడా రాజ్యాంగపరిరక్షణకు పోరాడుతున్నామని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను పలువురు కేంద్ర మంత్రులు తప్పుపట్టారు. కాంగ్రెస్ అసలు రూపం ఈవ్యాఖ్యలతో బయటకు వచ్చిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు మంత్రి జగ్‌ప్రకాష్ నడ్డా అన్నారు.

# జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలకు అందుబాటులోకి రైలుసేవలు



**రాంచీ, జనవరి 19:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు దాటాక తొలిసారిగా జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలుమార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాంచీ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్టు కోసం ప్రాథమిక సర్వే నివేదికను పూర్తి చేసినట్లు తెలిపింది. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను రైల్వే బోర్డుకు పంపినట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం ఉన్న రాంచీ-లోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి, సిమ్డేగా జిల్లాలను అనుసంధానిస్తారు. అలాగే రాంచీ-హజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను కలుపుతారు. జార్ఖండ్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టు సర్వేను పూర్తి చేసింది. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కి.మీ., గుమ్లా నుంచి సిమ్డేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు. మరోవైపు ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్లు, ఇతర ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌ను గత యేడాది ఆగస్టులో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. రూ. 6,500 కోట్ల వ్యయంతో చేపట్టే మూడు రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

# సైఫ్ ఆలీఖాన్‌పై దాడి నిందితుడు అరెస్టు



## మహ్మద్ షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్‌గా పోలీసులు గుర్తింపు

**ముంబయి,జనవరి 19:** బాలీవుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడిని శనివారం అర్ధరాత్రి దాటాక పోలీసులు థాణెలో అరెస్టు చేసారు. ఆదివారం ఉదయం డిసిపి దీక్షిత్ మీడియా సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. ఈనెల 16వ తేదీ తెల్లవారు జామున 2 గంటలకు సైఫ్ ఆలీఖాన్‌పై దాడి జరిగింది. ఎఫ్ఐఆర్ నమోదుచేసాం. 30 ఏళ్ల మహ్మద్ షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్ అనే వ్యక్తిని నిందితుడిగా గుర్తించాం. ఆతడిని అరెస్టుచేసాం. దొంగతనంచేయాలనే ఉద్దేశ్యంతోనే ఆతడు సైఫ్ నివాసంలోకి వెళ్లాడని డిసిపి తెలిపారు. ఆతడిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిస్తే ఐదురోజుల పోలీస్ కస్టడీకి ఇచ్చారు. ఆతడు బంగ్లాదేశీ యుడని గుర్తించినట్లు తెలిపారు. నిందితుడు అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించాడు. భారత్ వచ్చాక విజయ్‌దాస్‌గా పేరు మార్చుకుని ఆరునెలల క్రితం ముంబయి వచ్చాడని, భారతీయుడని చెప్పడానికి ఆతడివద్ద సరైన ఆధారాలు లేవన్నారు. బాంద్రాలోని సైఫ్‌నివాసంలో 16వ తేదీ తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ సంఘటన జరిగింది. సైఫ్ ఆతడి కుటుంబసభ్యులు నిద్రలో ఉండగా దుండగుడు సైఫ్ చిన్న కుమారుడు జేహ్ గదిలోకి వెళ్లాడని, దుం డగుడిని చూసిన జేహ్ కేర్‌టేకర్ కేకలువేయగా సైఫ్ అక్కడికి చేరుకున్న సమయంలోనే పెను గులాట జరిగిందని, ఈక్రమంలో సైఫ్ గాయ పడ్డాడని పోలీసులు తెలిపారు. ఆరుచోట్ల కత్తి పోట్లుఉన్నాయని, హుటాహుటిన లీలావతి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన క్షేమంగా ఉన్నారని వైద్యులు ప్రకటించారు. ఐసియునుంచి ప్రత్యేక గదికి మార్చారని, ప్రస్తుతం సైఫ్ ఆలీఖాన్ లీలావతి ఆసుపత్రిలోనే ఉన్నట్లు తెలిపారు. దాడిఘటనపై కేసునమోదుచేసుకున్న ముంబయి పోలీసులు సుమారు 30బృందాలుగా ఏర్పడి 70 గంటల పాటు అనేక వ్యయప్రయాసలకోర్చి ఎట్టకేలకు నిందితుడిని థాణెలో అరెస్టు చేసారు. ఈకేసులో పోలీసులు అనేక గంటల సీసీటివిఫుటేజిని కూడా పరిశీలించారు. అంధేరిలోని డిఎన్‌నగర్‌లో నిందితుడు తచ్చాడుతున్నట్లు పోలీసులు సిసిటివిలో గుర్తించారు. నిందితుడు బైక్‌నుంచి దిగుతుండటం కనిపించింది. టూవీలర్‌నెంబరు ఆధారంగా ముందు గాలించారు. స్థానిక ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్స్ ప్రకారం వొర్లిలోని కోలివాడలో ఒక అద్దె ఇంటిని కూడా తనిఖీ చేసారు. నిందితుడు మరో ముగ్గురుతో కలిసి నివసిస్తున్నట్లు తేలింది. పోలీస్ టీమ్ ఆతడు నివసించేగదికి వెళ్లి అకనకడి ప్రజలను ప్రశ్నించారు. దీనితో ఆతడిపేరు, సమాచారం కొంత రాబట్టారు. అలాగే పోలీ సులు ఆతడి ఫోన్‌నంబరు కూడా తీసుకుని ఆతని ఫోన్ లొకేషన్‌ను ట్రాక్ చేసారు. ఇదిలా ఉండగా ముంబయి కోర్టు నగర పోలీసులకు నిం దితుడిని ఐదురోజుల పోలీస్ కస్టడీకి అనుమ తించింది. అరెస్టుచేసిన వెంటనే ఆతడిని కోర్టులో హాజరుపరిచారు. 14రోజులు కస్టడీకావాలని కోరిన పోలీసులకు న్యాయమూర్తి ఐదురోజులకు అనుమతించారు. పబ్లిక్‌ప్రాసిక్యూటర్ మాట్లా డుతూ బాంద్రా ప్రాంతంలో అనేకమంది సెలబ్రిటీలు ఉన్నారని, నిందితుడు సైఫ్ ఇంట్లోకి వచ్చా డని ప్లాన్‌ప్రకారమే కొనసాగినట్లు తెలిపారు. నిందితుడి తరపున దినేష్‌ప్రజాపతి న్యాయవాది వచ్చారు. తమ క్లయింటు నుంచి రికవరీ చేసిందేమీలేదని, ఎలాంటి డాక్యుమెంట్లు కూడా నివేదించలేదని, ఆతడు బంగ్లాదేశీ అని చెప్పడానికి సరైనా ఆధారాలు చూపించలేకపోయారని ప్రజాపతి కోర్టుకు తెలిపారు.



# డిఎంకెలో చేరిన నటుడు సత్యరాజ్ కుమార్తె

**చెన్నై, జనవరి 19:** బహుభాషా నటుడు సత్యరాజ్‌కుమారెనత దివ్యసత్యరాజ్ డిఎంకెలో చేరారు. తమిళనాడు ముఖ్యమంత్రి డిఎంకె చీఫ్ ఎంకె స్టాలిన్ సమక్షంలో ఆదివారం ఆమె డిఎంకెపార్టీలోచేరారు. పోషకాహార నిపుణురాలయిన దివ్యసత్యరాజ్ డిఎంకేలో చేరిన అంశాన్ని ఆపార్టీ ఎక్స్‌వేదికగా ప్రకటించింది. డిఎంకె ఎంపి టిఆర్‌బాలు పార్టీ నేతలు కెఎన్‌నెహ్రూ, పికె శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. 2019లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆమె స్టాలిన్‌ను కలిసిన సమయంలో డిఎంకెలో చేరుతున్నట్లు పెద్ద ఎత్తున ఊహాగానాలు వచ్చాయి అయితే కేవలం మర్యాదపూర్వకంగా మాత్రమే కలిసానని ఇరుకుటుంబాల మధ్య సన్నిహిత సంబం ధాలున్నట్లు అప్పట్లో ఆమె వివరణ ఇచ్చారు. తాజాగా డిఎంకెలో చేరిన సందర్భంగా దివ్య మాట్లాడుతూ ప్రజలకు సేవచేయాలనేది తన కల అన్నారు. చిన్ననాటినుంచే డిఎంకె విధానాలను ఇష్టపడినట్లు చెప్పారు. ఆపార్టీలో చేరడానికి అనేక కారణాలున్నాయన్న ఆమె తానొక పోషకాహార నిపుణురాలినని, డిఎంకే ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న పార్టీ అని అన్నారు. అందుకే రాష్ట్రంలో అల్పాహార కార్యక్రమాన్ని సైతం ప్రారంభించిందని తెలిపారు. మహిళలను అన్ని మతాలను గౌరవించే పార్టీ డిఎంకె అని అన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# అమిత్ షాకు ఘన స్వాగతం పలికిన మంత్రి పార్థసారథి.



**ఆగిరపల్లి:జనవరి 19 ప్రభాతవార్త :**
కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ఘన స్వాగతం పలికారు .కేంద్ర మంత్రి అమిత్ షా , జిల్లా పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి ఒక సామాన్య కార్యకర్తలా ఇటు కార్యకర్తలను అటు నాయకులు,మహిళలు,యువతతో కలిసి సుమారు 10 వేల మందితో అమిత్ షాకురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పూల వర్షంతో అటు ఘన స్వాగతం పలికిన మంత్రి కొలుసు పార్థసారధి స్వాగతం పలకటం జరిగింది. మంత్రివర్యులు ఒక సామాన్య కార్యకర్తలా కేంద్ర మంత్రి పర్యటనకు వచ్చే దారి మార్గంలో నడుచుకుంటూ పోలీసు యంత్రాంగానికి పార్టీ నాయకులు కార్యకర్తలకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఆగిరిపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో కూటమి నాయకులు బయలుదేరి వెళ్లారు.



డిఎన్ఆర్ కాలేజీ అసోసియేషన్ సెక్రటరీ కరస్పాండెంట్, టిడిపి మాజీ కన్వీనర్ గాదిరాజు సత్యనారాయణ( బాబు) తండ్రి గాదిరాజు సోమరాజు భౌతిక కాయానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి, జగదీశ్ మెరైన్స్ వ్యవస్థాపకులు తోట స త్యనారాయణ,రాష్ట్ర టిడిపి కోశాధికారి మెంటే పార్థసారథి, టిడిపి నాయకులు. ప్రభాతవార్త భీమవరం

# కుంటుపడిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు

## ఎన్డీఏ ప్రభుత్వంలో వేగవంతం

**- అయిదు చిన్న లంక గ్రామాల్లో రూ 1 కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం.**
**-రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు రామానాయుడు ...**



**యలమంచిలి: నరసాపురం ప్రభాతవార్త :**
గత ప్రభుత్వంలో కుంటుపడిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఎన్డీఏ ప్రభుత్వంలో రైలు పట్టాలెక్కించి వేగవంతం చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఆదివారం యలమంచిలి మండలం చింతదిబ్బ,ఇలపకుర్రు, అబ్బిరాజుపాలెం,లక్ష్మీపాలెం,యలమంచిలి లంక గ్రామాల్లో రూ 1 కోటి 50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శ్రీకారం చుట్టారు.మంత్రి రామానాయుడు స్వయంగా మోటరు సైకిల్ నడుపుతూ ప్రజలకు అభివాదాలు చేసు కుంటూ, యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి,మంత్రి అంజలి ఘటించారు. గ్రామాలలో ప్రజలు అడుగడుగునా మంత్రికి ఘన స్వాగతం పలికారు.మంగళ హారతులను ఇచ్చి నుదుటన కుంకుమ తిలకందిద్ది మంత్రి రామానాయుడుకి మహిళలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు ప్లాంటును గత ప్రభుత్వంలో ప్రైవేటీకరణ పరమైతే, నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రైవేటు పరం కాకుండా కాపాడిన ఘనత చంద్రబాబుది అని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ జరగకుండా ఆనాడు వాజపాయ్ హయాంలో రూ 4500 కోట్లు, నేడు నరేంద్ర మోడీ ద్వారా రూ 13 వేల కోట్లు నిధులు తెచ్చి చంద్రబాబు కాపాడారని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీని దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతోనే స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం ఘనంగా జరుగుతున్నాయన్నారు.ఆరు నెలలు పాలనలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని, ఒకేసారి పింఛన్లను పెంచి మూడు నెలలు బకాయిలతో నగదును ప్రతి ఇంటికి వెళ్ళి పంపిణీ చేశామన్నారు. ల్యాండు టైటిలింగు రద్దు చేసి ప్రజలు ఆస్తికి భద్రత కల్పించామని, 200 అన్నా క్యాంటీన్లు ప్రారంభించి నిరుపేదలకు కేవలం 15 రూపాయలకే మూడు పూటలూ భోజనం పెడుతున్నామన్నారు.మరో వంద అన్నా క్యాంటీన్లు త్వరలో ప్రారంభిస్తామని, నిరుపేదలు ఎవ్వరూ ఆకలితో అలమట్టించకూడదన్నది ప్రభుత్వ ఆలోచన,ఆశయం అని అన్నారు.మా హయాంలో ఒక హెక్టారుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 20 వేల రూపాయలు ఉంటే గత ప్రభుత్వం రూ 16 వేలకు రూపాయలకు తగ్గించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక హెక్టరుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 25 వేల రూపాయలకు పెంచామన్నారు.గత ప్రభుత్వం ఒక్క డిఎస్సీ గాని ఒక ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయలేక పోయిందని, మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం ద్వారా 16,500 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశామని వచ్చే విద్యా సంవత్సరం లోపుగా ఉపాద్యాయ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు గ్రంధి నాగవెంకట పవన్ కుమార్,యంపిడివో కార్యాలయం ఏవో జి.శ్రీనివాస రావు, పంచాయతీ రాజ్ సహాయక ఇంజనీరు వై.వి.ఆర్. నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచులు చిలుకూరి సునావతి,కొండేటి జీవరత్నం, కామిశెట్టి సాయిబాబు, గటిగంటి మహేష్ కుమార్, వల్లభు సాయి వెంకట నరసింహారావు, నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు,బొప్పన హరి కిషోరు,చిట్టూరి సీతారామాంజనేయులు,అరిమిల్లి రామ శ్రీనివాసు,కడలి గోపాలరావు,మాత రత్నరాజు, జిల్లేళ్ళ రత్నం రాజు, తాళ్ళ నాగరాజు,కోడి విజయ భాస్కర్,బోనం చినబాబు, పెనుమత్స రామభద్రిరాజు, పీతల శ్రీనివాసు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గాదిరాజు బాబుకుపితృ వియోగం

**భీమవరం జనవరి 19 ప్రభాతావార్త :**
డి ఎన్ ఆర్ కళాశాల అసోసియేషన్ సెక్రటరీ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు ) తండ్రి గాదిరాజు సోమరాజు(94) ద 19తేది ఆదివారం తెల్లవారుజామున పరమపదించారు . వీరు రోడ్లు భవనాల శాఖలో 35 సంవత్సరములు ఇంజనీర్ గా పనిచేసి, 1989సంవత్సరము లో సూపరింటెండెంట్ ఇంజనీర్ గా పదవీ విరమణ చేసారు. వీరికి భార్య కాంతమ్మ,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.వీరి కుమారుడు గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు ) గత కొన్ని సంవత్సరములు గా డి ఎన్ ఆర్ కళాశాల అసోసియేషన్ సెక్రటరీ కరస్పాండెంట్ గా, మంచి విద్యావేత్తగా ,ప్రజాసేవకుడుగా, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గా విశిష్టమైన సేవలను అందించారు.గాదిరాజు సోమరాజు పార్థివ దేహాన్ని, రాజ్య సభ మాజీ సభ్యులు తోట సీతామహాలక్ష్మి ,డి ఎన్ ఆర్ అసోసియేషన్ అధ్యక్షులు గోకరాజు వెంకట నర్సింహారాజు, గోకరాజు రామరాజు, డి ఎన్ ఆర్



అసోసియేషన్ ఉపాధక్షులు గోకరాజు పాండురంగరాజు ,మెంటే పార్థసారధి , మెంటే గోపి, డిఎన్ఆర్ అసోసియేషన్ విద్యసంస్థల ప్రిన్సిపల్స్ ,అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది సందర్శించి నివాళులు అర్పించారు.

# కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంపు పట్ల

## రైతు సంఘం ఆందోళన.

**ఏలూరు టౌన్,జనవరి 19, ప్రభాత వార్త :**
కాంప్లెక్స్ ఎరువుల ధరలు దారుణంగా పెంచి వేయడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఏలూరు అన్నే భవనంలో పెంచిన ఎరువుల ధరలపై అయన మాట్లాడారు. 10-26-26 కాంప్లెక్స్ ఎరువుల ధర రూ.1470 కాగా రూ.1720 లకు, 12-32-16 ధర రూ. 1480 కాగా రూ.1720 లకు, 20-20-13 ధర రూ.1200 కాగా రూ.1300 లకు పెంచడం వలన రైతులపై విపరీతం భారం పడుతుందని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్ లో ఎరువుల ముడి సరుకులు ధరలు పెరిగాయని కాంప్లెక్స్ ఎరువుల ధరలు భారీగా పెంచి వేయడం తగదన్నారు. డీఏపీకి ఇచ్చిన విధంగానే కేంద్ర ప్రభుత్వం కాంప్లెక్స్ ఎరువులకు సబ్సిడీ ఇచ్చి ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వ్యవసాయ నష్టాలతో ఉన్న అన్నదాతలకు పెరిగిన ఎరువుల ధరల వలన మరింత నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలని కోరారు. ధాన్యం కొనుగోలు నిలిపివేత తగదు. రైతుల పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయకుండా కొనుగోళ్లు నిలిపివేయడం తగదన్నారు. టార్గెట్స్ పేరుతో అన్నదాతలను ఇబ్బందులకు గురి చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.కృష్ణా డెల్టా పరిధిలో రబీ పంటకు సాగునీరు అందించకపోవడంతో రైతులు ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారని, ఈ నేపథ్యంలో వరి కుప్పలు వేసుకుని ఫిబ్రవరి, మార్చి మాసాలలో కుప్పల నూర్పిడి చేసి ధాన్యం అమ్ముకుంటారని కాబట్టి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

# సర్వజన ఆసుపత్రి సమస్యలు పరిష్కరించండి - పనుల్లో వేగం కనబడాలి

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి...



**ఏలూరు ప్రభాతవార్త :**
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేపట్టవలసిన అత్యవసర పనుల అంచనాల ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక సర్వజన ఆసుపత్రి(జిజిహెచ్) ను కలెక్టర్ కె. వెట్రిసెల్వి సందర్శించారు. ఈ సందర్భంగా మాతాశిశు సంరక్షణ భవనం ప్రవేశ మార్గం వద్ద వీల్ చైర్స్ సులువుగా వెళ్లేందుకు ర్యాంపు ఏర్పాటుకు, ఆసుపత్రి చుట్టూ ఉన్న డ్రైయిన్ల ద్వారా మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేందుకు అవసరమైన డ్రైయినేజీ వ్యవస్థ మెరుగుపర్చేందుకు అవసరమైన అంచనాలతో కూడిన ప్రతిపాధనలను వెంటనే సిద్ధం చేయాలన్నారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, ఆసుపత్రుల ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్లు





సమన్వయంచేసుకొని సంబంధిత ప్రతిపాధనలు సిద్ధం చేయాలన్నారు. తొలిగా అత్యవసర పనుల ప్రాతిపధికగా విడి విడిగా అంచనాల ప్రతిపాధనలు రూపొందించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎంఎం రాజు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, నగరపాలక సంస్థ ఇఇ జి. సురేంద్రబాబు, తహశీల్దారు జివి శేషగిరి తదితరులు ఉన్నారు.

## ఏకగ్రీవంగా గవర్నమెంట్ కాలేజెస్ గజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఎన్నికలు

**జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త :**
ఏలూరు జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలూరులో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఏలూరు జిల్లాలో గల వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేయుచున్న అధ్యాపకులు హాజరై జిల్లాకు ఎన్నిక కాబడిన వివిధ పదవులకు అధ్యక్ష, కార్యదర్శి మరియు ఇతర సభ్యుల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మర్రి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి, బలోపేతానికి సంఘ సభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా మర్రి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుట్టాయగూడెం, జిల్లా కార్యదర్శిగా టి.వి. రాంబాబు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంగారెడ్డి గూడెం, జిల్లా కోసాధికారిగా కె. రమేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైకలూరు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు



డా. ఎమ్. రాంబాబు, జిల్లా ప్రెసిడెంట్, ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికలకు వివిధ కళాశాలల అధ్యాపకులు హాజరయ్యారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలూరు యూనిట్ సభ్యులు మరియు ప్రిన్సిపాల్ డా. జి. గిరి ఎన్నికల నిర్వహణకు సహాయ సహకారాలు అందించారు. ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మరియు సంఘ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# డీలర్ల నియామకానికి రాత పరీక్షలు

**నరసాపురం ప్రభాతవార్త :**
నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 20, చౌక ధరల దుకాణములు శాశ్వత డీలర్లను నియమించుటకు స్థానిక వైన్ కళాశాల ఎం సి బ్లాక్ యందు నిర్వహించిన వ్రాత పరీక్షలకు 63 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 56 మంది అభ్యర్థులు వ్రాత పరీక్షకు హాజరై పరీక్ష రాసినట్లు తెలిపారు. 7 మంది పరీక్షకు హాజరు కాలేదు అని ఆర్డీవో దాసిరాజు తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా నర్సాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి దాసిరాజు పేర్కొన్నారు.



# సమాజాన్ని చైతన్య పరిచిన ప్రజాకవి యోగి వేమన

**- జీవిత చరిత్ర అందరికీ స్పూర్తి ధాయకం**
**- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల ...**

**పాలకొల్లు: ప్రభాత వార్త :**
శ్రీ యోగి వేమన రచనలు ద్వారా సమాజాన్ని చైతన్య పరిచిన అభ్యుదయ వాది,ప్రజాకవి, సంఘ సంస్కర్త శ్రీ యోగి వేమన జయంతి స్ఫూర్తి ధాయకం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం జలవనరుల శాఖ మంత్రి కార్యాలయంలో కోనసీమ జిల్లా - విశ్వేశ్వరాయపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు చెన్నావరపు శ్రీనివాసరావు రూపొందించిన శ్రీ యోగి వేమన ఇంగ్లీషు టూ తెలుగు బుక్కు లెట్స్ ను మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలను చీల్చి చెండాడిన సంఘసంస్కర్త,కవి మహా యోగి వేమన జీవిత చరిత్రను భావితరాలకు అందించ వలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.వేమన పద్యాలలో సమాజ హితం ఉంటుందని, అలతి పదాల పద్యాలతో అనంత అర్థం ఉంటుందన్నారు. పాతుకు పోయిన దురాచారాలు,మూఢ నమ్మకాలు,మోసాలు, లోపాలు,తప్పులను ఎత్తి చూపారన్నారు. వేమన పద్యాలు తెలియని తెలుగు ప్రజలు లేరని, ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ



కార్యక్రమంలో గండేటి వెంకటేశ్వరరావు, మామిడిశెట్టి పెద్దిరాజు,వట్టం గణేశ్వర రావు,విన్నకోట వెంకట రమణ,అందెకోట వీరభద్రం, ఉపాధ్యాయులు చెన్నావరపు శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు,

## మద్యం సీసాల స్వాధీనం

**పాలకొల్లు, జనవరి-18, ప్రభాతవార్త:**
పాలకొల్లు మున్సిపాలిటీలో జె ముసలయ్య నాయుడు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళును స్వాధీనం చేసుకోవడం జరిగిందని పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

**కైకలూరు జనవరి 19(ప్రభాతవార్త) :**
కలిదిండి మండలం సంతోషపురం గ్రామ మాజీ ఎంపిటిసి కాల్వ నల్లయ్య ను పక్కా ప్లాన్ ప్రకారం హత్య చేసిన ముద్దాయి బోధనపు శ్రీనుని కలిదిండి పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆదివారం కైకలూరు రూరల్ సర్కిల్ కార్యాలయం నందు సీఐ వి.రవికుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి హత్యకు గల కారణాలను డి.ఎస్.పి మీడియాకు వివరించారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కలిదిండి మండలం సంతోషపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, మాజీ ఎంపీటీసీ కాల్వ, నల్లయ్య (55) కలిదిండిలో నివాసం ఉంటూ సంతోషపురం గ్రామంలో చెరువు వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు. గురువారం సాయంత్రం మోటార్ సైకిల్పై కలిదిండి వస్తుండగా సంతోషపురం - భోగేశ్వరం రోడ్డులో సంతోషపురం గ్రామానికి చెందిన బోధనపు శ్రీను పాతకక్షల నేపథ్యంలో పక్కా ప్లాన్ ప్రకారం మోటార్ సైకిల్తో నల్లయ్యను ఢీకొట్టి నల్లయ్యను ఐరన్ రాడ్తో తలపై కొట్టి కత్తితో దాడి చేశాడు. దీంతో నల్లయ్యకు రక్త గాయాలై కింద పడిపోయాడు. వెంటనే శ్రీను అక్కడి నుంచి పరారు కాగా దారిన వెళ్లేవారు నల్లయ్య కుమారుడుకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న నల్లయ్య కుమారుడు ఆంజనేయులు కారులో నల్లయ్యను కలిదిండిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ తీసుకువచ్చి ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం భీమవరంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్కు తీసుకువెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ నల్లయ్య గురువారం సాయంత్రం మృతి చెందినట్టు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేశ్వరావు కేసు నమోదు చేయగా కైకలూర్ రూరల్ సిఐ వి. రవి కుమార్ దర్యాప్తు జరిపి జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారముగా డి.ఎస్.పి ప్రత్యక్ష పర్యవేక్షణలో కేసు పరిశోదన చేసి నేరస్థుడు అయిన భోదనపు శ్రీనివాసరావును 19వ తేదీన మధ్యాహ్నము అతని ఇంటివద్ద అరెస్టు చేసి అతని వద్దనుండి నేరమునకు వుపయోగించిన ఇనుప రాడ్ ను కత్తిని దర్యాప్తు లో



భాగముగా స్వాధీనపర్చుకున్నారు.చురుకుగా దర్యాప్తు చేసి అతి తక్కువ సమయములో కేసు ను ఛేదించి ముద్దాయి ని అరెస్టు చేసిన కైకలూర్ రూరల్ సీఐ వి. రవి కుమార్ మరియు వారి సిబ్బంది ని డిఎస్పి డి. శ్రవణ కుమార్ అభినందించారు. ఈ సమావేశంలో మండవల్ ఎస్సై రామచంద్రరావు, రూరల్ ఎస్సై వి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్వా వ్యాపారి కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు .. 7గురు అరెస్టు

**భీమవరం జనవరి 19 ప్రభాతవార్త :**
భీమవరంలో ఆక్వా వ్యాపారి సత్యనారాయణ (నాని) కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు. సత్యప్రసాద్, సురేష్ బాబు వద్ద తక్కువ వడ్డీకి డబ్బు తీసుకున్న నాని, డబ్బు ఇవ్వకపోవడంతో అనంతపురంలోని కొందరితో నిందితులు కిడ్నాప్ చేయించారు. కిడ్నాప్ చేసిన 12 మందిలో ఏడుగురు అరెస్ట్, ఐదుగురు పరారీలో ఉన్నారని డిఎస్పీ జయసూర్య తెలిపారు. ఆర్థిక వ్యవహారాలే కిడ్నాప్ కు కారణమని పోలీసులు తెలిపారు. వడ్డీతో రూ 10 కోట్ల 70 లక్షలు ఇవ్వాలని సత్యనారాయణను సత్యప్రసాద్, సురేష్ బాబు ఒత్తిడి చేయడంతో ఆస్తులు అమ్మి డబ్బులు ఇస్తాననడంతో సత్యనారాయణను భీమవరం తీసుకొచ్చారు.



## మూఢాచారాలను వ్యతిరేకించిన వేమన ఆరాధ్యుడు .: ఎమ్మెల్యే ఆరిమిల్లి



అత్తిలి – జనవరి 19 ( ప్రభాత వార్త ):కులాలకు అతీతంగా మూఢాచారాలను విడనాడి సోదరభావంతో మెలగాలని వేమన ఉద్బోధించారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అత్తిలి మండలం ఆరవల్లి లో జరిగిన యోగి వేమన జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే ఆరిమిల్లి పాల్గొన్నారు .వేమన పద్యాలను ముందుతరాలు వారు చదివేలా ప్రోత్సహించాలన్నారు . ఆరవల్లి గ్రామం వెంబడి రోడ్లు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వంద సంవత్సరాలుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆరిమిల్లి అభినందించారు. సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేమన పద్యాలు నిర్భయంగా వల్లే వంద సంవత్సరాలుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. నిర్మాత కొప్పూరి అచ్చిరెడ్డి , రెడ్డి అండ్ రెడ్డి గ్రూప్ చైర్మన్ గొలుగూరి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో కార్యదక్షత పెంపొందించాలన్నారు.మండలి – మోగల్లు రోడ్ , ముప్పర్తిపాడు – మామిడురు రోడ్డు అభివృద్ధి చేయాలని కోరారు.కబడ్డీ పోటీలలో ప్రథమ బహుమతి నీ ఉండి జట్టు , ద్వితీయ బహుమతి నీ జంగారెడ్డి గూడెం , తృతీయ బహుమతి ని అనంత పల్లి , 4 , 5 స్థానాలు పి . ఎమ్ . లంక , తణుకు జట్టు పొందాయి . విజేతలకు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ బహుమతులు అందజేశారు.వాలీ బాల్ కొఠిశీవాడ జట్టు ప్రథమ బహుమతిని పొందింది . జల్లికొండ జట్టు ద్వితీయ బహుమతిని , ఆరవల్లి జట్టు తృతీయ బహుమతిని పొందారు. ఉత్తమ క్రీడాకారులుగా కోశోర వర్మ , కమల్ నాథ్, కొసయ్య ఎంపికయ్యారు. . ఆరవల్లి వేమన జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ వెలగల అమ్మిరెడ్డి , సర్పంచ్ వెలగల సుస్మిత , గొలుగూరి శ్రీరామరెడ్డి ,సుదర్శన రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి , వెలగల ప్రసాద రెడ్డి , ఎస్వీఎస్ రెడ్డి , కొప్పూరి వెంకటఅచ్చి , కర్రి శ్రీధర్ రెడ్డి,మోహన రెడ్డి తదితరులు మాట్లాడారు ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు .

# ఘనంగా వేమన జయంతి



అత్తిలి – జనవరి 19 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో వేమన జయంతి ఘనంగా నిర్వహించారు . ఉదయం వేమన విగ్రహానికి నది స్నానం చేయించిన అనంతరం వేమన చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. మేళ తాళాలు , బ్యాండు వాయిద్యాలతో ఘనంగా పల్లకి ఉత్సవం జరిగింది. గ్రామం లో అన్నదానం నిర్వహించారు. గ్రామ సింహాలు అన కుక్కలకు కావిళ్లలో భోజనం తీసుకువెళ్లి గ్రామ కూడలిలో వడ్డించారు . వేమన ఉత్సవాలు సందర్భంగా గ్రామంలో తీర్థం ను నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వెలగల అమ్మిరెడ్డి , కార్యదర్శి కర్రి శ్రీనివాసరెడ్డి సత్తి వెంకట శ్రీనివాసరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి .

## రేలంగి టీడీపీ అధ్యక్షుడు మృతికి ఎమ్మెల్యే సంతాపం



అత్తిలి – జనవరి 19 ( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం రేలంగి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మా నే భాస్కరరావు మృతి పట్ల తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధా కృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి తనకు దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. . రేలంగి గ్రామంలో పార్టీ పటిష్టత కోసం భాస్కరరావు ఎనలేని కృషి చేశార ని అన్నారు. భాస్కరరావు కుటుంబ సభ్యులకు తన సంతా పా న్ని తెలిపారు. ఎమ్మెల్యే రాధా కృష్ణ రేలంగి లో భాస్కరరావు గృహానికి వెళ్లి మృత దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## డా. బి సరస్వతి కు సావిత్రిబాయి పూలే
### జాతీయ ప్రతిభ అవార్డు అవిద్య,




లింగపాలెం జనవరి 19 ప్రభాతవార్త.... మూఢనమ్మకాలు, చేతబడులు, ఆడపిల్లలకు చదివే నేరం అని భావించే లంబాడి సమాజంలో మారుమూల రేపూడి తండాలో భరోత్ .పిక్లా నాయక్, తిరుపతమ్మ దంపతులకు ఐదుగురు సంతానంలో మొదటి సంతానంగా డా.భరోత్ సరస్వతి జన్మించారు. తన మాతృభాష లంబాడీ భాష అవ్వడం, తెలుగు భాష అంటూ రానీ ఆ మారుమూల లంబాడి తండాలలో తన బాల్యంలోనే తెలుగు భాషని ఐదు సంవత్సరాలు నేర్చుకొని ప్రాథమిక విద్య, ప్రాథమికోన్నత విద్య, ఇంటర్ కళాశాల విద్య వరకు చదువు కొనసాగించారు. తరువాత చదివించే స్తోమత లేక తల్లిదండ్రులు ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రేచర్ల గ్రామవాసి భూక్యాసోములు కు ఇచ్చి వివాహం జరిపించారు. భర్త భూక్యాసోములు ప్రోత్సాహంతో 2000 సంవత్సరంలో %ూ+u% ఉపాధ్యాయురాలుగా ఎంపికై విధులు నిర్వహించుకుంటూనే ఉన్నత విద్యను కొనసాగించి 2009 వ సంవత్సరంలో స్కూల్ అసిస్టెంట్ తెలుగుగా పదోన్నతి పొందారు. ఆమె బోధించే తెలుగు సబ్జెక్టులో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు 100% విజయ శాతం రావడం అనేది ఆమె పట్టుదల, విద్యా విధానం మీద నిబద్ధత ప్రతిబింబిస్తుంది. .విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రేరణ కలిగించేటట్టు అడుగడుగునా ప్రోత్సహించేవారు.లంబాడి జాతిలో పుట్టినందుకు ఈ జాతి ఉన్నతిని నిలబెట్టాలని ఆలోచనతో కృష్ణాజిల్లా లంబాడీల సాంస్కృతిక జీవన విధానం అనే అంశంపై పరిశోధన చేసి నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందడం జరిగింది.2018 లో డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా ఎంపిక అవడం జరిగింది. వారు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల లో, సమావేశాలలో సుమారు 35 కి పైగా పరిశోధన పత్రాలను సమర్పించి గౌరవం పొందారు. ఎంతోమంది గురువుల స్ఫూర్తితో అంచెలంచెలుగా ఎదగడం వారి కృషి ఫలితం. ఈ విధంగా నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పౌరులు

# భద్రతపై ప్రచారం ముమ్మరం



భీమవరం జనవరి 19 ప్రభాతవార్త :ముప్పైఆరవ వ జాతీయ భద్రత మాసోత్సవం సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని పశ్చిమ గోదావరిజిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ రవాణా తనిఖీ అధికారులు అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం లో భాగంగా ఆదివారం భీమవరంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని రవాణా శాఖ అధికారులు చేపట్టారు . ఈ కార్యక్రమంలో భీమవరం రవాణా కార్యాలయానికి చెందిన పలువురు రవాణా తనిఖీ అధికారులు పాల్గొని వాహనదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. నాలుగు చక్రాల వాహన డ్రైవరు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని వాహనాలకు ఇన్సూరెన్స్ పొల్యూషన్ రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని కూడా వారు సూచించారు. వాహనాలు నడిపే సమయాలలో సెల్ఫోన్ మాట్లాడి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండా లని వారు సూచించారు. మరియు హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారితో వారి అనుభవాన్ని కూడా అందరికీ తెలియజేశారు. రవాణా తనిఖీ అధికారులు కే. ప్రసాద్, ఎం రవికుమార్, ఎన్ ఎల్ ఎస్ లక్ష్మి, ఏ ఎస్ పి తేజ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అత్తిలి లయన్స్ క్లబ్ కు అవార్డులు



అత్తిలి – జనవరి 19 ( ప్రభాత వార్త ): నరసాపురం లో జరిగిన లయన్స్ రీజనల్ మీట్ లో అత్తిలి లయన్స్ క్లబ్ కు పలు అవార్డులు వచ్చినట్లు క్యాలెండరు అఫ్ ఈవెంట్స్ జిల్లా చైర్మన్ యాతం రాంబాబు తెలిపారు. సభ్యత్వం , కాంట్రిబ్యూషన్ , గ్లోబల్ కాజ్ హుంగర్ అవార్డు లు పొందినట్లు తెలిపారు. 3 వ ఉత్తమ కార్యదర్శి గా సీతాల వెంకట నారాయణ , మొదటి ఉత్తమ కోశాధికారిగా బండి గంగాధర్ , ఉత్తమ ప్రశంసా అవార్డు అధ్యక్షుడు సింగులూరి చంద్రశేఖర్ ఎంపికైనట్లు తెలిపారు. ప్రాంతీయ అవుట్ స్టాండర్డ్ లయన్స్ సభ్యునిగా యాతం రాంబాబు ఎంపికయ్యారు. .

# జిల్లా కోర్టులకు మీడియేషన్ సెంటర్స్



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి న్యాయస్థానతో మీడియేషన్ సెంటర్స్ (మధ్యవర్తిత్వ కేంద్రాలు) నెలకొల్పాలన్న సూచనల మేరకు ప్రతిన్యాయస్థానంలో ఒక జడ్జి, ఒక న్యాయవాదితో మీడియేషన్ సెంటర్స్ మార్చి నెల నుండి ప్రారంభిస్తూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 13 న్యాయస్థానాలకు కోర్టుకు ఒక న్యాయవాదిని జిల్లా జడ్జి నియామకం చేయడం జరిగింది. దానిలో భాగంగా జంగారెడ్డిగూడెం న్యాయస్థానం నుండి జిల్లా జడ్జి సీనియర్ న్యాయవాది అచ్యుత శ్రీనివాసరావును నియమించడం జరిగింది. ఈ నెల 27వ తారీఖు నుండి 31వ తేదీ వరకు ఏలూరు జిల్లా కోర్టులో జరిగే ట్రైనింగ్‌కు అచ్యుత శ్రీనివాసరావు హాజరుకానున్నారు. సీనియర్ న్యాయవాది అచ్యుత శ్రీనివాసరావు గతంలో జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. పలువురు న్యాయవాదులు, అభిమానులు శ్రీనివాసరావును అభినందించారు.

# కబాడీ గ్రామీణ క్రీడ అందరి హృదయానికి దగ్గరైన ఆట

## - క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి దోహదపడతాయి
## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



బహుమతి ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి. జిల్లా ఎస్పీ అస్మి.. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు.. ఆర్డీవో దాసిరాజు

నరసాపురం ప్రభాత వార్త : ఆదివారం నరసాపురం రుస్తుంబాదలో శ్రీ గోగులమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్తపల్లి సోదరుల సారధ్యంలో ఐదు రోజులు పాటు జరిగిన జాతీయ స్థాయి స్త్రీ, పురుషుల కబాడీ పోటీలు శనివారం అర్ధరాత్రి ముగిశాయి. ఈ కబాడీ పోటీల ముగింపు కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్ పి అద్నాన్ నయీం అస్మి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఆహ్లాదముగా క్రీడలను తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయంలో యువత చెడు అలవాట్లకు మరలకుండా గత 35 సంవత్సరములుగా శ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ, కొత్తపల్లి సోదరులు సారధ్యంలో దేశంలో పలు రాష్ట్రంల నుండి క్రీడాకారులను తీసుకువచ్చి సాంప్రదాయ గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ జాతీయస్థాయి స్త్రీ, పురుషుల కబాడీ పోటీలు నిర్వహించడం గర్వకారణం అన్నారు. కబాడీ గ్రామీణ క్రీడ గా అందరికీ హృదయానికి దగ్గరైన ఆట అన్నారు. చిన్నతనంలో ఎంతో ఇష్టముగా ఆడేవారుమని చెప్పారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. నరసాపురంలో కబాడీ కొరకు ఇంత గొప్ప స్టేడియం ఉండడం గొప్ప విషయమని అన్నారు. అమ్మాయిలు, అబ్బాయిలు కూర్చుని చక్కగా క్రీడలను వీక్షించడం చాలా సంతోషం అనిపించిందన్నారు. నేనైతే చాలా బాగా ఎంజాయ్ చేశాను అన్నారు. క్రీడలను ఆడటం చాలా ముఖ్యం గెలుపొందామ, ఓడామా అనేది పక్కన పెడితే ధైర్యముగా క్రీడకు సన్నిద్ధమై ముందుకు వచ్చి వేలమంది ముందు ఆడటం గొప్ప విషయమని అన్నారు. జీవితంలో గెలుపుకు క్రీడలు దోహదపడతాయన్నారు. పిల్లలను చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం ద్వారా యువత మెరుగైన అవకాశాలని అందిపుచ్చుకోవచ్చు అన్నారు. గ్రామీణ క్రీడలు అంతరించిపోకుండా ఇటువంటి కమిటీలు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. యువతకు క్రీడలపై మక్కువ పెంచడం ద్వారా చెడు వ్యసనాలకు దూరం చేయవచ్చు అన్నారు. తద్వారా మానసిక ఉల్లాసం పెంపొందించడంతోపాటు, హింసా ప్రవృత్తికి అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. మాజీ మంత్రి మరియు రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాల నుండి అనేకమంది ఇక్కడకు వస్తూ ఉంటారు వారందరికీ ఆహ్లాదకరంగా ఉండేందుకు శ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న కబాడీ పోటీలు ఆనందాన్ని కలిగిస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు అని అన్నారు. అనంతరం స్త్రీ, పురుషుల జాతీయస్థాయి కబాడీ పోటీల్లో గెలుపొందిన పురుషుల విభాగంలో మహారాష్ట్ర ప్రధమ స్థానం, కొలకత్తా ద్వితీయ స్థానం, సి ఆర్ పి ఎఫ్ ఢిల్లీ తృతీయ స్థానం, కోలకత్తా పోలీస్ నాలుగో స్థానం గెలిచాయి, మహిళా విభాగంలో సి ఆర్ పి ఎఫ్ ఢిల్లీ మొదటి స్థానం, రాజస్థాన్ రెండో స్థానం, కోలకత్తా కేరళ జట్లు మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. విజేతలుగా నిలిచిన ఆయా జట్లకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్ పి అద్నాన్ నయీం అస్మి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర మాజీ మంత్రి మరియు రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ డా .డి శ్రీ వేద, తాహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగ రాయుడు, శ్రీ గోగులమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## రేవ్ పార్టీ కాదు లిక్కర్ పార్టీయే

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక తోటలో శనివారం అర్ధరాత్రి పోలీసులకు రేవ్ పార్టీ జరుగుతుందన్న సమాచారంపై పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లక్కవరం ఎస్ఐ శశాంక్ పోలీసు సిబ్బందితో వెళ్లి ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో పోలీసులు అక్కడ డాన్స్ పార్టీ, లిక్కర పార్టీ జరుగుతున్నట్లుగా గమనించారు. ఈ దాడిలో ఐదు కార్లను, మూడు మోటారు సైకిళ్ళను 23 బీరుసీసాలు, ఆరుగురు వ్యక్తులను పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఇదే విషయాన్ని జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్రను ప్రభాతవార్త ప్రతినిధి సమాచారం కోరగా ఆయన మాట్లాడుతూ రేవ్ పార్టీ జరగలేదని స్పష్టం చేశారు. లక్కవరం పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు దాడులు నిర్వర్తించారని తెలిపారు. ఇదిలా ఉండగా లక్కవరం స్థానికులు కొందరు తోటలో రేవ్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారని , కొందలు పెద్దలతో కేసును చిన్న కేసుగా చూపించారని ఆరోపిస్తున్నారు. పోలీసులు దాడిలో మహిళలు దొరకకపోవడం విశేషం. ఇదే విషయాన్ని ఈ ప్రాంత నాయకులు కొందరు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్ళినట్లు సమాచారం.

## 400 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు ,ఏలూరు జిల్లా వారి సంయుక్త ఆదేశాల మేరకు రైడ్‌లో భాగంగా జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల దేవులపల్లి గ్రామ శివార్లో సారాయి తయారీకి సిద్ధంగా వున్న 400 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు సర్కిల్ ఎస్ఐ కె శ్రీనుబాబు తెలియజేశారు.

## మంత్రి నిమ్మల చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పోడూరు(పాలకొల్లు ), జనవరి–18, ప్రభాతవార్త: ఆలిండియా వీవర్స్ పెడరేషన్ రాష్ట్ర శాఖ నూతన సంవత్సర–2025 క్యాలెండర్ ను ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వట్టం గణేష్, ట్రెజరర్ అల్లాడ కుమారస్వామి, జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ మానెం బసవరాజు, పాలకొల్లు వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ కార్యదర్శి నీలంశెట్టి సత్యప్రసాద్, నరసాపురం సంఘం కార్యదర్శి అల్లంక నాగేశ్వరరావు, యర్రా శివాజీ, బాసిన గుణేశ్వరరావు, శీరం ఆనందకృష్ణ, మానెం ధనంజయ శ్రీనివాసరావు, కామిశెట్టి వెంకట చలపతిరావు, నూలి చిన్ని, వేమవరం నాగరాజు, నీలం శెట్టి శ్రీనివాసరావు, నిల్లా భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభం




పోడూరు(ఆచంట ), జనవరి–19, ప్రభాతవార్త: మండల కేంద్రం ఆచంటలో రేపు నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు, మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ చేతుల మీదుగా ఈ ప్రారంభోత్సవం జరుగునని ఎమ్మెల్యే పితాని క్యాంపు కార్యాలయం ఆదివారం తెలిపింది.

## అంగన్వాడీ పిల్లలు నమోదుకు మొబైల్ ఆధార్ కేంద్రాలు వినియోగించు కోవాలి :కలెక్టర్



భీమవరం జనవరి 19 ప్రభాతవార్త :జిల్లాలోని అంగన్వాడి పిల్లల నమోదుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రములలో నమోదు కాబడిన 0 – 6 సంవత్సరముల పిల్లలకు కొత్త ఆధార్ కార్డు నమోదు చేయుటకు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనవరి 21 నుండి జనవరి 24 వరకు మరియు జనవరి 27 నుండి జనవరి 30 వరకు అంగన్వాడి కేంద్రములలో 0– 6 సంవత్సరముల పిల్లల కొరకు క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని మొత్తం 90 ఆధార్ కేంద్రాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసి జిల్లాలోని ఆధార్ కార్డు లేని పిల్లలు ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రములలో షెడ్యూల్ ప్రకారం ఆధార్ క్యాంపులు నిర్వహించాలన్నారు. అంగన్వాడి వర్కర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు అంగన్వాడి కేంద్రములోని పిల్లల తల్లితండ్రులకు తెలియజేసి అవసరమైన ధృవ పత్రాలతో ప్రత్యేక ఆధార్ క్యాంపులో కొత్త ఆధార్ కార్డులకు నమోదు చేసుకోనేలా ప్రోత్సహించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ఆధార్ కార్డులు లేని పిల్లలందరికీ నూరు శాతం కొత్త ఆధార్ కార్డుల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## మావుళ్ళమ్మను దర్శించుకున్న ఎం. ఎల్. సి. గోపీమూర్తి



భీమవరం జనవరి 19 ప్రభాతావార్త :శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని తూర్పు, పశ్చిమ జిల్లాల టీచర్స్ ఎం ఎల్ సి బి. గోపి మూర్తి ఆదివారం కుటుంబ సామెతంగా దర్శించుకున్నారు. వీరికి ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదాలు అందచేసారు.

# మార్చి 29,30 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్స్



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల పరిధిలో మార్చి 29, 30 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్‌లను జంగారెడ్డిగూడెం శ్రీ కాసర నరిసిరెడ్డి కల్చరల్ అండ్ ఛారిటబులఽ ట్రస్ట్ ఆధ్వర్యంలో 17వ వార్షికోత్సవ ఉగాది వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్నట్లు ట్రస్టు కార్యదర్శి తిప్పాభట్ల వేంకట రామకృష్ణ తెలిపారు. ఆదివారం వార్సికోత్సవ ఉగాది వేడుకలు ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ రెండు నియోజకవర్గాల్లో కొన్ని వాలీబాల్ జట్లను ఆహ్వానించి పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. మొదటి బహుమతిగా రూ. 10 వేలు, జ్ఞాపిక, రెండవ బహుమతిగా రూ. 7వేలు, జ్ఞాపిక, మూడవ బహుమతిగా రూ. 2వేలు జ్ఞాపికలను గెలుపొందిన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ రెండు రోజులు సాయంకాలం ఆరు గంటలకు నృత్యములు, నాటికలు, క్విజ్ పోటీలు, పద్య పఠన పోటీలు నిర్వహిస్తున్నామని టి.వి. రామకృష్ణ తెలిపారు. ఈ ఆహ్వాన పత్రికల విడుదల కార్యక్రమంలో దేవళ్ళ పాపారావు, కాసర నరిసిరెడ్డి, మల్లవరపు సత్యనారాయణ, ఎ. రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా గో బ్యాక్ అంటూ ఏలూరులో వామపక్షాల నిరసన




ఏలూరుటౌన్,జనవరి 19, ప్రభాత వార్త :పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విజయవాడ పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్షాల పార్టీల రాష్ట్ర పిలుపు మేరకు ఆదివారం ఏలూరులోని సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో అమిత్ షా గో బ్యాక్ అంటూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి బద్దా వెంకట్రావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంబూరు శ్రీమన్నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని, లేకుంటే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితంగా, అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. దేశానికి మనువాద, మతోన్మాద భావజాలం ప్రమాదకరంగా మారిందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో దళిత, గిరిజన, మహిళలపైన, మైనార్టీల పైన దుర్మార్గమైన దాడులు, అవమానాలు జరుగుతున్నా ఏమాత్రం మాట్లాడని ప్రధాని మోడీ అంబేద్కర్ ను అవమానపరిచినా అమిత్ షాను వెనుకేసుకురావడం దుర్మార్గమన్నారు. ఈ తరహా ధోరణులు పెత్తందారీ పోకడలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా లభించిన కేంద్ర హెూంశాఖ మంత్రి పదవికి అమిత్ షా రాజీనామా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర మంత్రి పదవి నుండి అమిత్ షాను తొలగించాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. దేశ లౌకిక తత్వాన్ని, మతసామరస్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించుకునేందుకు పోరాటమే మార్గమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన చట్టం హామీలు అమలు చేయని కేంద్ర హెూం మంత్రి రాష్ట్రంలో పర్యటించే నైతిక అర్హత లేదన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన వారికి రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఎర్ర తివాచీలు పరచడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి. రామకృష్ణ,సీపీఎం నాయకులు పిచ్చుక ఆదిశేషు, ఎ.శ్యామలారాణి,ఎం. రామాంజనేయులు, ఎస్.సత్యనారాయణ, ఏసుబాబు,మీసాల సత్యనారాయణ, సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ నాయకులు ఈమని మల్లిక,కాకి నాని, మహర్షి, జి.రాంబాబు, నాగేశ్వరరావు, అప్పారావు, త్రినాధ్, రవణ, అన్నవరం,విష్ణు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన ప్రతాప్

**ఆగిరిపల్లి జనవరి 19 ప్రభాతవార్త :**

నూజివీడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆగిరిపల్లి మండలం నూగొండపల్లి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల శ్రీనివాసరావు తల్లి మాణిక్యమ్మ , శోభనాపురం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కన బోయిన సాంబశివరావు తల్లి రావులమ్మ ఇటీవలి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు ను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ బాధితులకు ఎల్లప్పుడు వైయస్సార్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# 'మ్యాడ్ స్క్వేర్' మార్చి 29న విడుదల



**బ్లాక్ బస్టర్** చిత్రం మ్యాడ్ కి సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్ ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా చిత్ర విడుదల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీజర్ విడుదల కాకముందే, ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారడంతో పాటు అన్ని చోట్ల ప్లేలిస్ట్‌లలో అగ్రస్థానంలో నిలిచాయి. 'మ్యాడ్ స్క్వేర్ చిత్రాన్ని 2025 మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఒక సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.

ఈ పోస్టర్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది. అలాగే "మీరు హ్యాండిల్ చేయగలిగిన దానికంటే ఎక్కువ వినోదం, మీరు ఊహించిన దానికంటే ఎక్కువ మ్యాడ్ నెస్. అని నిర్మాతలు పేర్కొన్నారు.

మొత్తానికి మ్యాడ్ స్క్వేర్ చిత్రంతో థియేటర్లలో వినోద అనుభవాన్ని మరో స్థాయికి తీసుకువెళ్ళబోతున్నారు నిర్మాతలు.

మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్‌శంకర్, ఈ సీక్వెల్‌తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

'మ్యాడ్ స్క్వేర్ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. 2023లో విడుదలైన మ్యాడ్ మొదటి భాగం సంచలన విజయం సాధించడంతో, కేవలం ప్రకటనతోనే మ్యాడ్ స్క్వేర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సరికొత్త హాస్య చిత్రం ముగ్గురు కాలేజీ స్నేహితుల జీవితాలు, వారి పరిస్థితుల చుట్టూ తిరుగుతుంది. ఈ సీక్వెల్ మొదటి భాగాన్ని మించి రెట్టింపు వినోదాన్ని అందించేందుకు సిద్ధం అవుతోంది.

తారాగణం: సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్

దర్శకత్వం: కళ్యాణ్ శంకర్ , సమర్పణ: సూర్యదేవర నాగ వంశీ,

నిర్మాతలు: హారిక సూర్యదేవర, సాయి సౌజన్య,

సంగీతం: భీమ్స్ సిసిరోలియో,

ఛాయాగ్రహణం: శామ్‌దత్ ఐఎస్‌ఇ

కూర్పు: నవీన్ నూలి,

ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల,

అదనపు స్క్రీన్ ప్లే: ప్రణయ్ రావు, తక్కళ్లపల్లి

, కళ: పెనుమర్తి ప్రసాద్, ఎమ్.ఎఫ్.ఎ

ఫైట్ మాస్టర్: కరుణాకర్,

పీఆర్ఓ: లక్ష్మీ వేణుగోపాల్.

# 'దిల్ రూబా'నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్



**యంగ్ టాలెంటెడ్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబ్షా. ఈ సినిమాలో రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'దిల్ రూబ్షా చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబ్షా సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు "దిల్ రూబ్షా సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'అగ్గిపుల్లె్ష రిలీజ్ చేశారు మేకర్స్. 'అగ్గిపుల్లె్ష లిరికల్ సాంగ్ ఎలా ఉందో చూస్తే ... 'అగ్గిపుల్లై అలా గీసినట్టు, కోపంగా చూడకే కొట్టినట్టు, గాలి దుమారమే రేగినట్టు, ఆవేశమెందుకే నొక్కిపెట్టు..ష అంటూ బ్యూటిఫుల్ మెలోడీతో సాగుతుంది పాట. కిరణ్ అబ్బవరం, సామ్ సీఎస్ కాంబినేషన్‌లో వచ్చిన "క్ష మూవీ సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఈ నేపథ్యంలో "దిల్ రూబా ఆడియో మీద హై ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి.

# మార్చి 28న 'రాబిన్‌హుడ్' వరల్డ్‌వైడ్ రిలీజ్



**హీరో నితిన్** హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ 'రాబిన్‌హుడ్షతో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు, గతంలో తనతో బ్లాక్‌బస్టర్ భీష్మ చిత్రాన్ని తీసిన వెంకీ కుడుముల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల నితిన్ సరసన నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. రాబిన్‌హుడ్ష మార్చి 28న థియేటర్లలోకి రానుంది, సమ్మర్ రిలీజ్ లో ఇది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో నితిన్ స్లీక్ స్పెషల్ ఏజెంట్ అవతార్‌లో డైన మిక్‌గా కనిపించారు. సినిమా ప్రమో షన్స్ త్వరలో కిక్ స్టార్ట్ కానున్నాయి. కేతికా శర్మ నటించిన సెకండ్ సింగిల్ కొన్ని రోజుల్లో విడుదల కానుంది, ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించారు. ఫస్ట్ సింగిల్,గ్లింప్స్, మిగతా ప్రమోష నల్ కంటెంట్ కి అద్భుతమైన స్పందన వచ్చింది.

# 'మా కాళి'కి బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డు



**నేషనల్ అవార్డ్ విన్నింగ్** సూపర్‌హిట్ చిత్రం కార్తికేయ 2 నిర్మాత, ప్రఖ్యాత నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ త్రిభాషా చిత్రం 'మా కాళ్షి ప్రతిష్టాత్మక జైపూర్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డును గెలుచుకుంది. టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రాన్ని విజయ్ యెలకంటి దర్శకత్వం వహిస్తున్నారు. రైమా సేన్, అభిషేక్ సింగ్ ప్రధాన పాత్రలు పోషించారు. జనవరి 17, మా కాళి దర్శకుడు విజయ్ యెలకంటి నటి రైమా సేన్‌తో కలిసి జైపూర్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరయ్యారు. బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డును అందుకున్నారు. రైమా సేన్ మాట్లాడుతూ, "మా కాళికి ప్రేక్షకులను ఆకట్టుకుంటుదని నాకు తెలుసు. ఈ గుర్తింపు మాకు ముఖ్యమైన, సానుకూల మార్పును ప్రేరేపించే కథలని చెప్పే శక్తినిస్తుంది. ఇది మహిళా ప్రధాన చిత్రం కాబట్టి, జెఐఎఫ్ఎఫ్ నుండి ఈ గుర్తింపు పొందడం మరింత సంతృప్తికరంగా ఉంది్ష అన్నారు. దర్శకుడు విజయ్ యెలకంటి మాట్లాడుతూ"మా కాళికి బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది,జెఐఎఫ్ఎఫ్ ద్వారా ఈ గుర్తింపు గొప్ప ఉత్సాహాన్ని ఇస్తోంది. మార్పును ప్రేరేపించే చిత్రాలను రూపొందించడానికి ప్రోత్సహిస్తుంది. భారతీయ చరిత్రలో చెరిపివేయబడిన అధ్యాయం ఆధారంగా, మా కాళి శక్తివంతమైన కథ, ప్రభావవంతమైన పెర్ఫార్మెన్స్‌లతో బెంగాల్‌లోని అన్‌టోల్డ్ చాప్టర్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. కలకత్తా, నోఖాలీలో జరిగిన క్రూరమైన నరమేధ రక్తపాత సత్యాన్ని హైలైట్ చేస్తూ, భారతదేశ విభజనకు దారితీసిన డైరెక్ట్ యాక్షన్ డే వెనుక ఉన్న సత్యాన్ని ముందుకు తీసుకురావాలనేది మా కాళి లక్ష్యం. మా కాళి సోషియోపొలిటికల్ సబ్జెక్ట్ ప్రస్తుత కాలంలోని అత్యంత ముఖ్యమైన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. 1946 నుండి నేటి బంగ్లాదేశ్ వరకు హిందువులను పీడించడం, బెంగాల్ మతపరమైన అల్లకల్లోలాలను చిత్రీకరిస్తూ, మా కాళి (సిఎఎ) ప్రాముఖ్యతను, దాని అమలు యొక్క అవసరాన్ని కూడా హైలైట్ చేస్తుంది.

విజయ్ యెలకంటి రచన, దర్శకత్వం వహించిన మా కాళిని టిజి విశ్వ ప్రసాద్, టీజీ కృతి ప్రసాద్ నిర్మించారు, కార్తికేయ 2 పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు సమర్పిస్తున్నారు. ఈ పాన్‌ఇండియన్ చిత్రం హిందీలో చిత్రీకరించబడింది, బెంగాలీ, తెలుగులో 2025లో థియేటర్లలో విడుదల కానుంది.



న్యూ లుక్ మలైకా అరోరా

# 20న 'భైరవమ్' టీజర్ లాంచ్



**బెల్లంకొండ** సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవమ్ష. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈరోజు మేకర్స్ 'భైరవమ్ష టీజర్ అప్డేట్ ఇచ్చారు. జనవరి 20న టీజర్ లాంచ్ కానుంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ లుక్స్‌లో కనిపించిన టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో అదితిశంకర్, దివ్యా పిళ్లై, ఆనంది హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మకడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు.

# 'కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడ్డీ ఫస్ట్ లుక్ లాంచ్

**వాల్ పోస్టర్** సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు పొందే చిత్రాలను నిర్మించడంలో విశేషంగా పేరు తెచ్చుకుంది. నాని ప్రెజెంటర్‌గా ఉన్న ఈ బ్యానర్ ప్రతి కొత్త ప్రాజెక్ట్‌తోనూ ఆకట్టుకుంటుంది. కొత్త దర్శకుడు రామ్ జగదీష్ దర్శకత్వం వహించిన వారి లేటెస్ట్ ఎక్సయిటింగ్ మూవీ 'కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడ్డీ. ప్రియదర్శి లీడ్ రోల్ నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ పోస్టర్‌తో సంచలనం సృష్టించింది. ఈ చిత్రాన్ని శాంతి తిపిర్నేని నిర్మించగా, దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

ఈరోజు, ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రియదర్శి న్యాయవాదిగా, కేసు ఫైల్ పట్టుకుని, ఆలోచనలతో కూడిన వ్యక్తిగా కనిపించాడు. హర్ష్ రోషన్, శ్రీదేవి కూడా పోస్టర్‌లో కనిపిస్తున్నారు, ఇది కథ అంతటా జరిగే ఎమోషన్‌ని చూస్తోంది. ఈ మూడు కీలక పాత్రల చుట్టూ తిరిగే ఉత్కంఠభరితమైన డ్రామాని పోస్టర్ ప్రజెంట్ చేసింది.

మోషన్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా ఉంది, ప్రియదర్శితో సహా ముగ్గురు ప్రధాన పాత్రలను పరిచయం చేస్తుంది. శ్రీదేవి పేరు జాబిల్లిగా రివిల్ కాగా, హర్ష్ రోషన్ కేసు నంబర్ ద్వారా పరిచయం అయ్యారు. ఇది కథనానికి ప్రత్యేకతను జోడిస్తుంది. నేపథ్య సంగీతం ప్లజెంట్‌గా వుంది.

ఈ సినిమా కథాంశం చట్టపరమైన ఆరోపణలో చిక్కుకున్న అబ్బాయి చుట్టూ వుంటుంది, న్యాయం, సత్యం కోసం పోరాటంగా వుంటుంది. బలమైన కథాంశంతో, ఈ చిత్రం ఆలోచింపజేసేదిగా ఉంటుందని, న్యాయ వ్యవస్థలో న్యాయం, న్యాయం కోసం అన్వేషణ గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని హామీ ఇస్తుంది. ఈ చిత్రంలో శివాజీ, సాయికుమార్, రోహిణి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి దినేష్ పురుషోత్తమన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా, విజయ్ బుల్గానిన్ సంగీతం సమకూరుస్తున్నారు. విఠల్ కోసనమ్ ఆర్ట్ డైరెక్టర్‌గా, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. దర్శకుడు రామ్ జగదీష్‌తో కలిసి, కార్తికేయ శ్రీనివాస్, వంశీధర్ సిరిగిరి స్క్రీన్‌ప్లే రాశారు. షూటింగ్ దాదాపు పూర్తవుతుండగా, హోలీ పండుగ సందర్భంగా మార్చి 14న ఈ చిత్రం థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ అనౌన్స్ చేశారు.

నటీనటులు: ప్రియదర్శి, శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, హర్ష్ రోషన్, శ్రీ దేవి, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విషిక, వడ్లమాని శ్రీనివాస్.



# సీనియర్ నటి పావలా శ్యామలకు హీరో ఆకాష్ జగన్నాథ్ లక్ష రూపాయల సాయం

**ఆర్థిక ఇబ్బందులు,** వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు. యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్. ఘట్‌కేసర్ లోని ఉషా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ సొసైటీలో ఆశ్రయం పొందుతోంది పావలా శ్యామల. ఆమె పరిస్థితి తెలుసుకున్న ఆకాష్ జగన్నాథ్..అక్కడికి వెళ్లి ఆర్థికసాయం అందించారు.



నిస్సహాయ స్థితిలో ఉన్న తనకు సాయం చేసిన ఆకాష్‌కు పావలా శ్యామల కృతజ్ఞతలు చెబుతూ కన్నీళ్లు పెట్టుకుంది. ఆకాష్ జగన్నాథ్ మంచి మనసుకు ఈ సాయం నిదర్శనంగా నిలుస్తోంది. ప్రస్తుతం ఆకాష్ తల్వార్ అనే మూవీలో నటిస్తున్నాడు.

# గోద్రెజ్ వారసురాలిగా..




భారతీయ విపణిలో గోద్రెజ్ వందేళ్ల చరిత్ర... లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యం రెండుగా చీలింది. అందులో 'గోద్రెజ్ అండ్ బాయ్స్' గ్రూప్ ఒకటి.. దీనికి భవిష్యత్తు వారసురాలిగా నైరిక హోల్కర్ ఎంపికైన అందరి దృష్టినీ ఆకర్షించారు. తాజాగా ఆసియాన్ పవర్ బిజినెస్ విమెన్ జాబితాలోనూ స్థానం సంపాదించు కున్నారు. వారసత్వం వ్యాపారానికే కాదు... విలువల బాటకూ అంటోన్న ఆమె ప్రత్యేకతలివి....

మహిళలకు అనుకూలంగా ఉండే పనివేళలు, సురక్షితంగా పని ప్రదేశం ఏర్పాటు చేయగలిగితే వారి నుంచి అద్భుతమైన ఉత్పాదకత అందుకోవచ్చు.

అమ్మాయిలూ... చుట్టూ ఉన్నవాళ్లు మీ సామర్థ్యాలను సందేహించినా సరే మీపై మీరు నమ్మకాన్ని కోల్పోవద్దు. ఫొటోగ్రఫీ, హైకింగ్, వన్యప్రాణి పరిశీలన అంటే వాకిష్టం. ఇవి నాకు వ్యక్తిగత వృతిగత జీవితాల మధ్య, తను కలిగిస్తాయి. 'నాయకత్వ లక్షణాలకు చిన్నా పెద్ద అనే తేడా ఉండదు. సామర్థ్యమే కొలమానం' అంటారు. వైరిక 'గోద్రెజ్ అండ్ బోయ్స్' సంస్థ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అంషెడ్ గోద్రెజ్ సోదరి స్మితాకృష్ణ కుమార్తె 127 ఏళ్ల చరిత్ర కలిగిన గోద్రెజ్ గ్రూప్ రెండుగా విడిపోయింది. ఇందులోని గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్ (జీఈజీ)ని నైరికా హోల్కర్ నడిపించను న్నారు. నేర్చుకోవాలంటే తపన, చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్ నైరికకు ఆభరణాలు. అమెరికాలోని కొల రాడో కాలేజీలో ఫిలాసఫీ అండ్ ఎన్విరా న్మెంటల్ ఎకనామిక్స్ పూర్తిచేశారు. ఆపై యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్‌లో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. నైరిక బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో సభ్యురాలు, యూకేలో క్వాలిఫైడ్ సొలి సిటర్ కూడా, లీగల్ ఫర్మ్ 'ఏజెడ్బి' పార్ట్నర్స్‌లో కెరియర్ ఆరంభించారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టడం, అండ్ పార్ట్‌నర్స్‌లో కెరియర్ ఆరంభించారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టడం, సంస్థలో కొనుగోళ్లువిలీనాలపై కంపెనీలకు సలహాలు ఇచ్చేవారు. 2017లో ఆమె జీఈజీ బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్‌లో ఒకరిగా నియమితు లయ్యారు. ఆ అనుభవం బలమైంది...ఎప్పటికైనా కుటుంబ వ్యాపారంలో భాగం అవ్వాలనే విషయం వైరకకు ముందు నుంచీ తెలుసు, కానీ, సంస్థలో చేరడానికి ముందే తనకి ఇతర రంగాల్లో అనుభవం ఎంతో అవసరమని భావించారు. లండన్, భారత్‌లో లాఫర్స్‌లో పనిచేశారు. న్యాయ విభాగంలో ఉన్న అనుభవం వల్లే నేను మా ఎలక్ట్రా నిక్స్ అండ్ ఎలక్ట్రికల్ వ్యాపారాన్ని పర్య వేక్షించేటప్పుడు... కాంట్రాక్ట్ రిస్క్ మేనేజ్ మెంట్‌లో లోపాల్ని గుర్తించగలి గాను, వాటికి పరిష్కారంగా మరింత పారదర్శ కతను కలిగి ఉన్నాను. అందించిన వ్యవస్థ లను నియంత్రించ గలిగాము అంటా రామె. గోద్రెజ్ అండ్ బాయ్స్ సంస్థ కింద కన్స్యూ మర్ గూడ్స్, కన్స్ట్రక్షన్, ఏరోస్పేస్.. ఇలా దాదాపు పది విభిన్న రంగాలకు చెందిన పరిశ్రమలు ఉన్నాయి. నైరిక కంపెనీ వ్యూహాత్మక ప్రణాళికల్లో పాత్ర పోషిస్తూ, బ్రాండింగ్. డిజిటలైజేషన్, లీగల్ వ్యవహా రాలు, విలీనాలు, కొనుగోళ్లలో చురుకైన నిర్ణయాలు తీసుకుంటూ సంస్థను పరుగులు పెట్టిస్తున్నారు.

# ఆమె చిత్రం ప్రపంచస్థాయికి ..



రంగుల ప్రపంచం... సినిమా, ఇందులో మొదటి నుంచీ మగవారిచే ఆధిపత్యం. తెరపై అ మెరవా లంటే కాదు... తెర వెనక అవకాశాలు దక్కించు కోవాలన్నా, తమని తాము నిరూపించుకోవా లన్నా మహిళలకు పెద్ద సవాలే. కానీ, ఈ ఏడాది కొందరు మహిళా దర్శకులు తమ ప్రతిభను చాటుతూ అంతర్జాతీయ వేదికలపై మెరిశారు. వారిలో ఆస్కార్ బరిలో ఉన్న సంధ్యాసూరి, గునీత్మాంగా, స్మృతి మూందాలతో పాటు... పాయల్ కపాడియా గురించి ప్రత్యేకంగా చెప్పాలి. తన 'అల్ వియ్ ఇమాజిన్ యాజ్ లైట్' చిత్రం కేన్స్ ఫిల్మ్. ఫెస్టివల్లో గ్రాండ్ ప్రిక్స్ అవార్డులు. తాజాగా గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్ రెండు నామినేషన్లు పొందింది. దీంతో '2024 ఐకానిక్ విమెన్'గా పాయల్ ఖ్యాతి తెచ్చుకున్నారు. ముప్పై ఏళ్ల తర్వాత... కేన్స్‌లో నిలవడం, ఆపై గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్ రెండు నామినేషన్లు సాధించడంతో... భారతీయ సినిమాల గురించి అంతర్జా తీయ స్థాయిలో చర్చలు సాగాయి. ముఖ్యంగా ఈ ఘనత సాధించిన 'అల్ వియ్ ఇమాజిన్ యాజ్ లైట్' చిత్రంతో పాటు దానికి దర్శకత్వం వహించిన పాయల్ కపాడియా పేరు మారు మోగుతోంది. ఇది సాదాసీదా విజయం కాదు.. దాన్ని తను ఒక్కరోజులో అసలే కాదు. ఆమె స్వస్థలం ముంబై కానీ, పాయల్ ప్రస్థానం చాలా రోజులు ఆంధ్రప్రదేశ్‌లోనే సాగింది. ప్లస్టూ వరకూ రిషీ వ్యాలీ స్కూల్లోనే చదివింది. పాఠశాలలో ఫిల్మ్‌కట్‌లో సభ్యురాలయ్యాకనే పాయల్ మనసు.... రచన, చిత్ర దర్శకత్వంపై మళ్లించట ఎకనామిక్స్‌లో గ్రాడ్యుయేషన్ చేశాక పుణెలోని ఫిల్మ్ ఇన్‌స్టిట్‌లో చేరారు. ఫిల్మ్ ఇన్ డిగ్రీ నాకెన్నో అను భవాలు, పాఠాలను నేర్పింది. ఇక్కడికి నేపథ్యాల నుంచి వచ్చిన వారితో స్నేహం, సినిమాలపై చర్చలు నా ఆలోచనల్లో పదును తెచ్చాయి అంటా రామె. సాయిల్ 2014 నుంచి సినిమాలు, డాక్యుమెంటరీలు చాలానే తీశారు. కానీ, 2021లో పరిచయమైంది. సైట్ ఆఫ్ నోయింగ్ నాథింగ్‌తో ఆమె ప్రతిభ లోకానికి పాయల్ ఫిల్మ్ ఇన్ ఆందోళనలో చదివేటప్పుడు ఆ సంస్థకు ఓ రాజకీయ నాయ కుడిని చైర్మన్‌గా నియమించింది ప్రభుత్వం వద్దంటూ విద్యార్థుల్లో తను కూడా కొనసాగు తుంది. దాంతో యాజ మాన్యం క్రమశిక్షణా చర్యల్లో భాగంగా కొన్నాళ్లు ఆమెను సస్పెండ్ చేసింది. జారీషి ప్లనూ రద్దు చేసింది. అయినా పాయల్ తన చిత్రం తీయడం ఆపలేదు. అలా తను తీసిన 'ఆఫ్టరన్ క్లౌడ్స్' 2017లో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివర్కు ఎంపికైంది. దాంతో ఇన్‌సైడ్ పాయల్‌పై ఉన్న ఆంక్షల్ని ఎత్తేయడమే కాదు... విమాన టిక్కెట్లు తీసి మరీ కేన్స్‌కి పంపించింది. తర్వాత ఏ నైట్ నోయింగ్ నరింగ్ అనే డాక్యుమెంటరీకి 2021లో గోల్డెన్ ఐ అవార్డు వరిం చడంతో మరోసారి పాయల్ అందరి దృష్టినీ తన వైపునకు తిప్పు కొన్నారు. తాజాగా ఆమె దర్శ కత్వం వహించిన ఆల్ వియ్ ఇమాజిన్ యాజ్ గ్రాండ్ ప్రిక్స్ అవార్డు సాధించడమే కాదు... మూడు దశాబ్దాల తర్వాత సామ్ డి ఓర్ విభాగంలో పోటీపడిన తొలి భారతీయ చిత్రంగానూ గుర్తింపు పొందింది కేరళ నుంచి ముంబయికి ఉపాధి కోసం వలస వచ్చిన ఇద్దరు నర్సులు వారికి తాము పని చేస్తోన్న అసుపత్రి లో వంట చేసే మరాఠీ మహిళతో పరిచయం కథ మొదలవుతుంది. ఏ ముధ్య సాగే భావోద్వే గాలను, తమ జీవితంలో సంతోషమనే కాంతిని నింపు కోవడం వేసిన వీళ్ళు చేసే ప్రయత్నాలను భిన్న కోణాల్లో చూపించారు పాయల్ .

## ఫేస్‌వాష్‌లు డబుల్ క్లెన్సింగ్..



చర్మ సమస్య ఏదైనఆ చాలాసార్లు డబుల్ క్లెన్సింగ్ తప్పనిసరి అన్న సలహా వినిపిస్తుంది. అంటే ఏంటి? రెండుసార్లు చర్మాన్ని శుభ్రం చేసుకోవడం అనేస్తారా? ఒకరకంగా నిజమే కానీ.. దానికీ ఓ పద్ధతి ఉందని తెలుసా? అదేమిటంటే.. నచ్చిన సబ్బు, ఫేస్‌వాష్‌తో ముఖం కడిగేయడం చాలామంది అనుసరించే పద్ధతి ఇదే! కానీ దీనివల్ల సహజ నూనెలు తరిగిపోవడమే కాదు, చర్మమూ నిర్జీవంగా మారుతుంది. కాబట్టి.. ముందు ఏదైనా ఆయిల్ బేస్డ్ క్లెన్సర్ అంటే క్లెన్సింగ్ ఆయిల్, బామ్‌లు అని దొరుకుతున్నాయి కదా! వాటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అదికూడా నీటితో ముఖాన్ని కడిగాక కాదు. నేరుగా ముఖానికి మర్దనా చేసినట్లుగా రుద్ది, ఆపై గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడిగేయాలి. ఆ తరువాత వాటర్ బేస్డ్ క్లెన్సర్‌తో మరోసారి శుభ్రం చేసుకుంటే డబుల్ **క్లెన్సింగ్ పూర్తయినట్లే!**. ఆయిల్ బేస్డ్ క్లెన్సర్ చర్మరంధ్రాల్లో లోతుగా పేరుకుపోయిన దుమ్మూధూళీ, మేకప్, సన్‌స్క్రీన్‌లను పూర్తిగా తొలగించేస్తుంది. ఇక వాటర్ బేస్డ్ క్లెన్సర్ తరవాత మనం రాయబోయే సీరమ్, క్రీములు చర్మంలోకి చొచ్చుకొనిపోయి ప్రభావవంతంగా పనిచేయడంలోసాయ పడుతుంది.

**.అందరికీ ఒకటేనా? ..** ఆయిల్ బేస్డ్ క్లెన్సర్లను జిడ్డు చర్మం ఉన్నవారూ ఎంచుకోవచ్చు. అయితే వాటర్ బేస్డ్ వాటి విషయంలో మాత్రం చర్మతీరును బట్టి ఎంచుకోవాలి. పొడి, సున్నితమైన, సాధారణ చర్మతత్వం ఉన్నవారు పరిమళాలు మృదువైన రకాలు..క్రీముల రూపంలో ఉన్న ఫేస్‌వాష్‌లు డబుల్ క్లెన్సింగ్.. చేస్తున్నారా ? ఎంచుకోవాలి. జిడ్డు యాక్నే ఉన్నవారికి ఫోమ్‌వి సరిపడతాయి. **ఎవరైనా చేయాల్సిందేనా ? ..** ఆయిల్ బేస్డ్ క్లెన్సర్లను జిడ్డు చర్మం ఉన్న వారూ ఎంచుకోవచ్చు. అయితే వాటర్ బేస్డ్ వాటి విషయంలో మాత్రం చర్మతీరును బట్టి ఎంచుకోవాలి. పొడి, సున్నితమైన, సాధా రణ చర్మతత్వం ఉన్న వారు పరి మళాలు మృదువైన రకాలు.. క్రీముల రూపంలో ఉన్న ఫేస్ వాష్‌లు ఎంచుకోవాలి. జిడ్డు, యాక్నే ఉన్నవారికి ఫోమ్‌వి సరిపడ తాయి.

## చిన్నారుల స్నేహం ..



పిల్లలు ఇంట్లో చలాకీగా ఉండి, స్కూల్లో, బయట ఎవ్వరితోనూ కలవకుండా ముభావంగా ఉంటారు. మీ చిన్నారుల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే వారికి బయటి ప్రపంచాన్ని తప్పక పరిచయం చేయాల్సిందే. లేదంటే సామాజిక నైపుణ్యాలు కొరవడతాయి. కాబట్టి.. వీటిని అలవాటు చేయండి.

తోటివారితో, తోబుట్టువు లతో మాట కలిపేలా ప్రోత్సహించండి. అప్పుడే చిన్న బుర్రలకి బయటి ప్రపంచం పరిచయం అవు తుంది. ఇతరులతో ఎలా మెలగాలి, ఏం మాట్లాడాలన్నదీ వారికి తెలుస్తుంది. క్రీడల్లో వారిని భాగస్వాములను చేయాలి. అందుకోసం స్పోర్ట్స్ అకాడెమీలో వారిని చేర్పించండి. క్రీడలు మానసిక ఎదుగుదలకి దోహదపడతాయి. కొత్త స్నేహితులు పరిచయం అవు తుంటారు. దాంతో కొత్తవారితో మాట్లాడాలంటే బిడియం పోతుంది. కొంత మంది. తల్లితో తప్ప ఎవ్వరితోనూ పెద్దగా మాట్లాడని చిన్నారులు ఒకేసారి బయట ప్రపంచంలో కలవడం కాస్త కష్టం. ఆ ఇబ్బందిని మీతో పంచుకున్నప్పుడు మీరు దానికి సాను కూలం గా స్పందించాలి. లేదంటే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం ఉంది. వారు చెప్పే కారణాలకి మీ అనుభవాలను జోడించి స్నేహాన్ని ప్రయతినసంచమని చెప్పాలి. చిన్నపిల్లలకు ఇప్పుడు మనం ఏం చెబితే అదే వారి మనసులో బలం గా నాటు కు పో తుంది. అందువల్ల స్నేహాల్లో ఎటువంటి తారతమ్యం ఉండకూడదని వివరించండి. అప్పుడే భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుంది.

## దోశ ప్రింటర్



ప్రింటర్ అవసరమైన కథనాలు కాపీలు తీస్తాం. అది మనందరికీ తెలి సిందే! దోశలు కూడా అలా తీయొచ్చు అంటే దోశ బొమ్మల ప్రింటవుట్ కాదండోయ్. అసలైన దోశలే. ఇదెక్కడి చోద్యం అనుకుంటు న్నారా? అలాంటి పరికరం నిజంగానే ఉంది మరి. ఇందులో పిండిని లోడ్ చేస్తే చాలు. 360 డిగ్రీల ఫుడ్ గ్రేడ్ కోటెడ్ రోలర్ లోంచి నిమిషంలో దోశలు డౌన్‌లోడ్ అవు తాయి. ఎంత మందం గా కావాలి. ఏ మాత్రం వేగాలి మొదలైన కంట్రోల్ బటన్‌లు కూడా ఉన్నా యి. దీన్ని కొను క్కున్నా మంటే చెమటలు కక్కుతూ దోశలు వేయాల్సి పనేలేదు. ఎంచక్కా మీట నొక్కితే చాలు. కరకరలాడే దోశలు వచ్చేస్తాయి.

# పూలు లేని పుష్ప గుచ్ఛాలు







పెళ్లి, పదోన్నతి లాంటి శుభ సందర్భాల్లో ఫ్లవర్ బొకె ఇస్తాం! కానీ అవి కొద్ది సేపటికే వాడి పోతాయి. అలాగని నోరూరిస్తున్నాయి! నచ్చితే మీరూ ప్రయత్నించండి.


















## సిరి ఉండే చోటు..



**ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చే** వరకు వేచి ఉండి తదుపరి తనువు చాలించేందుకు భీష్ముడు అంపశయ్య మీద ఉన్నాడు. అప్పుడు శ్రీకృష్ణుడు ధర్మరాజుతో భీష్ముడు సకల ధర్మాలూ తెలిసిన లోకజ్ఞాని, మహాత్ముడు. రాజ్యపాలన ఎలా చేయాలో ఆయన్ను అడిగి తెలుసుకో అన్నాడు. ధర్మజుడు అలాగేనని వెళ్లి తాతా! శీలం అంటే ఏమిటి? దానికి అంత ప్రాముఖ్యత ఎందుకిస్తారు? అనడిగాడు. ధర్మజా! దీనికి సంబంధించిన త్రేతాయుగం నాటి ఓ ఉదంతం చెబుతాను. విని అర్థం చేసుకో! ప్రహ్లాదుడు మూడు లోకాలనూ జయించి అధిపతి అయ్యాడు. రాజ్యం కోల్పోయిన ఇంద్రుడు మళ్లీ తన పదవి ఎలా సంపాదించుకోవాలో తెలుసుకునేందుకు దేవతల గురువు బృహస్పతిని ఆశ్రయించాడు. అతడు ప్రహ్లాదుడి గురువైన శుక్రాచార్యుణ్ణి అడగమన్నాడు. ఆయనేమో ప్రహ్లాదుణ్ణే అడగమన్నాడు. ఇంద్రుడు బ్రాహ్మణవేషంలో వెళ్లి ప్రహ్లాదుడికి శుశ్రూష చేస్తూ మెప్పు పొందాడు. మహాత్మా ముల్లోకాలనూ జయించి పరిపాలించే శక్తి మీకెలా వచ్చింది. అనడిగాడు. నేనెన్నడూ గర్వించను. సకల లోకాలూ సుఖంగా ఉండాలని తమ తపస్సు ధారపోసే బ్రాహ్మణులను నొప్పించను ఆ సచ్ఛీలతే ఇందుకు కారణం అన్నాడు. అయితే మీ శీలం నాకు ప్రసాదించండి అని బతిమాలాడు. తన శీలం కోరుతున్నాడంటే ఇతడెవరో గొప్ప వాడై ఉంటాడనే అనుమానం వచ్చింది. అయినా అడిగిన వారిని కాదనకుండా తన శీలాన్ని దానం చేశాడు. వెంటనే ప్రహ్లాదుడి దేహం నుంచి శీలం, ధర్మం, సత్యం ఇలా తేజో దైవస్వరూపాలు ఒక్కొక్కటిగా బయటకు రాసాగాయి. చివరిగా పద్మ ముఖంతో మరో రూపం బయటి కొచ్చింది. అందమైన ఆ రూపాన్ని చూస్తూ అమ్మా! నువ్వెవరివి? అనడిగాడు ప్రహ్లాదుడు. అతడికేసి జాలిగా చూస్తూ. నేను సిరిని. నీ శీలాన్ని దేవేంద్రుడికి దానం చేశావు కదా! శీలం ఉన్నచోట ధర్మం, ధర్మం, దగ్గర సత్యం, అది ఉన్నచోట నడవడి, దాని వెంట బలం ఉంటాయి. ఇవన్నీ కలిసి ఉన్నచో సిరిని నేనుంటాను. నీ నుంచి శీలం తొలగిపోగానే ఒకరొకరుగా అందరూ వెళ్లారు. వారితోపాటు నూనె వెళ్లిపోతున్నాను అంటూ సిరి వెళ్లి పోయింది. దేవేంద్రుడికి మళ్లీ అలా రాజ్యం వచ్చింది. కనుక సంపదలు కోరేవారికి శీలం ఉండితీరాలి. ఇదే శీల విశిష్టత అంటూ వివరించాడు భీష్మపితామహుడు.

ఆధ్యాత్మికం

## సర్దుకుందామిలా..

**ఇంటిని శుభ్రం చేయాల్సిన రోజు వస్తుందంటే చాలు.. మహిళల్లో కంగారు మొదలవుతుంది. ఉద్యోగినుల పరిస్థితి అయితే మరింత దారుణం. దీనికి కారణాలేవైనా కొన్ని మెలకువలు పాటిస్తే మాత్రం ఆ పని సులువే అంటారు నిపుణులు**



. వారికి ఇచ్చేయండి.. కొందరికి ఏ వస్తువులైనా పడేయాలంటే మనసొప్పదు. వంటపాత్రైనా, దుస్తులైనా సరే.. వాటినస్సలు వాకపోయినా సరే ఎవరికీ ఇవ్వడానికి ఒప్పుకోరు. కొందరు తల్లులైతే పిల్లల దుస్తులూ, బొమ్మలను జ్ఞాపకాలుగా చెబుతూ ఏళ్లతరబడి పోగేస్తుం టారు. ఏ జ్ఞాపకమైనా ఒకటీ, రెండు బాగుం టాయి. లెక్కకు మించితే ఇల్లంతా గందరగోళం. ఒకవేళ అదే కారణమైతే అమ్మ చీర, బుజ్జాయి మొదటిసారి వేసుకున్న డ్రెస్ వంటివాటిని చక్కగా ఫ్రేమ్ చేయించి గోడకు తగిలించండి. ఎప్పుడూ కళ్లముందు కనిపిస్తాయి. లేదంటే ఇలా ఓ రెండు మూడింటిని మీ దగ్గర పెట్టుకోండి చాలు. మిగిలిన అవసరమున్న వారికి ఇచ్చేయండి. అప్పుడు షెల్ఫ్‌లన్నీ ఖాళీ అవుతాయి. మిగిలినవాటిని ఎంచక్కా అమర్చుకోవచ్చు. సోటరేజ్ బాక్సులతో.. అవసరమున్నా లేకున్నా కనిపించిందల్లా కొని ఇంటిని నింపేసానతరు. చాలామందే కానీ, కొన్ని సార్లు అవి తమ దగ్గర ఉన్న విషయమూ వారికి జ్ఞాపకం ఉండదు. ఈ పరిస్థితి తలెత్త కుండా ఉండా లంటే.. ఆర్గనైజింగ్, స్టోరేజ్ బాక్సులు కొనండి. వీటిపై ఒక్కసారి పెట్టుబడి పెడితే.. ఏళ్లపాటు సులువుగా వాడుకోవచ్చు. సౌకర్యం కూడా. అయితే, ఇవి ఒకే రంగులోనో, ఒకే తరహాలో ఉంటే చూడ్డానికీ బాగుంటాయి. మదులూ, స్టేషనరీ, బ్యూటీ ఉత్పత్తులు పిల్లల యాక్సెసరీలను వేటికవే సర్దేయండి. ఏ వస్తువు ఎందులో ఉందో లేబులింగ్ చేసుకుని పెట్టుకోండి. దీంతో ఏది అవసరముందో దాన్నే బయటకు తీసి వాడుకుంటారు. శుభ్రం చేయాల్సి వచ్చిన ప్పుడూ అదే సూత్రాన్ని పాటిస్తే సమయం కలిసి వస్తుంది. శ్రమా ఉండదు. మడత పెట్టేవరకూ చాలా మంది ఇళ్లల్లో ఉతికిన దుస్తులే కుప్పలుగా పోసి ఉంటాయి. వాటిని మడతపెట్టే సమయం ఉండకపోవడమే ఓ కారణం. ఇలాంటప్పుడు వాటిని మంచాలమీదో, సోఫాల మీదో వేసి ఉంచేయకుండా ఆరినవాటిని ఓ పెద్ద బాస్కెట్ పెట్టి అందులో వేసేయండి. సమయం ఉన్నప్పుడు ఒక్కక్కటిగా ఫోల్డ్ చేసి షెల్ఫ్‌లో పెట్టేయొచ్చు. అప్పుడీ పని మీకు శ్రమ అనిపించదు.

## పైనాపిల్ రైస్



**కావలసినవి :** బియ్యం-4 కప్పులు, సోయా సాస్-3 టేబుల్ స్పూన్లు, జీలకర్ర, ధనియాలు, పసుపు, మిరియాల పొడి-చెంచా చొప్పున, శొంఠి పొడి-అరచెంచా, లవంగాలు-6, యాలకులు-2, దాల్చిన చెక్క-2 అంగుళాల ముక్క, బిర్యానీ ఆకులు-2, పచ్చి మిర్చి-4, పచ్చి బఠాణీలు - కప్పు, బీన్స్, టొమా టో, క్యారెట్ బంగాళదుంప ముక్కలు-అర కప్పు చొప్పున, అనాస ముక్కలు- ఒకటిన్నర కప్పు, జీడిపప్పు- అర కప్పు, నిమ్మరసం- చెంచా, పుదీనా, కొత్తిమీర తరుగు- చారెడు చొప్పున, అల్లం- అంగుళం సైజు ముక్క, నెయ్యి-3 చెంచాలు, ఉప్పు-తగినంత.

**తయారీ :** కూరగాయలు కడిగి ముక్కలు గా కోసుకోవాలి. కుక్కర్‌లో నెయ్యి వేసి.. యాలకు లు, లవంగాలు, జీలకర్ర, ధనియాలు, పసుపు, మిరియాల పొడి, శొంఠి పొడి,అల్లం-మిర్చ ముద్ద, బిర్యానీ ఆకులు, జీడిపప్పు, పుదీనా, బఠాణీలు, కూరగాయల ముక్కలు, అనాస ముక్కలు.. ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. 8 కప్పులనీళ్లు, కడిగిన బియ్యం, ఉప్పు వేసి మూత పెట్టాలి. మూడు విజిల్స్ వచ్చిన తర్వాత దించేసి.. నిమ్మరసం కొత్తిమీర తరుగు వేస్తే సరిపోతుంది.

## అండర్19 వరల్డ్ కప్‌లో..

# భారత్ బోణీ

### వెస్టిండీస్‌పై 9 వికెట్లు తేడాతో గెలుపు

### మరో మ్యాచ్‌లో మలేసియాపై 135 రన్స్‌తో శ్రీలంక విన్



**ఢిల్లీ:** అండర్19 మహిళల టీ20 వరల్డ్ కప్-2025లో భారత్ బోణీ కొట్టింది. కౌలాలంపూర్ వేదికగా వెస్టిండీస్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్‌ను భారత బౌలర్లు 13.2 ఓవర్లలో 44 పరుగులకే కుప్పకూల్చారు. పరుణిక సిసోడియా మూడు, ఆయుశి శుక్లా, జోషిత్ వీజేతలో రెండు వికెట్లు పడగొట్టారు. దీంతో ముగ్గురు విండీస్ బ్యాటర్లు రనౌటయ్యారు. విండీస్ ఇన్నింగ్స్‌లో అసాబి ఖలందర్ 12 పరుగులు, కేనిక కస్సార్ 15 పరుగులు చొప్పున రెండంకెల స్కోర్లు మాత్రమే చేశారు. ఏకంగా ఐదుగురు విండీస్ బ్యాటర్లు డకౌటయ్యారు. ఇక 45 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 4.2 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ గొంగడి త్రిష 4 పరుగులు చేసి ఔట్ అయింది. ఇక కమలిని 16 పరుగులు, సనికా ఛల్కే 18 పరుగులతో భారత్‌ను విజయతీరాలకు చేర్చారు. విండీస్ బౌలర్ క్లాక్స్‌టన్‌కు త్రిష వికెట్ దక్కింది. కాగా, ప్రస్తుత వరల్డ్ కప్‌లో భారత్, శ్రీలంక, మలేసియా, వెస్టిండీస్‌తో కలిసి గ్రూప్ ఏలో పోటీపడుతుంది. ఈ గ్రూప్‌ఏలో భాగంగా ఆదివారం జరిగిన మరో మ్యాచ్‌లో మలేషియాపై శ్రీలంక 139 పరుగుల భారీతేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మలేషియా 23 పరుగులకే ఆలౌటైంది.

# విజయ్ హజారే ఛాంపియన్ కర్ణాటక

### ఫైనల్లో 36 పరుగుల తేడాతో విదర్భ ఓటమి



**ఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ-2025 టైటిల్‌ను కర్ణాటక జట్టు చేజిక్కించుకుంది. విదర్భతో వడోదర వేదికగా జరిగిన ఫైనల్‌లో కర్ణాటక 36 పరుగుల తేడాతో నెగ్గి ఐదోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో కర్ణాటక నిర్దేశించిన 349పరుగులు ఛేదనలో విదర్భ 48.2 ఓవర్లలో 312 పరుగులకు ఆలౌటైంది. ధ్రువ్‌షోరే 111 బంతుల్లో 110 పరుగులు,8ఫోర్లు, 2సిక్సలు కొట్టి శతకంతో చెలరేగినా విదర్భకు ఓటమి తప్పలేదు. కర్ణాటక బౌలర్లలో వాసుకి కౌశిక్, ప్రసిధ్ కృష్ణ, అభిలాష్ శెట్టి తలో 3 వికెట్లు పడగొట్టగా హార్దిక్ రాజ్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. భారీ ఛేదనలో విదర్భ స్కోర్ బోర్డు ముందుకు కదులుతున్న ప్పటికీ వికెట్లు క్రమంగా పడ్డాయి. యశ్ రాథోడ్ 22 పరుగులు, కరుణ్ నాయర్ 27 పరుగులు, జితేశ్ శర్మ 34పరుగులు చేసి భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. చివర్లో హార్ష్‌దుబే 63పరుగులుచేసి హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. చివర్లో పోరాడిన హార్ష్ దూబే మ్యాచ్‌పై ఆశలు రెకెత్తించినా, మరో ఎండ్‌లో వికెట్లు పడ్డాయి. ఇక అభిలాశ్ శెట్టి బౌలింగ్‌లో హార్ష్ దూబే క్యాచ్ ఔట్ అవ్వడంతో మ్యాచ్ ముగిసింది. ఇక విదర్భ కెప్టెన్ కరుణ్ నాయర్ ఒంటిచేత్తో జట్టును ఫైనల్ వరకూ తీసుకువచ్చాడు. భారీ ఛేదనలో కరుణ్ 27 పరుగులతో ఆకట్టుకోలేకపోయాడు. అయితే ఈ ఎడిషన్‌లో మాత్రంఅత్యధిక రన్‌స్కోరర్‌గా నిలిచాడు.8 మ్యాచ్‌ల్లో కరుణ్ 779 పరుగులతో టోర్నీని ముగించాడు. అంతకుముందు కర్ణాటక నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 348 పరుగుల తో భారీస్కోర్ సాధించింది.సమరన్ రవిచంద్రన్ 101 పరుగులు; 92 బంతుల్లో 7ఫోర్లు, 3 సిక్సర్లుతో శతక్కొట్టాడు. క్రిష్ణన్ శ్రీజిత్ 78 పరుగులు, అభినవ్ మనోహర్79 పరుగులతో చెలరేగారు. విదర్భ బౌలర్లలో భూట్లే, దర్శన్ చెరో 2 వికెట్లు పడగొట్టగా యశ్ ఠాకూర్, యశ్ కాదం తలో వికెట్ తీశారు.

# లక్నో జెయింట్స్‌లో కెప్టెన్ రేస్

### పోటీ పడుతున్న సీనియర్లు

### పటిష్ట పరిచే దిశగా ఫ్రాంచైజీ



**ఢిల్లీ:** ఈసారి కొత్త కెప్టెన్ ఆధ్వర్యంలో ఇండియన్ సూపర్ లీగ్ (ఐపీఎల్)-2025లో సత్తా చాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సీజన్లో అయినా తొలి టైటిల్ కైవసం చేసుకోవాలని ఆ జట్టు ఫ్రాంచైజీ మాస్టర్ ప్లాను వేస్తుంది. లక్నో సూపర్ జెయింట్స్ గత సీజన్లలో ప్లే ఆఫ్ స్థాయి జట్టుగా నిలిచినప్పటికీ ఐపీఎల్-2024లో తమ ప్రదర్శనతో నిరాశపరిచింది. పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచిన లిలీబి లోనెట్ రన్ రేట్ కారణంగా ప్లేఆఫ్‌ను కోల్పోయింది. ఈ నేపథ్యంలో, ఐపీఎల్-2025 సీజన్‌కు ముందుగా తమ కొత్త కెప్టెన్‌ను ప్రకటించేందుకు కసరత్తు చేస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ తమ జట్టు కెప్టెన్ కెఎల్ రాహుల్‌ను వదులుకొని, రిషబ్ పంత్, నికోలస్ పూరన్‌నులో ఒకరిని కొత్త సారథిగా నియమించనున్నట్లు సమాచారం. రిషబ్ పంత్ తన అనుభవంతో ముందస్తు ఎంపికగా కనిపిస్తుండగా, పూరన్ కూడా సమర్థమైన ప్రత్యామ్నాయంగా ఉంది. ఇదే సమయంలో రిషబ్, పూరన్‌తో పాటు, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్, మోహ్సిన్ ఖాన్, ఆయుష్ బదోనీలు సైతం పోటీ పడుతున్నారు. అయితే కెప్టెన్సీ రేసులో వారిలో రిషబ్ పంత్, నికోలస్ పూరన్ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. దీంతో ఫ్రాంచైజీ యాజమాన్యం కెప్టెన్సీ ఎంపిక విషయంలో వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధరగా రూ.27 కోట్లకు 2024 మెగా వేలంలో లిలీబి ద్వారా కొనుగోలు చేయబడ్డ పంత్, కెప్టెన్సీ రేసులో ముందు ఉన్నాడు. 2021-2024 మధ్య ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా ఉన్న పంత్, తన కెప్టెన్సీ అనుభవంతో ప్రత్యేకంగా నిలుస్తున్నాడు. 2023 సీజన్ మినహా, ఇతర సీజన్లలో అతని నాయకత్వం జట్టుకు బలాన్నిచ్చింది. అలాగే వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ పూరన్ లక్నో జట్టులో ప్రధాన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. 2024 సీజన్‌లో పూరన్ అత్యధిక రన్లు సాధించాడు. ప్రస్తుతం ఐఎల్‌టి20లో ఎంఐ ఎమిరేట్స్‌కు నాయకత్వం వహిస్తున్న పూరన్, ఫ్రాంచైజీ క్రికెట్‌లో కెప్టెన్సీ అనుభవం కలిగి ఉన్నాడు. కాగా 2022 నుంచి లక్నో కెప్టెన్‌గా వ్యవహరించిన రాహుల్, 2024 ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓటమి తర్వాత యజమాని సంజీవ్ గోయెంకాతో వచ్చిన మనస్పర్ధల కారణంగా జట్టును విడిచాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరాడు. గతంలో ముంబై ఇండియన్స్‌తో పని చేసిన జహీర్ ఖాన్, ప్రస్తుతం లక్నో జట్టుకు మెంటార్‌గా సేవలందిస్తున్నాడు. అతని మార్గదర్శకత్వంలో, జట్టు పునర్నిర్మాణం చేపట్టనుంది. దీనికి సంబంధించి ఈ నెల 20న కోల్‌కతాలోని ఆర్‌పి సంజీవ్ గోయంకా గ్రూప్ (ఆర్‌పిఎస్‌జి) ప్రధాన కార్యాలయంలో జరగబోయే విలేకరుల సమావేశంలో గ్రూప్ ఛైర్మన్ సంజీవ్ గోయెంకా కొత్త కెప్టెన్ పేరును వెల్లడిస్తారని సమాచారం. ఫ్రాంచైజీ కొత్త జెర్సీ ఆవిష్కరణ కూడా జరిగే అవకాశం ఉంది.

## సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి

### ఇండియన్ ఓపెన్‌లో ముగిసిన భారత్ ప్రస్థానం

**ఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో భారత ప్రస్థానం ముగిసింది. టైటిల్‌పై ఆశలు రేపిన భారత స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి పోరాటానికి సెమీ ఫైనల్లోనే చుక్కెదురైంది. పురుషుల డబుల్స్ సెమీస్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ 18-21, 14-21తో మలేషియాకు చెందిన గో జి ఫి-నూర్ ఇజుద్దీన్ ద్వయం చేతిలో ఓటమిపాలైంది. దాదాపు 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో ఏడో సీడ్‌సాత్విక్, చిరాగ్‌జంట తొలి గేమ్‌లో మాత్రమేఒకింత దీటైన పోటీనిచ్చింది.అయితే కీలకమైన రెండో గేమ్‌లో ప్రత్యర్థికి సవాలు విసిరేందుకు ప్రయత్నించినా లాభంలేకపోయింది. మెరుపులాంటి స్మాష్‌లకు తోడు సుదీర్ఘమైన ర్యాలీలతో మలేషియా జోడీ పాయింట్లు ఖాతాలోవేసుకుని మ్యాచ్‌ను తమవశం చేసుకుంది.





# తొలి టెస్టులో పాకిస్థాన్ గెలుపు

### 127 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో పాకిస్తాన్ 127 పరుగుల తేడాతో గెలుపొందింది. ముల్తాన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ నిర్దేశించిన 251 పరుగుల లక్ష్య ఛేదనలో విండీస్ చేతులెత్తేసింది. పాక్ స్పిన్నర్లు సాజిద్ ఖాన్ (15-3-50-5), అబ్రార్ అహ్మద్ (11.3-2-27-4), నౌమన్ అలీ (10-1-42-1) చెలరేగడంతో విండీస్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 123 పరుగులకే కుప్పకూలింది. విండీస్‌ను గెలిపించేందుకు అలిక్ అథనాజ్ (55) విఫలయత్నం చేశాడు. విండీస్ ఇన్నింగ్స్‌లో క్రెయిగ్ బ్రాత్‌వైట్ (12), మికైల్ లూయిస్ (13), టెవిన్ ఇమ్లాచ్ (14), కెవిన్ సింక్లెయిర్ (10) రెండంకెల స్కోర్లు చేశారు. కీసీకార్తీ 6, జస్టిన్ గ్రీవ్స్ 9, కవెమ్ హాడ్జ్, మోటీ, వార్రికన్ డకౌటయ్యారు. విండీస్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జోమెల్ వార్రకన్ (18-3-32-7) స్పిన్ మాయాజాలం దెబ్బకు పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్‌లో 157 పరుగులకే ఆలౌటైంది. గుడకేశ్ మోటీ ఓ వికెట్ తీయగా, ఇద్దరు పాక్ ఆటగాళ్లు రనౌట్ అయ్యారు. పాక్ ఇన్నింగ్స్‌లో షాన్ మసూద్ (52) టాప్ స్కోరర్ కాగా, ముహమ్మద్ హురైరా 29, బాబర్ ఆజమ్ 5, కమ్రాన్ గులామ్ 27, సౌద్ షకీల్ 2, మహ్మద్ రిజ్వాన్ 2, సల్మాన్ అఘా 14, నౌమన్ అలీ 9, సాజిద్ ఖాన్ 5, ఖుర్రమ్ షెహజాద్ డకౌటయ్యారు. అంతకు ముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 137 పరుగులకే కుప్పకూలింది. నౌమన్ అలీ (11-2-39-5), సాజిద్ ఖాన్ (12-0-65-4), అబ్రార్ అహ్మద్ (1.2-16-1) విండీస్ నడ్డివిరిచారు. విండీస్ ఇన్నింగ్స్‌లో 10, 11వ నంబర్ ఆటగాళ్లు వార్రికన్ (31 నాటౌట్), జేడన్ సీల్స్ (22) మాత్రమే 20కి పైగా పరుగులు చేశారు. బ్రాత్‌వైట్ (11), కెవిన్ సింక్లెయిర్ (11), మోటీ (19) రెండంకెల స్కోర్లు చేయగా, మికైల్ లూయిస్ (1), కీసీకార్తీ (0), కవెమ్ హాడ్జ్ (4), అలిక్ అథనాజ్ (6), జస్టిన్ గ్రీవ్స్ (4), టెవిన్ ఇమ్లాచ్ (6) సింగిల్ డిజిట్ స్కోర్లకే టపా కట్టేశారు. ఇక ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 230 పరుగులకు ఆలౌటైంది. సౌద్ షకీల్ (84), మహ్మద్ రిజ్వాన్ (71) అర్ధ సెంచరీలు సాధించి పాక్‌కు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. పాక్ తొలి ఇన్నింగ్స్‌లో షాన్ మసూద్ 11, ముహమ్మద్ హురైరా 6, బాబర్ ఆజమ్ 8, కమ్రాన్ గులామ్ 5, సల్మాన్ అఘా 2, నౌమన్ అలీ 0, సాజిద్ ఖాన్ 18, ఖుర్రమ్ షెహజాద్ 7 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో వార్రికన్, జేడన్ సీల్స్ తలో మూడు వికెట్లు పడగొట్టగా, కెవిన్ సింక్లెయిర్ 2, మోటీ ఓ వికెట్ దక్కించుకున్నారు. ఈ గెలుపుతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో పాక్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో టెస్ట్ ఇదే వేదికగా ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుంది.

# 53% పెరిగిన రియల్ ఎస్టేట్ విక్రయాలు

**న్యూఢిల్లీ, జనవరి 19:** భారతదేశంలో విలాసవం తమైన గృహాల కోసం డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుంది. ప్రత్యేకించి రూ.4 కోట్లు, అంతకంటే ఎక్కువ ధర ఉన్న గృహాల డిమాండ్ బాగా పెరిగిందని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ సీబీఆర్‌ఈ డేటాలో విశ్లేషించింది. ఈ గృహాల విక్రయాలు 2024లో ఏడు ప్రధాన నగరాల్లో 53 శాతం పెరిగాయని పేర్కొంది. గత ఏడాది విక్రయించిన మొత్తం లగ్జరీ హౌసింగ్ యూనిట్ల సంఖ్య 19,700గా ఉంటే, 2023లో విక్రయించిన 12,895 యూనిట్లుగా ఉంది. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం లగ్జరీ గృహాలకు అతిపెద్ద మార్కెట్‌గా అవతరించిందని ఆ డేటాలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఢిల్లీ ఎన్‌సీఆర్ ఏరియా అమ్మకాల్లో గణనీయమైన పెరుగుదలను



నమోదుచేసిందని, 2024లో ఈ ప్రాంతంలో 10,500యూనిట్లు అమ్ముడయ్యాయి. అయితే 2023లో కేవలం 5,525 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. జాతీయ రాజధాని ప్రాంతంలో హై ఎండ్ రియల్ ఎస్టేట్‌కు పెరుగుతున్న డిమాండ్ పెరుగుతున్న విక్రయాల బట్టి అర్థం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. లగ్జరీ గృహాల అమ్మకాల జోరు భవిష్యత్‌లో కూడా కొనసాగుతుందని, రాబోయే త్రైమాసికాల్లో అమ్మకాలతో పాటు కొత్త గృహాల యూనిట్ లాంచ్‌లు రెండూ స్థిరంగా ఉంటాయని సీబీఆర్‌ఈ ఇండియా, సౌత్‌ఈస్ట్ ఆసియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ఛైర్మన్, సీఈఓ అన్షుమాన్ మ్యాగజైన్ చెబుతున్నారు. నోయిడా, బెంగళూరు, పుణె, చెన్నై వంటి నగరాల్లో మధ్యతరగతి అభివృద్ధితో సాంప్రదాయకంగా అనుబంధం ఉన్న నగరాల్లో ఉన్నతస్థాయి ప్రాజెక్టుల వైపు ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని చెబుతున్నారు. లగ్జరీ గృహాల డిమాండ్ పెరగడం అనేది గృహయజమానులపై ప్రజల అవగాహనలో ప్రాథమిక మార్పును ప్రతిబింబిస్తుందని నిపుణులు చెబుతున్నారు లగ్జరీ హౌసింగ్ మార్కెట్‌లో కీలకమైన ముంబైలో అమ్మకాలు బాగా పెరిగాయి. 2024లో 5,500 లగ్జరీ యూనిట్లు అమ్ముడుకాగా 2023లో 4,200 యూనిట్లు అమ్ముడయ్యాయి. పూణేలోని లగ్జరీ హోమ్ మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధించింది. ఈ నగరలంలో అమ్మకాలు 400 యూనిట్ల నుంచి 825 యూనిట్లకు పెరిగాయి. అయితే బెంగళూరులో స్వల్ప క్షీణత నమోదైంది. ఇక్కడ అమ్మకాలు గతేడాది 265 యూనిట్లు ఉంటే ప్రస్తుత త్రైమాసికంలో 50 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. అలాగే కోల్‌కతాలో, విలాసవంతమైన గృహాల విక్రయాలు 310 నుంచి 530 యూనిట్లకు పెరిగాయి.ముఖ్యంగా హైదరాబాద్‌లో లగ్జరీ గృహాల అమ్మకాల్లో స్థిరమైన పెరుగుదల కనిపించింది. 2023లో 2,030 యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే 2,100యూనిట్లకు చేరుకుంది. చెన్నైలో 2024లో 165-275 యూనిట్లకు పెరిగింది.

## వరల్డ్ నం.3 స్టార్టప్ ఎకోసిస్టంగా భారత్

**న్యూఢిల్లీ, జనవరి 19:** పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ) జనవరి 15 నాటికి దాదాపు 1.59 లక్షలకు పైగా స్టార్టప్‌లను గుర్తించిందని, దీంతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా ఏర్పడినట్లు కేంద్ర ప్రభుత్వం బుధవారం (జనవరి 15) తెలిపింది. 2016 నుంచి 2024 అక్టోబరు 31 వరకు దేశ యువతకు 16.6 లక్షలకుపైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించినట్లు వెల్లడించింది. ఇవి నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడ్డాయని పేర్కొంది. వీటిల్లో ఐటీ సర్వీసెస్ ఇండస్ట్రీ 2.04 లక్షల ఉద్యోగాలతో అగ్రగామిగా కొనసాగుతుంది. ఆ తర్వాత 1.47 లక్షల ఉద్యోగాలతో హెల్త్‌కేర్ అండ్ లైఫ్‌సైన్స్, దాదాపు 94 వేల ఉద్యోగాలతో ప్రొఫెషనల్ అండ్ కమర్షియల్ సర్వీస్‌లు తర్వాత స్థానాల్లో ఉన్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2016, జనవరి 16న భారత్‌లో ప్రారంభమైన 'స్టార్టప్ ఇండియా' తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా గుర్తు చేసింది. 2016లో ప్రారంభమైన స్టార్టప్ ఇండియా దేశంలోనే ఒక పరివర్తనాత్మక ప్రయాణమని కొనియాడింది. అందుకే జనవరి 16వ తేదీని 'నేషనల్ స్టార్టప్ డే'గా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. బెంగళూరు, హైదరాబాద్, ముంబై, ఢిల్లీవిదిళి వంటి ప్రధాన కేంద్రాలు స్టార్టప్ ఇండస్ట్రీలో ముందంజలో ఉన్నాయి. అయితే చిన్న నగరాలు దేశం వ్యవస్థాపక ఊపందుకోవడానికి ఎక్కువగా దోహదపడ్డాయని పేర్కొంది. ఫిన్‌టెక్, ఎడ్‌టెక్, హెల్త్‌టెక్, ఇ-కామర్స్‌లోని స్టార్టప్‌లు స్థానిక సవాళ్లను అధిగమించి ప్రపంచ గుర్తింపును పొందినట్లు పేర్కొంది.గుర్తింపు పొందిన స్టార్టప్‌ల సంఖ్య 2016లో 500 ఉండగా 2025 జనవరి 15 నాటికి వాటి సంఖ్య అనూహ్యంగా 1,59,157కి పెరిగినట్లుతెలిపింది. గతేడాది అక్టోబర్ 31నాటికి గుర్తింపు పొందిన దాదాపు 73,151 స్టార్టప్‌లలో మహిళా డైరెక్టర్‌లు ఉన్నారని, ఇది దేశంలో మహిళా పారిశ్రామికవేత్తల పురోగతిని వెల్లడిస్తుందని కేంద్ర మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది.




## వాణిజ్యం

# ఈక్విటీ మార్కెట్లకు 11 కంపెనీల ఎంట్రీ

**ముంబై, జనవరి 19:** జనవరి నాలుగో వారంలోనూ ఐపీఓల హవా కొనసాగనుంది. మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు మెయిన్ బోర్డ్ నుంచి డెంటా వాటర్‌తో పాటూ ఎస్ఎంఈ విభాగం నుంచి మూడు సంస్థలు సిద్ధమవుతున్నాయి. మరో 7 కంపెనీ షేర్లు దలాల్ స్ట్రీట్ లిస్ట్ కానున్నాయి.మెయిన్ బోర్డ్ నుంచి డెంటా వాటర్ అండ్ ఇన్ఫ్రా సొల్యూషన్స్ తొలి పబ్లిక్ ఇష్యూకు రానుంది. ఐపీఓ ద్వారా రూ.220.50 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా 75,00,000 తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది. ధరల శ్రేణిగా రూ.279-294ను నిర్ణయించింది. ఇష్యూ22న ప్రారంభమై 24న ముగియనుంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక్క లాట్ (50 షేర్లు)కోసం రూ.14,700 వెచ్చించాలి. జనవరి 29న కంపెనీ షేర్లు దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఎస్ఎంఈ విభాగం నుంచి కేపిటల్ నంబర్స్ ఇన్ఫోటెక్ పబ్లిక్‌ఇష్యూకు రానుంది. ఐపీఓ ద్వారా రూ.169.37 కోట్లు సమీకరించాలని చూస్తోంది. ధరల శ్రేణి రూ.250-263గా కంపెనీ నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ జనవరి 20న ప్రారంభమై 22న ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 32.20లక్షల తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సెల్ ద్వారా రూ.84.69 కోట్ల విలువైన షేర్లు జారీ కానున్నాయి. జనవరి 27న షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలో జాబితా కానున్నాయి. రెక్స్‌ప్రోల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఐపీఓ ద్వారా రూ.58.65 కోట్లు సమీకరించనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 32.50 లక్షల తాజా షేర్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 4.50లక్షల షేర్లు జారీ చేయనున్నారు. బిడ్డింగ్ విండో జనవరి 22న ప్రారంభమై 24న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.145గా ప్రకటించింది. రూ.24.58 కోట్లు సమీకరించాలనే ఉద్దేశంతో ఎస్ఎంఈ విభాగం నుంచి జీబీ లాజిస్టిక్స్ కామర్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. సబ్‌స్క్రిప్షన్ జనవరి 24న మొదలై 28న ముగుస్తుంది. ధరల శ్రేణి




ఇంకా ప్రకటించలేదు. సబ్‌స్క్రిప్షన్‌లో మంచి ఆదరణను సొంతం చేసుకున్న డెంటల్ ఉత్పత్తుల కంపెనీ లక్ష్మి డెంటల్ లిమిటెడ్ షేర్లు జనవరి 20న జాబితా కానున్నాయి. కాబ్రా జ్యుయెలర్స్ జనవరి22, రిషబ్ సెక్యూరిటీస్ జనవరి22, ల్యాండ్‌మార్క్ ఇమిగ్రేషన్ జనవరి23, స్టాలియన్ ఇండియా ఫ్లోరోకెమికల్స్ షేర్లు జనవరి 23, ఇఎంఇ పార్ట్‌నర్స్ జనవరి24న ఎంట్రీ ఇవ్వనున్నాయి.

# పాన్‌కార్డు అప్‌డేట్ పేరిట కొత్త సైబర్ క్రైమ్

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఇటీవల కాలంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ) కస్టమర్‌లు తమ పాన్ కార్డ్ వివరాలను అప్‌డేట్ చేయనందుకు 24 గంటల్లో తమ బ్యాంక్ ఖాతాలను బ్లాక్ చేసినట్లు మెసేజ్‌లు వస్తున్నాయి. అంతేకాకుండా ఆ మెసేజ్‌లో అనుమానాస్పద లింక్‌లు ఉంటున్నాయని, వాటి ద్వారా పాన్ కార్డు వివరాలను అప్‌డేట్ చేయాలని సూచిస్తున్నాయి. అయితే ఆ మెసేజ్‌లను ఎవరైనా క్లిక్ చేస్తే స్కామ్ వెబ్‌సైట్‌లకు రీ డైరెక్ట్ చేస్తున్నాయి. ముఖ్యంగా స్కామర్‌లు ఫిషింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి సున్నితమైన సమాచారాన్ని బహిర్గతం చేస్తున్నారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఈసందేశాలను ఫేక్ అని స్పష్టంచేసింది. ఇండియా పోస్ట్ అటువంటి హెచ్చరికలను పంపదని స్పష్టం చేసింది. అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయడం,వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం మానుకోవాలని ప్రజలకు సూచించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో ఈ మేరకు పోస్ట్ చేసింది. ఫిషింగ్ స్కామ్ ద్వారా స్కామర్లు పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు లేదా క్రెడిట్ కార్డ్ నంబర్‌ల వంటి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారు. సాధారణంగా మీ బ్యాంక్ లేదా షాపింగ్ వెబ్‌సైట్ వంటి విశ్వసనీయ సంస్థల నుంచి వచ్చినట్లుగా కనిపించే నకిలీ ఇ-మెయిల్‌లు, సందేశాలు లేదా లింక్‌లను పంపుతారు. మీరు ఆ లింక్‌లపై క్లిక్ చేస్తే లేదా మీ వివరాలను ఇచ్చినట్లయితే, స్కామర్‌లు మీ సమా చారాన్ని దొంగిలించి, మీకు హాని కలిగించేలా ఉపయోగించవచ్చు.




# శరవేగంగా విస్తరిస్తున్న క్విక్ కామర్స్

**ముంబై, జనవరి 19:** కిరాణా సరుకులు, నిత్యావసర వస్తువులను నిమిషాల్లో డెలివరీ చేస్తామని హామీ ఇస్తున్న క్విక్ కామర్స్ బిజినెస్ పట్టణ ప్రాంతాల్లో వేగంగా ప్రజాదరణ పొందుతోంది. ఇప్పటికి బ్లింకిట్, ఇన్స్టమార్ట్, బిగ్ బాస్కెట్, జెప్టో వంటి సంస్థలు ఈ సర్వీసులు అందిస్తున్నాయి. అయితే ఈ బిజినెస్‌పై ప్రజాదరణతోపాటు విమర్శలు సైతం పెరుగుతున్నాయి. ఇందుకు కొన్ని కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. వ్యతిరేక పోటీ విధానాలు క్విక్ కామర్స్ సంస్థలు వ్యతిరేక పోటీ విధానాలను అనుసరిస్తున్నాయనే వాదనలున్నాయి. సాంప్రదాయ రిటైలర్లు, ముఖ్యంగా కిరాణా దుకాణాదారులపై క్విక్ కామర్స్ ప్రభావం భారీగా ఉంది. ఈ సంస్థలు అందించే డిస్కౌంట్లు, నేరుగా ఇంటికి డెలివరీ చేసే సేవలతో కిరాణాదారుల వ్యాపారం తీవ్రంగా దెబ్బతింది. వినియోగదారులకు వేగంగా సర్వీసులు అందించేందుకు స్థానికంగా డార్క్ స్టోర్లను, చిన్న, ఆటోమేటెడ్ గోదాములను ఉపయోగిస్తున్నాయి.సాంప్రదాయ రిటైల్ విధానంలో వివిధ దశల్లో ఉండే మధ్యవర్తుల కమీషన్ల బాదరబందీ లేకపోవడంతో క్విక్ కామర్స్ సంస్థలు ఆకర్షణీయమైన ధరకే ఉత్పత్తులను అందిస్తుండటం సైతం కస్టమర్లు వాటి వైపు మొగ్గు చూపేందుకు దోహదపడుతోంది. ఈ నేపథ్యంలో నిత్యావసరాల మార్కెట్లో ఆధిపత్యం ఉన్న కిరాణా స్టోర్స్ మనుగడ కోసం పోరాడి పరిస్థితులు నెలకొంటున్నాయి. క్విక్ కామర్స్ వినియోగం 2024-25లో 74%వృద్ధి నమోదు చేయనుంది. 2023-28 మధ్యలో 48% వార్షిక వృద్ధితో అత్యంత వేగంగా ఎదిగిన మాధ్యమంగా నిలవనుందని కొన్ని నివేధికలు చెబుతున్నాయి. విదేశీ పెట్టుబడుల దుర్వినియోగం క్విక్‌కామర్స్ వాణిజ్యం పెరగడం స్థానిక రిటైలర్లకు గొడ్డలిపెట్టుగా మారింది. సౌలభ్యం, తక్కువ ధరలకు ఆకర్షితులైన చాలా మంది వినియోగదారులు తమ షాపింగ్ అలవాట్లను మార్చుకుంటున్నారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ మార్పు ఫలితంగా సాంప్రదాయ దుకాణాల్లో అమ్మకాలు తగ్గిపోయాయి. రిటైల్ మార్కెట్‌ను పూర్తి తమ వైపు తిప్పుకోవాలనే ఉద్దేశంతో క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు విదేశీ పెట్టుబడులను దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.